# ట్రాట్స్కీయిజమా – లెనినిజామా

**హర్పాల్ బ్రార్**

**అనువాదం: యార్లగడ్డ వెంకటరావు**

## ముందు మాట

సామ్రాజ్యవాద పెట్టుబడిదారుల నుండి పొందుతున్న లెక్కలేనంత సహాయంతో ట్రాట్స్కీ వాదులు చేస్తున్న నేరపూరిత కల్పితాలలో ఒకటి, లెనినిజం, ట్రాట్స్కీయిజం పర్యాయపదాలని చెప్పడం; అంటే లెనిన్ తరువాత ట్రాటస్కీ అత్యంత ప్రతిభావంతుడూ, ఉన్నతుడూ అయిన బోల్షెవిక్కు ( కొందరు లెనిన్ గొప్ప ట్రాట్స్కీ వాది అని భావిస్తున్నారు కూడా); అంటే లెనినిజం యొక్క నిజమైన వారసుడు ట్రాట్స్కీ మరియు లెనిన్ కు ఉత్తమ ఉత్తరాధికారి, కానీ అధమ శ్రేణికి చెందిన, సాధారణ మరియు ప్రాచ్య నిరంకుశుడైన నీచుడు అంటే జోసెఫ్ స్టాలిన్ యొక్క మోసపూరిత కుయుక్తుల కారణంగా అయ్యో పాపం ట్రాట్స్కీ తనదైన స్థానాన్ని కోల్పోయాడు అని చెప్పడం. ఈ కమ్యూనిస్టు వ్యతిరేక కల్పితాలను వికారంగా, నిజమైన గోబెల్స్ పద్ధతిలో దశాబ్దం తరువాత దశాబ్దాలలో ట్రాట్స్కీవాద ప్రచురణలలోనే కాదు, తరగది గులలో కూడా పెటీ బూర్జువా చరిత్ర మరియు సామాజిక శాస్త్రాల అధ్యాపకులూ, ప్రొఫెసర్లూ చెబుతూనే ఉన్నారు, సామ్రాజ్యవాద పత్రికలూ, ఎలక్ట్రానిక్ మీడియా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు, ఈ పుక్కిట పురాణాలు ప్రజల రాగద్వేషాల నుండి శక్తిని పొందాయి. ట్రాట్స్కీయిజం మరియు దాని పెట్టుబడిదారీ మిత్రులు ఉద్దేశపూర్వకంగా మార్క్సిజం-లెనినిజాలపై చేసిన తప్పుడు ప్రచారాలు, ఉద్దేశపూర్వక ఆవిష్కరణలు, మోసాలు, అన్యాయాలు, ఉపేక్షలు, అక్టోబరు విప్లవానికి, విప్లవ కార్యాచరణకు, USSR పాత్రకు వారి ధోరణిలో ఇచ్చిన వివరణలు ఒక వైపునా, ఈ మోసాలు, వక్రీకరణలను, సరళమైన తప్పుడు వాదనలను ఎవరు పాటిసున్నారో వారి అజ్ఞానం మరొకవైపున చేసిన ఉత్పత్తే, ఈ దురభిమానం. ఈ విషయం గురించి లోతైన అధ్యయనం మాట అటుంచి, ఏదో కొంత అధ్యయనం చేసినవారైనా ఈ కల్పిత గాధలన్నీ అబద్ధాలని తెలుసుకోకుండా ఉండలేరు. ఈ కల్పితగాదను బహిర్గతం చెయ్యడం, కార్మికుల పట్ల పెట్టుబడిదారుల వైఖరి వలే సమన్వయము చెయ్యడానికి వీలుపడని విధంగా మార్క్సిజం-లెనినిజాల పట్ల శతృవైఖరి గల ట్రాట్స్కీయిజం యొక్క పేటీ బూర్జువా ప్రతీఘాత విప్లవ సారాంశాన్ని, వారి నకిలీ మార్క్సిస్టు, తీవ్రవాద వామపక్ష మరియూ తీవ్రవాద విప్లవ పరిభాష ఏమైనప్పటికీ నగ్నంగా బయట పెట్టడం ఈ పుస్తకం యొక్క ధ్యేయం.

లెనినిజం, ట్రాట్స్కీయిజంలు పరస్పరం భిన్నమైనవని; ట్రాట్స్కీయిజం సమన్వయము చెయ్యడానికి వీలు కానంతగా లెనినిజానికి వ్యతిరేకం; తమని తాము మార్క్సిస్టు-లెనినిస్టులమని చెప్పుకునేవారు కార్మికవర్గ ప్రయోజనాల రీత్యా ట్రాట్స్కీయిజానికి వ్యతిరేకంగా నిర్దాక్షిణ్యమైన, రాజీలేని పోరాటం నడపవలసిన కర్తవ్యానికి బద్ధులని; కార్మికోద్యమంలో ఒక సైద్ధాంతిక ధోరణిగా ట్రాట్స్కీయిజాన్ని వారు పాతిపెట్టాలని చూపడం ఈ పుస్తకంలో నేను నాకు నిర్దేశించుకున్న కర్తవ్యం. ఇంకా లెనిన్ 1924 జనవరిలో లెనిన్ మరణించిన తరువాత బోల్షెవిక పార్టీ ఇప్పుడు స్టాలిన్ నాయకత్వంలో లేనినిజాన్ని సమర్థించగా, తన దాడి రూపానికి కొన్ని వ్యూహాత్మక సర్దుబాట్లతో ట్రాట్స్కీయిజం లెనినిజంపై దాని నిరంతర దాడిని కొనసాగించిన విషయాన్ని మీముందు ఉంచే ప్రయతం చెయ్యడాన్ని నేను కోరుకుంటున్నాన్నాను. లెనినిజం పేరిట స్టాలినిజంపై దాడి ముసుగులో లెనినిజంపైనా, పార్టీ అనుసరిస్తున్న లెనినిస్టు విధానం పైనా అది ఇప్పుడు దాడి చేస్తున్నది. అందు కోసం, స్పష్టంగా మరియు ప్రత్యేకంగా లెనిన్ ను దాని లక్ష్యంగా చెప్పకుండా విప్లవకర లెనినిజంకు వ్యతిరేకంగా ట్రాట్స్కీయిజం తన ప్రతీఘాత విప్లవ పోరాటాన్ని కొనసాగించింది. బోల్షెవిక పార్టీ మరియూ దాని నాయకుడి గౌరవానికే అని చెప్పండి, లెనిన్ జీవిత కాలంలో జరిగినట్లు లాగానే ట్రాట్స్కీయిజం సమానమైన దెబ్బలను ఎదుర్కొని, అవమానకరమైన ఓటమిని చవిచూసింది. లెనినిజంతో సరిచేయలేని వైరుధ్యం లోకి తీసుకువెళ్ళే, ట్రాట్స్కీయిజం యొక్క మూడు నిర్దిష్ట లక్షణాలను నొక్కి చెప్పడానికి ముఖ్యంగా నేను ప్రయత్నిస్తాను.

# ట్రాట్స్కీయిజం యొక్క మూడు నిర్దిష్ట లక్షణాలు

## 1. 'శాశ్వత విప్లవం'.

ట్రాట్స్కీయిజం అంటే విస్తృత పేద రైతాంగాన్ని విప్లవ శక్తిగా, కార్మికవర్గ విశ్వసనీయ మిత్రునిగా పరిగణనలోకి తీసుకోవడంలో విఫలమైన 'శాశ్వత' విప్లవ సిద్ధాంతం. లెనిన్ సరిగ్గా ఎత్తి చూపినట్లు ట్రాట్స్కీ యొక్కా 'శాశ్వత' విప్లవ సిద్ధాంతం రైతాంగ ఉద్యమాన్ని దాటవేయడం మరియూ "అధికారం చేజిక్కించుకోవడంతో ఆటాడడం"తో సమానం. ట్రాట్స్కీ సూచించిన విధంగా అటువంటి విప్లవానికి ఏదైనా ప్రయత్నం చేస్తే అది తప్పకుండా వైఫల్యంతో ముగిసేది, ఎందుకంటే ఇది రష్యా కార్మికవర్గానికి దాని అత్యంత విశ్వసనీయమైన మిత్రులు పేద రైతాంగ మద్ధతును నిరాకరించేది.1905 నుండి ట్రాట్స్కీ యిజానికి వ్యతిరేకంగా లెనినిజం యొక్క నిరంతర పోరాటాన్ని ఇది మాత్రమే వివరిస్తుంది.

కార్మికుల మరియు రైతుల నియంతృత్వాన్ని, సరైన సమయంలో లెనినిజం సరిగ్గా సూచించి సమర్థించినందుకు సరైన ఏ కారణం లేకుండానే లెనినిజంలోని ఆ భాగాన్ని ట్రాట్స్కీయిజం "విప్లవ వ్యతిరేక లక్షణాలు" కలిగి ఉన్న సిద్ధాంతంగా భావించింది. ఆగ్రహంతో వచ్చిన ఈ అభిప్రాయాన్ని మించి, ట్రాట్స్కీయిజం ఇలా నొక్కి చెబుతున్నది:

"ప్రస్తుతం లెనినిజం యొక్క మొత్తం భవనం అబద్ధాలు మరియు తప్పుడు పత్రాల ఆధారంగా నిర్మించబడింది, దాని స్వంత వినాశం యొక్క విష మూలకాలను దానిలోనే కలిగి ఉంది." (చ్కెఇడ్జె కు ట్రాట్స్కీ వ్రాసిన లేఖ, 1913. (Trotsky's letter to Chkeidze, 1913).

మరొక వైపున లెనినిజం ఇలా నొక్కి చెప్పింది:

"ట్రాట్స్కీ మార్క్సిజం యొక్క ఏ ముఖ్య అంశంపైనా గట్టి అభిప్రాయాన్ని ఎప్పుడూ కలిగి లేదు. ఏదైనా అభిప్రాయ భేదం లోని పగుళ్ళలోకి పురుగు మాదిరిగా పాగా వేయడానికి అతను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తాడు, ఒక దాని కొరకు మరొక దాన్ని తిరస్కరిస్తాడు. ప్రస్తుత తరుణంలో అతను బండిస్టుల మరియు లిక్విడేటర్ల సహవాసంలో ఉన్నాడు. పార్టీకి సంబంధించిన వేడుకలలో ఈ పెద్ద మనుషులు నిలబడరు." (లెనిన్ సంకలిత రచనలు, సంపుటు. 20. పేజీ 448, 1914)

## 2. సంస్థాగత విషయాలలో లెనినిజంపై అపనమ్మకం.

సంస్థాగత విషయాలలో లెనినిజం పట్ల, బోల్షెవిజం పట్ల అపనమ్మకానికి సూచనగా ట్రాట్స్కీయిజం నిలుస్తుంది. కొత్త తరహా విప్లవకర కార్మికవర్గ పార్టీగా, క్రమశిక్షణ కలిగిన ఏకశిలాసదృశ్య పార్టీ, అవకాశవాద శక్తులకు విరుద్ధమైన పార్టీ యొక్క సిద్ధాంతాలకు ప్రతీకగా బోల్షెవిజం నిలుస్తుంది, ఒకే పార్టీలో, విప్లవకారుల మరియూ అవకాశవాదుల సహజీవనానికి, సమూహాల(గ్రూపుల), ముఠాల, కోటరీల ఏర్పాటుకు నమూనాగా ట్రాట్స్కీయిజం నిలుస్తుంది. మార్టోవైట్స్ మరియు ఒట్జోవిస్ట్స్, (1) హంతకులు (లిక్విడేటర్లు) (2) ట్రాట్స్కీవాదులతో బోల్షెవిజానికి వ్యతిరేకంగా తమ పోరాటంలో సహకరించుకున్న ట్రాట్స్కీ యొక్క అపఖ్యాతిపాలైన ఆగస్టు బ్లాక్ చరిత్ర తెలిసిన ఎవరైనా ట్రాట్స్కీయిజం యొక్క హంతక లక్షణాన్ని గమనించడంలో విఫలం కారు. ఆవిధంగా కీలకమయిన ఈ చారిత్రిక కాలంలో కార్మికవర్గ పార్టీ అభివృద్ధి చెందడానికి ఆగస్టు బ్లాక్ ను నాశనం చేయడం ముందస్తు షరతుగా లెనిన్ భావించగా హంతకవాద

(లిక్విడేషనిస్టు) ఆగస్టు బ్లాక్ ను నిజమైన పార్టీని నిర్మించడానికి పునాదిగా బావించాడు ట్రాట్స్కీ.

ఈ కాలమంతా 1903 నుండి 1917 వరకు అతని "పదవీ వ్యామోహాన్ని", "మెన్షివిజాన్ని", " రాజీవాదాన్ని", "హంతకవాదాన్ని" (లిక్విడేషనిజాన్ని) మరలా మరలా లెనిన్ ఖండించాడు. డజన్లకొద్దీ లెనిన్ రచనలనుండి అదేస్థితిలో యాదృచ్ఛికంగా ఎంపిక చేసిన కొన్ని నమూనాలు ఈ దిగువన ఉన్నాయి:

1909, ఆగస్టు 24న జినోవీవ్ కు వ్రాసిన లేఖలో లెనిన్ ఇలా వ్రాసాడు: ర్యజనోవ్ మరియు అతని ముఠా వంటి నీచమైన పదవీవ్యామోహపరునిలా, ఫ్యాక్షనిస్టులా ట్రాట్స్కీ ప్రవర్తిస్తాడు. సంపాదకవర్గంలో సమానత్వం విషయంలో కానీ కేంద్రకమిటీకి లోబడి ఉండడంలో కానీ ట్రాట్స్కీ తప్ప మరెవ్వరూ పారిస్ కు బదిలీ కాలేదు (ఆ నీచుడు, మమ్మల్ని ఫణంగా పెట్టి ప్రావ్దా సిబ్బంది నందరినీ మోసగాళ్ళతో నింపాలనుకుంటాడు)లేదా ఈ మోసగాడినుండి దూరంగా ఉండడం, COలో అతనిని బహిర్గతం చెయ్యడం అవసరం. అతను మితంగానే పార్టీకి సేవచేస్తాడు మరియూ మరే ఇతర ఫాక్షనిస్టు కన్నా దారుణంగా ప్రవర్తిస్తాడు. (సంకలిత రచనలు, సంపుటి. 34, పేజీ 400).

హంతకులను, ఒట్జోవిస్టులను పార్టీ నుండి ప్రక్షాళణం చేయడానికి లెనిన్ జీవన్మరణ పోరాటం చేస్తుండగా రాజీ చేసేవాని పాత్రను ఊహించుకుని ఈ రెండు బూర్జువా ధోరణులతో పార్టీ రాజీపడేటట్లు చేయడానికి తానూ చేయగలిగినంత (హాని)చెడు చేశాడు ట్రాట్స్కీ. ఇది ఈ దిగువ విధంగా ట్రాట్స్కీని లెనిన్ ఖండించేటట్లు చేసింది:

"తన తీర్మానం లోని తొలిపలుకులలోనే ట్రాట్స్కీ చాలా చెత్తగా రాజీదోరణిని వెల్లడించాడు, ప్రత్యేకంగా గుర్తించిన 'రాజీ' పదే, (సెక్టేరియన్ మరియు ఫిలిస్టైయిన్) ముఠాకోరు మరియు సంకుచిత ధోరణిలో రాజీపడి పార్టీ పని యొక్క స్ఫూర్తితో, సిద్ధాంతంతో, రాజకీయ విషయంతో ఎంపిక చేసిన విధానంతో కాకుండా ఎంపిక చేసిన వ్యక్తులతో వ్యవహరించాడు."

" ఇందులోనే, లిక్విడేషనిజం మరియు ఒట్జోవిజంల నుండి పార్టీని ప్రక్షాళనం చేయడం ఉన్న నిజమైన పార్టీ వాదానికీ ట్రాట్స్కీ మరియూ అతని సహచ బృందం అనుసరించే సయిధ్య విదానానికీ అపారమైన తేడా ఉంది. వాస్తవానికి ఇది (ట్రాట్స్కీ

వాదం) లిక్విడేటర్స్ మరియు ఒట్జోవిస్టులకు చాలా నమ్మకమైన సేవలు అందిస్తుంది, అందుచేత అది మరింత మోసపూరితంగా, పార్టీకి మరింత కాళాత్మకంగా, చతురతతో, వృత్తిపరంగా పార్టీ అనుకూలతతో, వృత్తిపరంగా ఫ్యాక్షన్లకు వ్యతిరేక ప్రకటనలతో స్వయంగా పనిచేస్తూ మరింత ప్రమాదకరమైన చెడు చేస్తుంది. (ప్రచారకర్త గమనికలు, సంకలిత రచనలు, సంపుటి. 16, జూన్ 1910, పేజీ 211 –వక్కాణింపు చేర్చడం జరిగింది)

1910లో ఈ దిగువవిదంగా "మెన్షివిక్కులనేపధ్యంలో,ప్రత్యేకించి ఖంగుమనేసబ్దాలమాటున దాక్కుంటూ, 'జర్మనుకామ్రేడ్లముందు ఉదారవాద అభిప్రాయాలకు మార్క్సిస్టుపూతపూసి ఉంచుతూ', 'ఊకదంపుడుఉపన్యాసాలతో' నిష్ఠాతునిగా, రష్యావిప్లవంయొక్క అర్ధికసారాన్ని' అర్ధంచేసుకోవడంలో విఫలమై నిర్లక్ష్యం చేస్తూ, తద్వారా రష్యాలోని పార్టీఅంతరంగికపోరాటంయొక్క చారిత్రకఅర్ధాన్ని అవగాహన చేసుకొనే అవకాశాన్ని తనకుతానుగా కోల్పోయాడని ట్రాట్స్కీపై ఆరోపిస్తూ" లెనిన్ ఇంకా ఇలా చెప్పాడు:

"బోల్షివిక్కులకూ మెన్షి విక్కులకూ మధ్యపోరాటం ఉదారవాదులను సమర్ధించాలా లేక రైతాంగంపై ఉదారవాదులఆధిపత్యాన్ని కూలదోయాలా అన్నసమస్యపైన. అందుచేత [ట్రాట్స్కీ చేసినట్లు] మనమధ్య చీలికలను మేధావులప్రభావానికి, కార్మికవర్గఅపరిపక్వతకు తదితరాలకు ఆపాదించడం చిన్నపిల్లలవలే ఉదారవాద అద్భుతకథలను వల్లెవేయడమే."

జతచేస్తూ: "రష్యా యొక్క బూర్జువావిప్లవంలో కార్మికవర్గపాత్రపై స్పష్టమైన ఏ అభిప్రాయాలనూ అతను ఏర్పరచుకోలేకపోయినందున, ట్రాట్స్కీ బోల్షివిజాన్ని వక్రీకరిస్తున్నాడు."

జర్మను సోషల్ డెమోక్రటిక్ పత్రికలలో ట్రాట్స్కీ చేస్తున్న అసత్య, తప్పుడు ప్రచారాలను ప్రతిఘటిస్తూ మరియు జర్మను ప్రజలముందు పార్టీని కించపరిచే తనను తానూ గొప్పగా ప్రదర్శించుకొనే ప్రచారవిధానాన్ని ట్రాట్స్కీ అనుసరిస్తున్నాడని లెనిన్ ఇలా ముగించాడు:

"అందుచేత తను 'పార్టీ సాధారణపంధాకు' ప్రతినిధిని అని జర్మను కామ్రేడ్లకు ట్రాట్స్కీ చెప్పినప్పుడు 'ట్రాట్స్కీ తనముఠాకు మాత్రమే ప్రాతినిధ్యంవహిస్తాడు, ప్రత్యేకించి ఒట్జోవిస్టుల మరియు విచ్చిన్నవాదుల నుండి మాత్రమే కొంతమొత్తంలో మద్ధతును / విశ్వాసాన్ని పొందుతాడు అని ప్రకటించడానికి నేనుకట్టుబడిఉన్నాను."

(రష్యాకమ్యూనిస్టుపార్టీలోని అంతరంగిక పోరాటానికి చారిత్రకఅర్థంలో, సంపుటి 16 పేజీలు 374-392)

ట్రాట్స్కీ యొక్క వియన్నా క్లబ్ దాని కార్యకలాపాలను పెంచి, రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ పార్టీ (RSDLP) సమావేశానికి సిద్ధం చేయడానికి నిర్వహించడానికి నిధులకొరకు 1910 నవంబరులో తీర్మానాన్ని ఆమోదించినప్పుడు లెనిన్ ఈ చర్యను 'విభజన దిశగా ప్రత్యక్షముందడుగు... పార్టీ నియమాలను స్పష్టంగా ఉల్లంఘించడం, ట్రాట్స్కీకి దుఖాన్ని కలిగించే దుస్సాహసానికి ప్రారంభం' = అని లెనిన్ వర్ణించాడు.

లెనిన్ ఇలా కొనసాగించాడు:

"సైద్ధాంతిక కోణంలో ఇది ఒక దుస్సాహసం. మార్క్సిజానికి శత్రువులుఅందరినీ ట్రాట్స్కీ ఏకం చేస్తున్నాడు, లెనిన్ ప్లెకనోవ్ కూటమి అని వారు పిలవడానికి ఇష్టపడే దానిని అసహ్యించుకొనే పోట్రేసోవ్ మాక్సిమోవ్ లను ఏకం చేశాడు. ***సైద్ధాంతిక దివాళాకోరుతనాన్ని ఇష్టపడే, మార్క్సిజాన్ని సంరక్షించడంతో ఎటువంటి సంబంధం లేని*** సంకుచితదృష్టికోణంగల పోరాటానికిగలకారణాలను అర్థంచేసుకొని, భిన్నాభిప్రయాల సైద్ధాంతిక పునాదులను తెలుసుకోవడానికి, ఆలోచించడానికి కనుగొనడానికి ఇష్టపడని అందరినీ ట్రాట్స్కీ ఐక్యం చేశాడు. గందరగోళం విచ్ఛిన్నం వంటివాటితో అల్లాడుతున్న ఈ సమయంలో 'స్వల్పకాలనికి నాయకుడిగా' గుర్తింపుపొండడం, తన చుట్టూఉన్న చెడిపోయిన అన్నిశక్తులనూ సమీకరించడం ట్రాట్స్లీకి చాలా సులభమైన విషయం. ఎంతబహిరంగంగా ఈప్రయత్నం జరిగితే అంతేఅసాధారణంగా ఓటమికూడా ఉంటుంది. (వక్కాణింపు చేర్చడమైనది.).

ఇతరవిషయాలతోపాటు ట్రాట్స్కీ యొక్క 'విభజన వ్యూహాలకు, సిద్ధాంతరహిత దుస్సాహసానికి' వ్యతిరేకంగా పోరాటానికి పిలుపునిస్తూ లెనిన్ ఈలేఖను ముగించాడు. (రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ పార్టీ కేంద్రకమిటీకి వ్రాసిన లేఖ, లెనిన్ సంకలిత రచనలు, సంపుటి 17పేజీలు 17-22 డిసెంబరు 1910)

విచ్ఛిన్నవాదుల, ఓట్జోవిస్టుల న్యాయవాదిగా, రాయబారిగా ట్రాట్స్కీ చేస్తున్న దుశ్చర్యలకు విసుగుచెంది అలసిపోయి ట్రాట్స్కీ ముఠాతత్వాన్ని ఎండగడుతూ 1911లో లెనిన్ ఇలా వ్రాశాడు:

"ట్రాట్స్కీకి ఏ(స్థిరమైన)అభిప్రాయాలూ లేనందున ఒక సమస్యయొక్క మంచి చెడులను గురించి ట్రాట్స్కీతో వాదించడం అసాధ్యం. ధ్రువీకరించబడిన

విచ్ఛిన్నవాదులతోనూ మరియు ఒట్జోవిస్టులతోనూ మనం వాదించవచ్చు, వాదించగలం కానీ ఈ రెండుదోరణుల లోపాలను దాచిపెత్తడమే ఆటగాగల మనిషితో వాదించడంలో ఉపయోగంలేదు, ఆయనవిషయంలో అతితక్కువప్రమాణంగల రాయబారిగా ఆయనను ఎండగట్టడమే సరైనది."( ట్రాట్స్కీ దౌత్యం మరియు కొన్ని నిర్దిష్ట పార్టీ వేదికలు, లెనిన్ సంకలితరచనలు సంపుటి17 పేజీలు 360-362)

1912 మే 5 నుండి చట్టబద్ధంగా పీటర్స్ బర్గ్ నుండి ప్రచురించబడుతున్న బోల్షివిక్ పత్రిక ప్రావ్దా సంపాదకునికి 1912 జులై లో వ్రాసిన లేఖలో ట్రాట్స్కీ యొక్క 'విచ్ఛిన్నకర, దుష్ప్రచారంతో కూడిన లేఖలకు' జవాబు ఇవ్వవద్దని లెనిన్ సంపాదకునికి సలహా ఇచ్చాడు. ఇంకా ఇలా వ్రాశాడు:

ప్రావ్దాకు వ్యతిరేకంగా ట్రాట్సకే చేస్తున్న మురికిప్రచారం పూర్తిగా అబద్ధాలపుట్ట, దుష్ప్రచారం... ఈ కుట్రదారుడు, విచ్ఛిన్నవాది కుడి ఎడమల అబద్ధాలే చెబుతూపోతాడు. (లెనిన్ సంకలితరచనలు సంపుటి35 పేజీలు 40-41)

ఆగస్టు కూటమి విడిపోయినప్పుడు (1914 మార్చి) లెనిన్ ఇలా వ్రాశాడు:

"ఏమైనప్పటికీ ముఖసాముద్రికాన్ని ట్రాట్స్కీఎప్పుడూ కలిగిలేదు, అతనికి ఉన్నదల్లా అటూ ఇటూ మారడం, ఉదారవాదుల నుండి మార్క్సిస్టులవైపుకూ మరలా ఉదారవాదులవైపుకు కుప్పిగంతులు వేయడం మరియు పడికట్టుపదాలను, ఆడంబరంగా చిలకపలుకులను వల్లెవేయడమే."

మరియు: " వర్గచైతన్యం లేని కార్మికులను గందరగోళపరచే విధంగా అర్ధంపర్ధంలేని పదజాలాన్ని పెద్దగొంతుతో అరవడం మాటున వాస్తవానికి రష్యాలో ఉదారవాదకార్మికవిధానంవంటిది ఏదీలేదుఅనినొక్కిచెప్పడంద్వారా నిశ్శబ్దంమాటున రహశ్యప్రతిపక్షం అంశాన్ని దాచిపెట్టి విచ్ఛిన్నవాదులను ట్రాట్స్కీ రక్షిస్తున్నాడు."

"... ఐక్యత అంటే అర్ధం చాలాకాలంగా అందరికీ తెలిసిన, విచ్ఛిన్నవాదులను ఖండించిన నిర్ణయాలకు మద్దతుగా రష్యాలోని మెజారిటీ కార్మికులను సమీకరించడం..."

"కానీ తమ ఆగష్టు కూటమినే చీల్చిన, పార్టీ నిర్ణయాలన్నిటినీ గాలికివదిలివేసిన, సంఘటితకార్మికులనుండి, రహశ్యప్రతిపక్షం నుండివిడగొట్టుకొన్న ... ట్రాట్స్కీమరియు విచ్ఛిన్నవాదులు చాలా దుర్మార్గమైనవిచ్ఛిన్నవాదులు. ప్రధమికంగా కార్మికులు ఇప్పటికే దీనిని గుర్తించారు, వినాశకరవిచ్ఛిన్నవాదులకు వ్యతిరేకంగా వర్గచైతన్యంగల

కార్మికులు తమ స్వంత ఐక్యతను సృష్టిస్తున్నారు." (లెనిన్ సంకలితరచనలు సంపుటి20 పేజీలు 158-161).

1914 జూన్ లో వ్రాసిన 'ఐక్యతకై పిలుపులమాటున ఐక్యతను విచ్ఛిన్నం చెయ్యడం' అన్న తన వ్యాసంలో ఆతని ముఠాతత్వానికి, పరిసమాప్తవాదానికి గాను ట్రాట్స్కీని లెనిన్ ఖండించాడు, బోల్షివిక్కులు విచ్ఛిన్నానికి పాల్పడుతున్నారని ట్రాట్స్కీ, పరిసమాప్తవాదులు విసిరిన తప్పుడు ఆరోపణలను బహిరంగపరిచాడు. వారు పరిసమాప్తవాదాన్ని బహిరంగంచేసి వ్యతిరేకించిన ఏకైకకారణంవలన ఏ ముఠాకూ చెందని పత్రిక అని చెప్పుకుంటున్న పత్రికలో బోల్షివిక్కులు విచ్ఛిన్నవాదానోకి పాల్పడుతున్నారని వ్రాసిన బోర్బా మరియు ట్రాట్స్కీలు బోల్షివిక్కులవిచ్ఛిన్న ఎత్తుగడలు ఆత్మహత్యాసదృశమైన విజయాలను ఒకదానితరువాతఒకటిగా సాధిస్తున్నాయి - అని అంగీకరిస్తూ వ్రాశారు. ఈవిధంగా చెప్పి ట్రాట్స్కీ ఇంకా ఇలా వ్రాశాడు:

"అనేకమంది ఆధునికకార్మికులు పూర్తిగా దిగ్భ్రాంతికరమైనరాజకీయపరిస్థితిలో చీలికయొక్క క్రియాశీల ఏజంట్లుగా తరచుగా తామే మారుతుంటారు."

ఈ ఆరోపణకు లెనిన్ ప్రతిస్పందన మరియు వివరణ ఇది:

"ఈ వివరణ ట్రాట్స్కీ మరియు పరిసమాప్తవాదులును ఉబ్బించేదే అని ప్రత్యేకంగాచెప్పవలసిన అవసరంలేదు... ట్రాట్స్కీకి ఆనందం కలిగించేవిధంగా, చారిత్రిక దృగ్విషయాన్ని నిపుణుడివివరణగా పెద్దగొంతుతో వివరించడం ట్రాట్స్కీకి చాలాఇష్టం. ట్రాట్స్కీ పంధాకు అనుగుణంగా లేని (బోల్షివిక్కుపార్టీ)పార్టీ రాజకీయ పంధాకు అనేకమంది ఆధునికకార్మికులు క్రియాశీల ఏజంట్లుగా అయినందున ఈ అధునికకార్మికులు పూర్తిగా రాజకీయ అయోమయస్థితిలో ఉన్నారని ఎటువంటి సంకోచంలేకుండా చెప్పి ట్రాట్స్కీ ఈ సమస్యను పరిష్కరించాడు. అయితే ట్రాట్స్కీ రాజకీయధృఢత్వాన్ని, స్పష్టతను, సరైన పంధాను కలిగి ఉన్నాడు!... ఇదే ట్రాట్స్కీ గుండెలుబాదుకుంటూ ముఠాతత్వాన్నీ సంకుచితవదాన్నీ, మేధావులు తమస్వంతభావాలను కార్మికులపై రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నాడు.

"ఇలాంటివి చదువుతూ ఇటువంటి మాటలు పిచ్చివాళ్ళస్వర్గంనుండి రావడంలేదుకదా అని ఎవరైనా తనను తాను ప్రశ్నించుకోకుండాఉండలేరు." (లెనిన్ సంకలితరచనలు సంపుటి20 పేజీలు 327-347).

లెనిన్ ఇలా కొనసాగించాడు: "ట్రాట్స్కీవాస్తవాలను మరియు నిర్దిష్టఉదాహరణలను విస్మరించడానికి కారణం అవి అతని ఆగ్రహంతోకూడిన

ఆర్తనాదాలను, ఆడంబరప్రకటనలను అవి కనికరంలేకుండా ఖండించడమే. అయితే అది పొగరుబోతుతనంతో వ్యవహరించడం 'ఒక మూర్ఖ ఉన్మాద అపహాస్యంచెయ్యడం', లేదా 'సంప్రదాయవాద ముతాతత్వంనుండి విముక్తి వంటి మరింత కట్టుదిట్టమైన ఆకర్షణీయ ఆడంబరపదప్రయోగం చెయ్యడం' చాలాసులభం."

"కానీ ఇదేమీ అంట చౌక కాదు? 'హైస్కూలు బాలురముందు ట్రాట్స్కీ తన వైభవాన్ని ప్రదర్శించిన కలం నుండి ఈ ఆయుధాన్ని అరువుతెచ్చుకోలేదా?" (ibid.)

పార్టీకీ పరిసమాప్తవాదులకూ మధ్య ట్రాట్స్కీ యొక్క ఊగిసలాట గురించిన అద్భుతమైన వివరణతో, 1908 నుండి పరిసమాప్తవాదం పట్ల మనవైఖరిని నిర్వచించి స్థాపించిన లేదా పైన పేర్కొన్న నిర్ణయాలను పూర్తిగాగుర్తించినదానిఆధారంగా మేజారిటీయొక్కఐక్యతనుసాధించిన రష్యాలోని ప్రస్తుతఉద్యమ అనుభావాలనుండి చేసిన పార్టీ నిర్ణయాలను పరిగణనలోకి తీసుకోవడానికి పూర్తిగాఇష్టపడని, చాలా అడంబరమైన వాదనలతో పార్టీ ముందు హాజరయ్యే రంగులుమార్చేవాడని నిందిస్తూ లెనిన్ తనవ్యాసాన్ని ముగించాడు. (ibid.)

ఈ అద్భుతమైన వివరణ ఈ రచన యొక్క ప్రదానభాగంలో వస్తుంది అందువలన ముస్లుమార్తనుండి మినహాయించబడింది.

1914 ప్రారంభంలో దాదాపు అదేసమయంలో తన పత్రిక 'బోర్బా' ప్రచురణ 2లో వ్రాస్తూ దాని ప్రకారం స్వయంనిర్ణయాధికారం 'పూర్తిగా రాజకీయంగాసందర్భమైనదనే మరియు కార్యక్రమంనుండి తొలగించాలనే' భావన కలిగిఉన్నట్లు రోజా లగ్జంబర్గ్ కు కాకుండా పోలిష్ మార్క్సిస్టులకు తప్పుగా ఆపాదించాడు.ఈ తప్పుడుఅభియోగంపై లెనిన్ నుండి ఈ వ్యాఖ్యవచ్చింది:

"ఈ సజ్జనుడైన ట్రాట్స్కీ శత్రువుకన్నా ప్రమాదకారి! ప్రయివేటు సంభాషణలు తప్ప ఎటువంటి రుజువునూ ట్రాట్స్కీ అందించలేదు,(అంటే కేవలం గాలికబుర్లు మాత్రమే, ట్రాట్స్కీ ఎల్లప్పుడూ వాటిమీదే ఆధారపడుతుంటాడు) 'రోజాలగ్జంబర్గ్ వ్రాసే ప్రతి వ్యాసాన్నీ సమర్థించేవారిగా పోలిష్ మార్క్సిస్టులను వర్గీకరించాడు..."

"మార్క్సిజానికి సంబంధించి ఏ ముఖ్యమైన అంశంపైనా కూడా ట్రాట్స్కీ ధృఢమైనఅభిప్రాయాన్ని ఎప్పుడూ కలిగిలేడు. ఏదైనా భిన్నాభిప్రాయంవలన తలెత్తిన చీలికలలోకి పురుగువలేచొచ్చుకుపోవడానికి, ఒకరిని వదిలి మరొకరితో జతకట్టడానికి అతను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తాడు. ప్రస్తుతసమయంలో అతను బండిస్టులతోనూ పరిసమాప్తవాదులతోనూ కలిసిఉన్నాడు. ఈ పెద్దమనుషులు పార్టీకిసంబంధించిన

ఉత్సవాలలో నిలబదరు." (జాతుల స్వయంనిర్ణయాధికారహక్కు, లెనిన్ సంకలితరచనలు, సంపుటి 20పేజీలు 447-8)

రోలాండ్ హెూఇస్ట్ కు 1916 మార్చి 8న ఆయన వ్రాసిన లేఖలో లెనిన్ ఈ విధంగా అడిగాడు:

"ట్రాట్స్కీతో మనకుగల విభేదాలు ఏమిటి?"

ఈ ప్రశ్నకు ఈ దిగువజవాబునిచ్చారు:

"సంక్షిప్తంగా చెబితే –ఆయన కాట్స్కీ వాది, అంటే అంతర్జాతీయంగా కాట్స్కీవాదులతోనూ రష్యాలో ఛ్ఖైఇజ్ పార్లమెంటరీ గ్రూపుతోనూ ఐక్యతకు అతను కోరతాడు. అటువంటి ఐక్యతకు మనం పూర్తిగావ్యతిరేకం..." (లెనిన్ సంకలితరచనలు, సంపుటి 43పేజీలు 515-516)

1917 ఫిబ్రవరి 17న అలెగ్జాండర్ కొలంతాయ్ కి లేఖ వ్రాస్తూ లేనిబ్న్ ఇలా వ్రాశాడు:

"ఎటువంటి సంస్కారహీనుడైన పశువు (పండి) ఈ ట్రాట్స్కీ – వామపక్షపదజాలం, జిమ్మేర్ వాల్డ్ వామపక్షానికి వ్యతిరేకంగా మితవాదులతో కూటమికడతాడు! సోషల్ డెమొక్రాట్లకు ఒకసంక్షిప్తలేఖలో మాత్రమే (మీరు) అతనిని ఎండగాట్టాలి." (లెనిన్ సంకలితరచనలు, సంపుటి 35పేజీ. 285)

చివరకు 1917 ఫిబ్రవరి 19న ఇనెస్సా ఆర్మాండ్ కు లెనిన్ వ్రాసిన ఈ లేఖలో ఇతరవిషయాలతోపాటు ఇలా వ్రాశాడు:

"అమెరికా నుండి నార్వే తిరిగివచ్చిన కొలోంతాయ్ నుండి ఒక లేఖకూడాఉంది. N.Iv మరియు పాల్వేవ్ లు ... నోవిమీర్ ను తమవైపు తిప్పుకున్నారు ... కానీ ట్రాట్స్కీవచ్చాడు, ఈ దుష్టుడు వామపక్ష జిమ్మెర్వాల్డిస్టులకు వ్యతిరేకంగా నోవిమీర్ యొక్క మితవాద విభాగంతో ముఠాకట్టాడు!! అది అంతే!! ట్రాట్స్కీ అంతే!! నిజంగా అతను ఎల్లప్పుడూ మోసాలు, మలుపులు, వామపక్ష భంగిమలు చేస్తూ ఆయన చెయ్యగలిగినంతవరకూ మితవాదులకు సహాయం చేస్తాడు... అని ఆమె చెప్పింది..." (లెనిన్ సంకలితరచనలు, సంపుటి 35 పేజీలు 288).

పైన పేర్కొన్నఅత్యంత నిష్కళంకమైన తిరస్కరించడానికి వీలుగాని చారిత్రక సాక్ష్యాలవెలుగులో 1913 నుండి 1917మధ్య గల సుదీర్ఘకాలంలో కార్మికవర్గవిప్లవపార్టీని

నిర్మించడానికి బోల్షివిక్కులు చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ట్రాట్స్కీ ఒక మెన్షివిక్కు, ఒక పరిసమాప్తవాది అయిన ట్రాట్స్కీ అత్యంత నీచమైన కక్షసాధింపు ప్రచారం చేశాడని గట్టిగాచెప్పవచ్చు.

1903 నుండి 1917వరకు ట్రాట్స్కీ ఒక మెన్షివిక్కు, పరిసమాప్తవాది అని బోల్షివిక్కుపార్టీ చారిత్రగురించి అవగాహనఉన్నప్రజలకు బాగానే తెలిసినప్పటికీ ట్రాట్స్కీ సాధారణంగా ఈ అంశంపై మౌనాన్ని స్థిరంగా కొనసాగించాడు లేదా ఇంకాఅధ్వాన్నంగా తనవైపునుండి ఈ విషయంలో క్షమించుకొనే ప్రయత్నంచేశాడు. ట్రాట్స్కీయొక్క మెన్షివిజాన్ని, మధ్యేవాదాన్ని, రాజీధోరణిని, ముఠాతత్వాన్ని ఖండించే కరడుగట్టిన ట్రాట్స్కీవాదులను కనుగొనడం ఆహ్లాదకరమైనవిషయం. నాల్గవ అంతర్జాతీయసంస్థ అని పిలువబడుతున్న అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు (ICL)కు చెందినవారు ఈ శ్రేణిలోకి వస్తారు(అధికారిక నాల్గవ అంతర్జాతీయసంస్థ, అయితే లక్షలాది ట్రాట్స్కీయిస్టు అంతర్జాతీయ సంస్థలలో ప్రతిఒక్కటీ తానే అసలైన అధికారిక నాల్గవ అంతర్జాతీయసంస్థను అనీ మిగిలినవన్నీ నకిలీవి అనీ వాదిస్తున్నందున – బ్రియాన్ జీవితాన్నిగుర్తుచేసే ఉల్లాసకరమైన దృగ్విషయం మనకు కనుపిస్తుంది). అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు సైద్ధాంతిక పత్రిక స్పార్టసిస్ట్ ను ప్రచురిస్తున్నది. ట్రాట్స్కీ యొక్క మెన్షివిజాన్ని ఖండించడానికి వారి నిష్కపటఒప్పుకోలుకు సందర్భం 1988 లో పిఎరె బ్రౌయే ప్రచురించిన లియోన్ ట్రాట్స్కీ యొక్క జీవితచరిత్రపై 1990-91 శీతాకాలంలో ఆంగ్లంలో ప్రచురితమైన స్పార్టసిస్ట్ 45 మరియు 46 సంచికలలో డేనియల్ డుగెట్ అనే అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు సభ్యుని సమీక్ష. 40సంవత్సరాలుగా 'ఫ్రాన్సు లోని స్పష్టంగా ట్రాట్స్కీయిస్టు లాంబెర్టిస్టు ధోరణికి' చెందిన (పైన పేర్కొన్న సమీక్షలో అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగుయొక్క వివరణ), అంటే అంటే అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ (PCI) సభ్యుడైన పిఎరె బ్రౌయే గ్రెనోబుల్ విశ్వవిద్యాలయంలో రాజకీయ అధ్యయనాల విభాగం (ఇన్స్టిట్యూట్ ఆఫ్ పొలిటికల్ స్టడీస్)లో ఆచార్యుడు.

ట్రాట్స్కీని స్వేచ్ఛాజీవిగా (ఫ్రీలాంసర్) బ్రూయే పొగిడాడు – ఈ పొగడ్త (ICL ) అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగులోతీవ్రమైన ఆగ్రహాన్ని, అవమావమానాన్ని రెచ్చగొట్టింది. (ICL ) అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు యొక్క అనర్గలమైన వచనాన్ని (prose), పూర్తిగా చెలరేగుతున్న ఆగ్రహాన్ని, అవమానాన్ని, వారి వాదన యొక్క సారంశాన్ని కోల్పోకుండా ఉండడానికి, అసందర్భంగా వారిని ఉదహరించామని నిందకు గురికాకుండా ఉండడానికి 1903 మరియు 1917ల మధ్య ట్రాట్స్కీ యొక్క ముఠాతత్వాన్ని, మెన్షివిజాన్ని గురించిన సమీక్షలోని దాదాపు మొత్తం విభాగాన్నిమేము ఇక్కడ మరలా తిరిగి ఇస్తున్నాము.

# ట్రాట్స్కీని 'స్వేచ్ఛాజీవిగా' (ఫ్రీలాంసర్)

బోల్షివిక్కులకూ మెన్షివిక్కులకూ మధ్య చీలికవచ్చిన1903నుండి నిర్ణయాత్మక అక్టోబరువిప్లవంవరకూ ట్రాట్స్కీ యొక్క రాజకీయకార్యకలాపాలను బ్రూయే వివరించినపద్ధతి, అది రాజ్యాధికారాన్ని చేపట్టాలంటే ఒక విప్లవపార్టీకి తప్పనిసరిగా ఉండవలసిన లక్షణం, స్వరూపం, నిర్మాణం ఎలాఉండాలి అనేవిషయంపైనా అలాగే అటువంటి పార్టీని నిర్మించడంలో రాజకీయవిధానం మరియు కార్యక్రమంయొక్క పాత్రపై రష్యన్ సోషల్ డెమోక్రసీలోజరిగిన చర్చను గురించి ఆయన ఇక్కడ వివరిస్తున్నందున, అది బ్రూయే భాష్యానికి కేంద్రంగాఉన్నది. 1903లో బోల్షివిక్కులకూ మెన్షివిక్కులకూ మధ్య చీలికవచ్చిన తరువాత ట్రాట్స్కీ పార్టీలో ఒక విధమైన స్వేచ్ఛాజీవి అయ్యాడు.

'సెయింట్ పీటర్ బర్గ్ సోవియట్ అధ్యక్షునిగా 1905 విప్లవంలో ట్రాట్స్కీ పోషించిన కీలకపాత్రను, 1905ఓటమి తరువాత జరిగిన విచారణను అద్భుతంగాప్రచారానికి ఉపయోగించుకున్నందుకు బ్రూయే ట్రాట్స్కీని పొగిడాడు.

"వాస్తవానికి ఏవిధమైన ముఠాబాధ్యతలనుండీ దూరంగాఉంచబడి, రెండు ప్రదాన ముఠాలమధ్యా జరుగుతున్నవివాదలలోని ఒడిదుడుకులనుండి చాలా దూరంలో ఉండి ఈవిషయంలోతన ప్రత్యేక పరిస్థితికి భవిష్యత్తులో విజయం తధ్యమని భావించి సంతృప్తిచెందిన ట్రాట్స్కీ, రష్యాలో జరుగుతున్నసంఘటనలకు తన దృష్టిని, కార్యాచరణను అంకితంచెయ్యడానికి పూర్తి స్వేచ్ఛతోఉన్నాడు..." – బ్రూయే, పేజీ 97.

'విప్లవపోరటంలో జోక్యంచేసుకోవడానికి, నాయకత్వం వహించడానికి పూర్తిగా వ్యతిరేకిస్తే, మెన్షివిజానికి వ్యతిరేకంగా లెనిన్ జరిపినపోరాటం అసంబద్ధమైనదని దీనిని చదివితే ఎవరైనా నిర్ధారణకు వస్తారు.' నిజానికి బోల్శివిక్కులలూ మెన్షివిక్కులకూ మధ్య రాజీకుదిర్చే ట్రాట్స్కీపాత్ర ఆదర్శనీయమైనది అని బ్రూయే అభిప్రాయం. ("To read this, one would conclude that Lenin's factional struggle against Menshevism was irrelevant – if not outright counterposed – to intervening in and leading the revolutionary struggle. Indeed, Broué views Trotsky's role as the leading 'conciliator' between the Bolsheviks and Mensheviks as exemplary.)("ఇది చదవాలంటే విప్లవకరపోరాటంలో జోక్యం చేసుకోవడానికి, నాయకత్వం వహించడానికి లెనిన్ మెన్షివిజంపై జరిపిన పోరాటం అసందర్భమైనది – అలా కాకపోతే పూర్తిగా వ్యతిరేకమైనది – అనే నిర్ధారణకు రావలసి ఉంటుంది. నిజానికి ట్రాట్స్కీ పాత్రను బోల్షివిక్కులకూ మెన్షివిక్కులకూ మధ్య ప్రముఖ మధ్యవర్తిత్వానికి ఉదాహరణగా బ్రూయే చూశాడు)

ఇంతకూ ముందే బ్రూయే గమనించినట్లుగా కేంద్రీకృతఅధికార పక్షపాతీ, కేంద్రకమిటీ అధికారీ అయిన ట్రాట్స్కీ సైబీరియాకు బహిష్కరించబడినప్పటినుండీ వలసదారుల సమూహాలలో లెనిన్ సొంతమనిషిగా చూడబడ్డాడు. 1903 మహాసభలో పార్టీ విషయంలో లెనిన్ కు వ్యతిరేకంగా ప్రణాళికాబద్ధంగా పోరాటం ప్రారంభించాడు. ఉదాహరణకు పార్టీ మహాసభ యొక్క స్వాయత్తతను(సార్వభౌమత్వాన్ని) ట్రాట్స్కీ వ్యతిరేకించాడు: 'మహాసభ ఒక జాబితా పుస్తకంవంటిదే, ఒక నియంత్రణాదికారి వంటిదే కానీ సృష్టికర్తకాదు' అని వాదించాడు. (1903, సైబీరియా ప్రతినిధిబృందం యొక్క నివేదిక). ఆసమయంలో కార్యక్రమపరమైన చిక్కుముడులు ఇంకా స్పష్టంగా వెల్లడికానప్పటికీ 1903 నాటి పార్టీ చీలిక ప్రాధమికమైనది, 'ప్రతి పార్టీ సభ్యుడూ పార్టీకి చెందిన ఏదో ఒక ప్రజాసంఘంలో తప్పనిసరిగా పనిచెయ్యాలనే' పార్టీ సభ్యత్వాన్ని గురించిన నిబంధనపై బోల్షివిక్కు అవగాహనను అతని(ట్రాట్స్కీ) తిరస్కరణ 'సైబీరియా ప్రతినిధుల నివేదికలో' ప్రతిబింబించింది. 'పార్టీకి వ్యక్తిగతంగా సహకరించిన ప్రతి వ్యక్తీ పార్టీ సభ్యుడే' అన్న మెన్షివిక్కు నిర్వచనానికి ఆయన అనుకూలంగా ఉన్నాడు –అనేక ప్రధాన రష్యా పట్టణాలలో పార్టీ కమిటీల పక్కనే పనిచేస్తున్న 'విశాల కార్మిక సంఘాల'ను అన్నిటినీ పార్టీ పేరుమీద పనిచెయ్యడానికి పార్టీ మహా సభ నిబంధనలకు లేదా నిర్ణయాలకు అవి కట్టుబడి ఉన్నాయా లేదా అనేదానితో సంబంధం లేకుండా అనుమతించాలని ఆయన కోరుకున్నాడు. ట్రాట్స్కీ యొక్క స్వేచ్ఛ బ్రూయేను ఉత్సాహరుస్తుంది, ఈ కాలమంతా పార్టీ (నిర్మాణ) సమస్యపై ట్రాటస్కీ చేసిందంతా తప్పని ప్రాసంగికంగా ప్రస్తావిస్తాడు, కానీ ట్రాట్స్కీ స్వంత తీర్పుతో (స్వయంగా చెప్పినదానితో) పోలిస్తే ఆయన (బ్రూయే) చెప్పిందంతా చాలా పేలవంగా ఉన్నది. ట్రాట్స్కీ ఇలా చెప్పాడు:

"ఇన్ని సంవత్సరాలుగా నన్ను బోల్షివిజం నుండి వేరు చేసిన లోతైన విభేదం, చాలా సందర్భాలలో వ్యక్తంచేసిన బోల్షివిజానికి తీవ్రమైన వ్యతిరేకత చాలా ప్రత్యక్షంగా మెన్షివిక్కుముఠాతో సంబంధం రూపంలో వ్యక్తమయ్యింది. విప్లవగమనం, కార్మిక ప్రజాబాహుల్యం తెచ్చే వత్తిడి ఈ రెండు ముఠాలనూ ఒకే మార్గం పట్టేలా చేస్తాయనే పూర్తిగా తప్పుడు దృక్పధంతో నేనున్నాను. అందుచేత చీలిక అన్నది విప్లవశక్తులకు అనవసరం అయిన అంతరాయం అని నేను పరిగణించాను.

కానీ విభజనలో బోల్షివిక్కుల క్రియాశీల పాత్రవలన సైద్ధాంతికంగానే కాకుండా నిర్మాణ పరంగా కూడా నిర్దాక్షిణ్యంగా (మెన్షివిక్కుల నుండి) విడగొట్టుకోవడం వలననే కార్మికవర్గ పార్టీ యొక్క విప్లవకర లక్షణాన్ని నిలుపుకోవటం అయ్యిందని లెనిన్ అభిప్రాయం (తదనంతర చరిత్ర అంతా ఈ విదానాలు సరైనవేనని నిరూపించింది) –

'నా రాజీవాదం బోల్షివిజంతో శత్రుపూరిత ఘర్షణ మార్గంలో అనేక మలుపులకు నన్ను నెట్టింది' –'మా విభేదాలు', ట్రాట్స్కీ (1924, నవంబరు).

"సోషల్ డెమోక్రసీ యొక్క సాంప్రదాయ మధ్యేవాద మరియు మితవాద విభాగం తమ స్వంత విధానాలకు వామపక్ష ముసుగు తొడగడానికి, లెనిన్ కు వ్యతిరేకంగా ఆయుధంగా ట్రాట్స్కీ పేరును, పాత్రికేయ ప్రజ్ఞను ఉపయోగించుకవడంలో చాలా సంతోషంతో ఉన్నారు. 'కనీసం 1912వరకూ కాట్స్కీతోనూ జర్మను సోషల్ డెమోక్రసీ యొక్క మధ్యేవాదులతోనూ ట్రాట్స్కీ సత్సంబంధాలను కలిగి ఉన్నాడు' అని బ్రూయే నివేదిస్తున్నాడు... ఈ కాలంలో లెనిన్ కు తీవ్రమైన ఆగ్రహాన్ని కలిగిస్తూ 'డై నెఉఎ జెఇట్' మరియు 'వోర్ వార్ట్స్' ('Die Neue Zeit' and 'Vorwarts' ) ల పేజీలను ట్రాట్స్కీ కొరకు తెరచింది కాట్స్కీనే, 1909 నుండి 1912వరకూ వియన్నా లోని సోషల్ డెమోక్రటిక్ వలసదారుల (colony) పోటీ లేని నాయకునిగా వేగంగా ఎదిగిన విషయాన్ని గుర్తుచేస్తూ వియన్నా లోని ఆస్ట్రో-మార్క్సిస్టులతో ట్రాట్స్కీకి గల సన్నిహిత సంబంధాలను కూడా బ్రూయే వివరించాడు. అదేసమయంలో అనుమానం ఏమీ లేదు ఆమె యొక్క శత్రువులైన జర్మను సోషల్ డెమోక్రాట్లలోని మితవాద శక్తులతో అతనికి (ట్రాట్స్కీకి)ఉన్న సంబంధాల కారణంగా, ట్రాట్స్కీని 'క్రమబద్ధమైన అనుమానంతో', 'సందేహాస్పద వ్యక్తిగా' రోజా లగ్జెంబర్గ్ చూసిన విషయాన్ని ఆయన (బ్రూయే) చాలా వేగంగా దాటవేస్తాడు.

"ఈ సంవత్సరాలలో ట్రాట్స్కీపట్ల బ్రూయే వైఖరికి ఉదాహరణగా అపఖ్యాతి పాలైన (ఆగస్ట్ బ్లాక్) ఆగస్టు కూటమి పట్ల అతని వైఖరిని చెప్పవచ్చు. ట్రాట్స్కీ సంపాదకత్వం లోని ప్రావదా బోల్షివిక్కులకూ మెన్షివిక్కులకూ మధ్య సయోధ్య కుదర్చడానికి ప్రయత్నించింది – బోల్షివిక్కు పత్రికలంతగా రాజకీయదృక్పథం లేనందుకు (వివ్వాదాస్పద రాజకీయం చెయ్యనందుకు) వియన్నా ప్రావదాపై కమ్యూనిస్టు వ్యతిరేకతే వృత్తి అయిన లియోనార్డ్ శ్చాపిరో (Leonard Schapiro) యొక్క పొగడ్తను అమోదపూర్వకంగా బ్రూయే ఉదాహరిస్తున్నాడు. 1910లో ఇరు వర్గాల మధ్య కుదిరిన ఒప్పందంతో వియన్నా ప్రావదాకు (లెనిన్ కు సన్నిహితుడూ, ట్రాట్స్కీకి బావమరిదీ అయిన ) కామినేవ్ బోల్షివిక్కుల నిధుల నిర్వహణ అధికారిగా బోల్షివిక్కుల ఆర్థిక మద్దతు దొరికింది.మెన్షివిక్కులు మితవాడులను తొలగించాలనీ బోల్షివిక్కులు అతివాడులను తొలగించాలనీ ఒప్పందం నిర్దేశించింది. బోల్షివిక్కులు ఒప్పందాన్ని గౌరవించగా మెన్షివిక్కులు అలా చెయ్యలేదు.ఆ తరువాత చోటుచేసుకొన్న రాజకీయ వివాదంలో ట్రాట్స్కీ మెన్షివిక్కులపక్షం వహించి కమినేవ్ ను వదిలించుకొన్నాడు.

ట్రాట్స్కీ వ్యాసం వివాదాల వివరాలు తెలవని రష్యాలోని మిలిటెంట్లను ధ్యేయంగా చేసుకొన్నది, బోల్షివిక్కులను 'వలసవచ్చిన కుట్ర ముఠా'గా ఖండించాడు. లెనిన్ నుండి మాత్రమే కాక ప్లేకనోవ్, రోజా లగ్జంబర్గ్ నుండి కూడా ఆగ్రహాన్ని, ప్రత్యుత్తరాలనూ రెచ్చగొట్టిన బోల్షివిక్కులపై దాడిచేస్తూ ట్రాట్స్కీ వ్రాసిన అనేక వ్యాసాలను కాటస్కీ వినయంగా స్వీకరించి ప్రచురించాడు. బోల్షివిక్కుల ప్రాగ్ మహాసభ పార్టీ మొత్తానికీ తానె ప్రతినిధిని అని ప్రకటించినప్పుడు ఆగస్టులో ట్రాట్స్కీ వియన్నాలో ప్రత్యర్థుల మహాసభను నిర్వహించాడు.

"ట్రాట్స్కీ దృష్టిలో (ఈ మహాసభ) సాధారణ ఐక్యతకోసం, పార్టీ పునరైక్యత కోసం. వాస్తవంలో, బోల్షివిక్కులు దానిని తిరస్కరించడంతో అందులో పాల్గొన్నవారిని దానివ్యతిరేకుల కూటమి సభ్యుల స్థాయికి కుదించివేసింది, దానికి 'ఆగస్టు కూటమి (ఆగస్ట్ బ్లాక్)అని వారు నామకరణం చేశారు. పోలిష్ సోషల్ డెమోక్రాట్లు మరియు ప్లేకనోవ్ కూడా హాజరుకారాదని నిర్ణయించుకున్నారు... ముఠాల రంగంపైకి ట్రాట్స్కీ తిరిగిరావడం నిజానికి ముఖ్యంగా దురదృష్టకరమైనది అని నిరూపించబడింది. అతని ఉద్దేశ్యాలనుండి స్వతంత్రంగా, ఆతను తీసుకొన్న జాగ్రత్తలు ఏమున్నా ప్రాగ్ మహాసభ తరువాత అతని తీసుకొన్న (సైద్ధాంతిక) స్థితి, ఆగస్టు కూటమి ఏర్పాటులో అతని పాత్ర ఆయనను బోల్షివిక్కులకు వ్యతిరేక సాధారణ కూటమికి ఆత్మగా మరియు పరిసమాప్తవాదులకు (లిక్విడేటర్లకు)పరోక్ష మద్దతుదారుగా కనుపించేటట్లు చేసింది." – బ్రూయే పేజీలు 139-140.

"ఆగస్టు కూటమిలో ట్రాట్స్కీ పాత్రపై సఫలమైన బ్రూయేవివరణ ప్రతిదీ తప్పు మరియు తప్పుత్రోవపట్టించేది. చాలా సున్నితమైన పదాలలో 'సాధారణ ఐక్యతకోసం' అని బ్రూయే ఎంత చెప్పినా బోల్షివిక్కులను 'వలసదారుల ముఠా'అని ట్రాట్స్కీ యొక్క ఖండన నుండి అది లెనిన్ పై దాడికి వాడిన వివాదాస్పద బడితే అని అతతనికి స్పష్టమే. బోల్షివిక్కు వ్యతిరేక కూటమికి ఆత్మగా కనిపించడమే కాదు నిజానికి అతనే ఆత్మ, అందులో ఆయన అత్యంత వామపక్షంవాడు, బోల్షివిక్కులవెలుపల ఎంతో గౌరవనీయుడు. అతనేమి చేసినా ట్రాట్స్కీ చర్యలను తప్పుగా అర్థం చేసుకోలేదు, నిజానికి 1903 నుండి 1915 వరకూ మొత్తం కాలంలో బోల్షివిక్కుక్కులకు వ్యతిరేకంగా అతను నిర్వహించిన పాత్ర యొక్క ఖచ్చితమైన ప్రతిబింబమే అది."

మొదటి ప్రపంచయుద్ధం బద్ధలవడం, సామ్రాజ్యవాద అంతర్యుద్ధంలో తమ స్వంత (జాతీయ) ప్రభుత్వాలను చాలామంది వాటి నాయకులు సమర్థించడం రెండవ అంతర్జాతీయ సంస్థకు చెందిన పార్టీల నమ్మకద్రోహంతో ప్రపంచ సోషలిస్టు

ఉద్యమంలోని వివాదంలో బలవంతపు పునర్వ్యవస్థీకరణలకు, పునర్విభాజనలకు అనుకూలంగా పరిస్థితులు మారాయి. లెనిన్, ట్రాట్స్కీ ఇరువురూ సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా పోరాడారు. 1915 సెప్టెంబరులో (Zimmerwald Switzerland) స్విట్జర్లాండ్ లోని జిమ్మేర్వాల్ లో జరిగిన యుద్ధ వ్యతిరేక సోషలిస్టుల సమావేశానికి ఇరువురూ హాజరయ్యారు." (పేజీలు 33- 34).

అలా దాటవేయడంలో చివరి వాక్యం అనైతికతనుండి కానీ లేదా సాధారణ అజ్ఞానం వలన కానీ పుడుతుంది. సామ్రాజ్యవాద యుద్ధంలో తమ స్వంత ప్రభుత్వ ఓటమికి పనిచెయ్యాలని బోల్షివిక్కులు నినాదం ఇవ్వగా, దురభిమానపూర్వకమైన తన ఓటమీ కాదు విజయమూ కాదు అనే డిమాండుతో ట్రాట్స్కీ నినాదం ఇచ్చిన విషయం, ఈ విషయం గురించి కనీస అవగాహన ఉన్న అందరికీ తెలుసి ఉన్నందున చాలామటుకు మొదటిదే (అనైతికతనుండి అన్నదే)సరైనది. ఇంకా, ఈ కాలంలో ట్రాట్స్కీ కాటస్కీవాడిగా ఉండి లెనిన్ యొక్క బోల్షివిక్కుల నాయకత్వం లోని వామపక్ష జిమ్మేర్ వాల్ (Zimmerwald)తో పోరాడిన దానికి నిదర్శనంగా మనం పైన లెనిన్ నుండి ఉదాహరణలను ఇచ్చాము. కనీ ఇక్కడ దానిని గురించి మనకు పట్టింపులేదు. అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు (ICL) ఇలా కొనసాగించింది:

"జిమ్మేర్ వాల్ (Zimmerwald) తరువాత లెనిన్ ట్రాట్స్కీల మధ్య 'నిజమైన విభేదాలు' ఉన్నప్పటికీ 'ఎంతో కాలం క్రితమే కాలం చెల్లిన 1903 చీలిక ద్వారా కేవలం (Sic) వేరుపడిన ఇద్దరు వ్యక్తులమధ్య క్రమంగా సామరశ్యానికి సహేతుకమైన అవకాసం ఉన్నది' - అని బ్రూయే వాదిస్తాడు. బ్రూయే దాటావేస్తున్నది ఏమిటంటే లెనిన్ ఎప్పుడూ 1903 చీలికను తెరస్కరించలేదు – అందుకు బదులుగా దానినుండి పూర్తిగా రూపొందించబడిన అగ్రగామి దళ పార్టీ నిర్వహణకు సంస్కరణవాద, మధ్యేవాద ధోరణులల నుండి వేరుపడిన విప్లవకర కార్యకర్తల అవసరం గురించిన సైద్ధాంతిక స్థితిని సాధారణీకరించాడు. 1917లో ఈ ప్రశ్నపై చివరకు ట్రాట్స్కీ లెనిన్ వైపుకు గెలుచుకోబడ్డాడు.

"ట్రాట్స్కీని సాధారణ వ్యక్తిగా (నటునిగా) ఒక స్వేచ్ఛా జీవిగా, 'ప్రజా నాయకునిగా' తీరికలేని వ్యక్తిగా, పార్టీ మనిషిగా ఉండటానికి రష్యా విప్లవానికి పూర్వమూ ఆ తరువాతా అపూర్వమైన ప్రసంగాలు చేసినవానిగా లేదా (కారిడార్లలో) నడవాలలో జరుగుతున్న ముఠాతగవులను గురించి తనకు తానూ రేలుసుకోవడానికి సమయం వెచ్చించేవానిగా బ్రూయే తరచుగా చెప్పడంలో ఫ్రెంచి రాజకీయ సాంప్రదాయాల అరాచకత్వం మరియు ఉద్వేగ భరితమైన చెత్త అంశంఎదో ఉంది. 1917కి ముందు ట్రాట్స్కీ అరాచకవాది – తప్పు వైపున. కానీ అతని రాజీవాద కార్యక్రమం పార్టీలోపల నాయకత్వాన్ని

గెలుచుకోగాలిగిన గట్టి ముఠాను లేదా రాజ్యాధికారాన్ని చేపట్టగల పార్టీని గానీ ఎప్పుడూ నిర్మించలేదు." (పేజీ 34).

అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు (ICL)కు చెందినా ట్రాట్స్కీవాదులారా బాగా చెప్పారు! ibisపై చేసే ఏ వ్యాఖ్య అయినా నిరుపయోగకరం అవుతుత్న్దని మేము భావిస్తున్నాము!

ఏమైనప్పటికీ ఇదంతా కూడా 'లెనిన్ మరణానంతరం ప్రామాణికమైన బోల్షివిక్కు కార్యక్రమాన్ని స్టాలిన్ యొక్క దోపిడీదారుల నుండి ముందుకు తీసుకువెళ్ళడానికి' ట్రాట్స్కీ ఏ తగినవాడని సిగ్గులేకుండా నొక్కిచేప్పడం నుండి అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు (ICL)యొక్క ట్రాట్స్కీవాదులను నిరోధించలేదు. ఒక దశాబ్దం పాటు లెనినిజం లోని ప్రతి అంశానికీ వ్యతిరేకంగా చావో బ్రతుకో అనే విధంగా పోరాటం నడిపిన మెన్షివిక్కు పరిసమాప్తవాది (లిక్విడేటర్) అయిన ట్రాట్స్కీ, రెండున్నర దశాబ్దాల పాటు నమ్మకంగా మద్ధతు యిచ్చిన, నిజంగా బోల్షివిక్కు కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్న స్టాలిన్ వంటి వ్యక్తికన్నా ప్రామాణికమైన బోల్షివిక్కు కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్ళడానికి బాగా తగిన వ్యక్తి అనడం నిజంగా చాలా విచిత్రమైన తర్కం.

అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు (ICL) ఆ తర్కాన్ని ఎలా ముందుకుతెచ్చిందో ఇక్కడ ఇస్తున్నాము:

"వామపక్ష మెన్షివిక్ ట్రాట్స్కీ పై అతని అభిమానించే క్రమంలో, 1903లో గట్టి పార్టీ మనిషిగా లెనిన్ వైపుకు ట్రాట్స్కీ వచ్చి ఉంటే బోల్షివిక్కు నమ్మినబంట్ల మధ్య ట్రాట్స్కీ పొందగలిగిన మరియు నిలుపుకోగలిగిన సంభావిత అధికారాన్ని – ప్రామాణికమైన బోల్షివిక్కు కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్ళడానికి ఆ తరువాతి కాలంలో ఆయన (ట్రాట్స్కీ) స్టాలిన్ యొక్క దోపిడీదారులతో పోరాడుతున్నప్పుడు, అతనికి బాగా పనికివచ్చే ఒక అధికారంగా బ్రూయే ఎప్పుడూ పరిగణించలేదు." (ibid. పేజీ. 35).

పందులు ఎగరవచ్చు! అన్నది అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు (ICL) యొక్క పై ప్రకటనకు సరిపోతుంది. అర్ధం లేని పునరుక్తి తప్ప అది మరేదన్నా అయితే అంటే 1903 -17 ల మధ్య లెనినిజానికి ట్రాట్స్కీ గట్టి మద్ధతుదారుడు అయిఉంటే, లెనిన్ మరణానంతరం ప్రామాణిక బోల్షివిక్కు కార్యక్రమాన్ని కొనసాగించడానికి ఆయన బాగా సరిపోయేవాడు. ఏమైనప్పటికీ అసలు సమస్య ఏమిటంటే ఈ సుదీర్ఘకాలంలోనే కాదు, ఆ తరువాతి కాలంలో కూడా లెనినిజానికి గట్టి మద్ధతుదారుడు కాదు. ప్రామాణిక బోల్షివిక్కు కార్యక్రమాన్ని కొనసాగించడానికి, దోపిడీ దారుడు అయ్యే తెలివైన ట్రాట్స్కీకి వ్యతిరేకంగా, లెనినిజానికి ఏకైక గట్టిమద్ధతుదారుడైన స్టాలిన్ ను సరిగ్గానే ఎంపికచేశారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు (ICL) యొక్క ఉన్మాదానికి ఒక పద్ధతి ఉంది. ఆకస్మికంగా వెలుగును చూశాడనీ, 1917 తరువాత అందరికన్నా మెరుగైన బోల్షివిక్కు అయ్యాడని అది దావాచేస్తున్న ట్రాట్స్కీని అభ్యంతరకరమైన విషయాలను తొలగించిన పాఠాన్ని మోసపూరితంగా పాఠకులకు అందించడానికి ట్రాట్స్కీ యొక్క 1917పూర్వపు మెన్షివిజాన్ని అంగీకరించారు.

'బ్రూయే... 1917కి పూర్వం ట్రాట్స్కీ యొక్క రాజీవదానాన్ని అంగీకరించాడు మరియు బోల్షివిక్కు ట్రాట్స్కీ కన్నా లెనినిజం వ్యతిరేకి ట్రాట్స్కీని ఎక్కువ ఇష్టపడ్డాడు' 'అన్నది వాస్తవం' అని ICI వ్రాసింది.

ట్రాట్స్కీ ఇజానికి విశ్వసనీయత చెందడానికి విఫలయత్నం చేసిన బ్రూయేలాగా కాకుండా, ట్రాట్స్కీ భుజంపై లెనిన్ యొక్క స్థిరమైన మద్ధతుదారుడు అనే ముద్రను అత్యుత్సాహంతో వేయడానికి 1917కి పూర్వం ట్రాట్స్కీ యొక్క మెన్షివిజాన్ని, లెనినిజంపట్ల వ్యతిరేకతను ICL స్పష్టంగా అంగీకరిస్తుంది. ఈ గారడీ పనిచేయదు, ఏమైనప్పటికీ తన లెనినిస్టు వ్యతిరేక వాణిజ్యంలోని నిల్వలను (stock-in-trade)అల్మారాలో దాచిన అక్టోబర్ లోని కొద్ది కాలం మినహా తన లెనినిజం వ్యతిరేకతను, తన బోల్షివిజం వ్యతిరేకతను మంచికారణం కోసం చేస్తున్నాననే ఉత్సాహంతో ఆచరించడం ట్రాట్స్కీ కొనసాగించాడు. ICI ద్వారా న్యాయబద్ధంగా దావాచేయబడినట్లు (క్లెయిం చేయబడినట్లు) లెనినిజం వ్యతిరేక సోవియట్ మేధావుల మెప్పు పొందడానికి లెనిన్ పై తుపాకి గురిపెట్టింది, బ్రూయే ఒక్కడే కాదు (ఈ మాటలను 1990-91 శీతాకాలంలో వ్రాశారు), 1917 కి పూర్వపు ట్రాట్స్కీయిజాన్ని ఖండించడం ద్వారానే అయినప్పటికీ, లెనినిజానికి బదులు ట్రాట్స్కీయిజాన్ని ప్రత్యామ్నాయంగా చేసేందుకు ప్రయత్నిస్తున్న ఇతర ట్రాట్స్కీయిస్టులందరితో ఉమ్మడిగా ICI యొక్క ట్రాట్స్కీయిస్టులు కూడా కలిసి చేస్తున్నారు అన్నది వాస్తవం. ఏ కుయుక్తులు, ఏ గారడీలు, ఏ విధమైన కళాత్మకంగా తప్పించుకొనే ప్రయత్నం, ఏ మోసం –లేనినిజాన్ని పొగిడినట్లు చేసే నాటకం ఏదీ కూడా ఈ వాస్తవాన్నుండి దృష్టిని మళ్లించలేదు.

## 3. బోల్షెవిక్ నాయకత్వంపై అపనమ్మకం.

“లేనినిజాన్ని అనుసరిస్తున్న నాయకల లేదా పార్టీ కేంద్ర సంస్థల పరువుతీయడంలో ట్రాట్స్కీయిజంతో పోల్చతగిన పార్టీలోని ఒక్క ధోరణి గురించికూడా నాకు తెలవదు” (సంకలిత రచనలు సంపుటి 6, పేజీ366) అని స్టాలిన్ సరిగ్గా చెప్పినట్లు

వారి పరువు తీస్తున్నందుకు, కించపరుస్తున్నందుకు బోల్షివిక్కు నాయకుల అపనమ్మకానికి నిలువుటద్దం ట్రాట్స్కీ.

ఇప్పటికే ఉదాహరించిన చకేఇడ్జ్ కి ట్రాట్స్కీ వ్రాసిన లేఖలో "రష్యా కార్మికవర్గం లోని వెనుకబాటుతనాన్నీ దోచుకొనే నిష్ణాతుడైన దోపిడీదారుడు లెనిన్" అని వర్ణించాడు.

లెనినిజం గురించి అటువంటి దుర్మార్గపు అభిప్రాయాలను ట్రాట్స్కీ వ్యక్తం చేయగాలిగినప్పుడు, లెనిన్ మరణానంతరం లెనిన్ యొక్క నమ్మకస్తుడైన అనుయాయుడు (విద్యార్థి) స్టాలిన్ పై అంతకన్నా మరింత నీచమైన దుర్భాషలు చేయడంలో ఆశ్చర్యం ఏమీలేదు.

బోల్షివిక్కు శ్రేణులలో ట్రాట్స్కీ ఎక్కడ యిముడుతాడు?

తప్పుపట్టలేని బోల్షివిక్కు వ్యతిరేక, లెనినిస్టు వ్యతిరేక రికార్డు గల ట్రాట్స్కీ అక్టోబర్ విప్లవ సమయంలో బోల్షివిక్కు శ్రేణులలో తాను ఇమిడిపోవడం ఎలా సాధ్యమయ్యింది? 1924 నవంబరు 19న చేసిన ప్రసంగంలో ఈ ప్రశ్నను స్టాలిన్ అడిగి ఈ ప్రశ్నకు జవాబు ఇలా చెప్పాడు:

ఇంతటి అసహ్యాకరమైన అమ్మకపు సరకును తన వీపుపై మోసుకు వెళుతున్న ట్రాట్స్కీ అక్టోబరు ఉద్యమ సందర్భంగా బోల్షివిక్కుల శ్రేణులలో స్థానం పొందడం ఎలా జరిగింది? ఆ సమయంలో ట్రాట్స్కీ అమ్మకపు సరకును విడిచిపెట్టినందున అది జరిగింది (నిజంగా విడిచిపెట్టాడా?); అతడు దానిని అల్మారాలో దాచాడు. ఆతను ఆ పని చెయ్యకపోతే అతనితో నిజమైన సహకారం అసాధ్యం అయి ఉండేది. ఆగస్టు కూటమి సిద్ధాంతం, అంటే మెన్షివిక్కులతో ఐక్యత అనే సిద్ధాంతం విప్లవంచే అప్పటికే చిన్నాభిన్నం చెయ్యబడింది. బోల్షివిక్కులకూ మెన్షివిక్కులకూ మధ్య సాయుధ పోరాటం ఉధృతంగా సాగుతున్నప్పుడు ఐక్యత గురించి మాట్లాడడం ఎలా సాధ్యం అవుతుంది? ఈ సిద్ధాంతం నిరుపయోగాకరమైనది అని అంగీకరించడం తప్ప వేరొక మార్గం ట్రాట్స్కీకి లేదు.

"ఫిబ్రవరి విప్లవం జరిగిననాడు కూడా తక్షణమే అధికారాన్ని చేజిక్కించుకోవాలని ఏ ఒక్క బోల్షివిక్కు కూడా యోచించనందున, లెనిన్ చెప్పినట్లు 'అధికారాన్ని చేజిక్కించుకోవడంలో ఆటలాడడానికి' బోల్షివిక్కులు తనని అనుమతించరని తెలిసిన ట్రాట్స్కీ సహాయం చేయలేక పోయినందున శాశ్వత విప్లవ సిద్ధాంత విషయంలో కూడా అదే దుస్సాహసం జరిగింది. సోవియట్లలో ప్రభావానికై పోరాడడం, రైతాంగాన్ని తమవైపు గెలుచుకోనేందుకు పోరాడడం అన్న బోల్షివిక్కు

విధానాన్ని గుర్తించడం తప్ప వేరొక మార్గం ట్రాట్స్కీకి లేదు. ట్రాట్స్కీయిజం యొక్క మూడవ నిర్దిష్ట లక్షణానికి సంబంధించి (బోల్షివిక్కు నాయకుల అపనమ్మకం వలన), మొదటి రెండు లక్షణాల యొక్క స్పష్టమైన వైఫల్యంనేపధ్యంలో అది సహజంగానే విశ్రాంతి తీసుకోవలసివచ్చింది."

"ప్రాముఖ్యత కలిగిన ఏ సమూహమూ (గ్రూపు) ఆయనకు లేని విషయాన్ని, సైన్యం ఏదీ లేకుండా వంటరిగా రాజకీయవాదిగా బోల్శివిక్కులవద్దకు వచ్చిన విషయాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ పరిస్థితులలో తన అమ్మకపు సరకును అలమారాలో దాచి బోల్షివిక్కులను అనుసరించడం తప్ప ట్రాట్స్కీ ఏమైనా చెయ్యగలడా?అయితే అతనేమీ చేయలేడు."

"దీనినుండి తీసుకోవలసిన గుణపాఠం ఏమిటి? ఒకే ఒక్కటి: ట్రాట్స్కీ తన పాత అమ్మకపు సరకును పూర్తిగా వదలివేసినప్పుడే, లెనినిజాన్ని పూర్తిగా ఆమోదించినప్పుడే లెనినిస్టులకూ, ట్రాట్స్కీకి మధ్య దీర్ఘకాల సహకారం సాధ్యం-అని. అక్టోబరు గుణపాఠాలను ట్రాట్స్కీ వ్రాశాడు, కానీ, నేను ఇప్పుడే ప్రస్తావించిన, ట్రాటస్కీయిజానికి ఏది ప్రధాన ప్రాముఖ్యత గల అంశమో దానిని మర్చిపోయాడు... ఆ అక్టోబరు గుణపాఠాన్ని కూడా ట్రాట్స్కీయిజం నేర్చుకోవాలి." (సంకలిత రచనలు, సంపుటి 6, పేజీలు 366-367).

ఏమైనప్పటికీ ట్రాట్స్కీయిజం ఈ గుణపాఠాన్ని తీసుకోవడంలో విఫలం అయ్యింది, అక్టోబరు విప్లవం సందర్భంగాస అలమారాలో దాచిన దాని అమ్మకపు సరకును ప్రత్యేకించి లెనిన్ మరణానంతరం, బోల్షివిక్కు పార్టీ సూత్రాలకు హాని కలిగిస్తూ, లెనిన్ ను కించపరుస్తూ అవమానిస్తూ (లెనిన్ ను స్తుతించడం, ఔన్నత్యాన్ని ఎత్తిచూపడం అన్న ముసుగులోనే అయినా) ఎక్కుపెట్టిన ట్రాట్స్కీయిస్టు సాహిత్య ప్రకటనలను, మూడు రష్యా విప్లవాల అంటే 1905, మరియు 1917 ఫిబ్రవరి అక్టోబరు విప్లవాల అనుభవం ద్వారా తుత్తు తునియలైన, బాగా అపఖ్యాతికి గురైన శాశ్వత విప్లవసిద్ధాంతం యొక్క ఖచ్చితత్వాన్ని నొక్కి చెబుతూ, పట్టపగలు వెలుగులోకి ఈడ్చుకొనివచ్చింది.

1917లో పెట్రోగ్రాడ్ చేరుకోగానే బోల్శివిక్కులకూ మెన్షివిక్కులకూ మధ్య ఊగిసలాడే ఒక సమూహం అయిన మెఝ్రయోన్సీ కి (అంతర్-ప్రాంతీయ) అనుబంధం అయ్యాడు. 1917 ఆగస్టులో బోల్షివిక్కులతో తమకు ఎలాంటివిభేదాలూ లేవని ప్రకటించి మెఝ్రయోన్సీ రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ పార్టీ (బోల్షివిక్కు)లో చేరింది. వారితో పాటు ట్రాట్స్కీ బోల్షివిక్కులలో చేరాడు. బోల్షివిక్కు పార్టీలో చేరిన తరువాత చాలామంది

మెన్షెవిక్కులు వారు అవకాశవాదంతో తెగతెంపులు చేసుకొన్నారు. కానీ ట్రాట్స్కీకీ మరియు కొంతమంది అతని అనుయాయులకూ బోల్షివిక్కు పార్టీలో చేరడం ఒక కుతంత్రం మాత్రమే అని తదుపరి పరిణామాలు బహిర్గతం చేశాయి. తమ హానికరమైన , విప్లవప్రతీఘాత భావనలను ప్రతిపాదించడం, క్రమశిక్షణను ఉల్లంఘించడం, పార్టీ యొక్క సైద్ధాంతిక, నిర్మాణ ఐక్యత పునాదిని నాశనం చెయ్యడం వారు(ట్రాట్స్కీ వాదులు) కొనసాగించారు.

దాని పాత దుష్ట అమ్మకపు నిల్వలను విడిచిపెట్టడం కాకుండా అందుకు భిన్నంగా దానిని పట్టపగలు వెలుగులోకి లాక్కొని వచ్చింది. దాని అంతర్గత సారం మొత్తం కారణంగా కార్మికవర్గ నియంతృత్వాన్ని(1920లలో మరియు 1930లలో) విచ్ఛిన్నం చెయ్యడానికి ప్రయత్నిస్తున్న USSRలోని కార్మిక వర్గేతర శక్తులకు మాత్రమే కాదు శక్తివంతమైన అక్టోబర్ విప్లవం ద్వారా అధికారంలోకివచ్చిన కార్మికవర్గ పాలనను వేలాది మార్గాలలో కూలదోయడాన్ని కోరుకుంటున్న సామ్రాజ్యవాద బూర్జువాలకు కూడా కేంద్రంగా, సంఘటితపరచే కేంద్రంగా (rallying point) అయ్యింది. రష్యా విప్లవం యొక్క అభివృద్ధి మరియు USSRలో కార్మికవర్గ నియంతృత్వం ఉనికి యొక్క ప్రతి కీలక దశలోనూ సైద్ధాంతిక, నిర్మాణ పరమైన విషయాలన్నిటిలోనూ తన విప్లవప్రతీఘాత, బోల్షివిక్కు వ్యతిరేక పాత్రను 'విప్లవాత్మక' వాక్చాతుర్యం యొక్క మందపాటి పొరలమధ్య దానిని కప్పిఉంచడం ద్వారా నిర్వహించడం ట్రాట్స్కీయిజం కొనసాగించింది.

## బ్రెస్ట్-లిటోవస్క్

సంకల్పం పోరాడే శక్తి-సామర్థ్యం ఉన్న ఏ సైన్యమూ లేని యువ సోవియట్ రిపబ్లిక్, జర్మను సామ్రాజ్యవాదంతో బ్రెస్ట్-లిటోవస్క్ శాంతి ఒప్పందం చేసుకొని, తద్వారా అలసిపోయిన ప్రజలకు అవసరమైన విశ్రాంతిని లభించేటట్లు చేస్తూ దాని మనుగడ కొరకు 1918లో పోరాడింది. ఈ చర్చలలో కీలక సమయంలో సోవియట్ ప్రతినిది బృందానికి ఈ శాంతి చర్చలలో నాయకునిగా ట్రాట్స్కీ , పార్టీ కేంద్రకమిటీ సోవియట్ ప్రభుత్వం చేసిన సూచనలను ఉల్లఘించి యుద్ధం నుండి ఏకపక్షంగా సోవియట్ రిపబ్లిక్ యొక్క విరమణను, సోవియట్ సైన్యం యొక్క విరమణను ప్రకటించాడు,'నిజానికి యూరోపియన్ విప్లవం ద్వారా మాత్రమే రక్షిన్చాబడగలం' అనే ఆశ్చర్యకరమైన వాదన ఆధారంతో బ్రెస్ట్-లిటోవస్క్ ను వదలి వెళ్ళాడు. [RCP(B) యొక్క అసాధారణ 7వ మహాసభ].

యుద్ధవిరమణను ముగించడానికి, ప్రమాదకరమైన ఆక్రమణ జరపడానికి, చాలా అవమానకరమైన శాంతి ఒప్పందంపై సంతకంపెట్టేటట్లు సోవియట్ ప్రభుత్వాన్ని నిర్బంధించడానికి, పాత శాంతి ఒప్పందాన్ని ఆమోదించడానికి నిరాకరించిన వారిపై ఇందుకు నిన్దమోపడానికి అవసరమైన సాకును ఇది జర్మను కమాండ్ కు అందించింది. [1918 మార్చి 7 RCP(B) కేంద్రకమిటీ యొక్క అసాధరణ మహాసభకు లెనిన్ ఇచ్చిన తాజకీయ నివేదిక, సంకలిత రచనలు, సంపుటి .27].

సమయానికి యూరోపియన్ విప్లవం ప్రిపక్వానికి రాకపోవడం, ఆవిధంగా బోల్షివిక్కు విప్లవం తన సమస్యను స్వయంగా తానే పరిష్కరించుకొనే విధంగా వదిలివేసి, వారుకోరుకున్నట్లు కాకుండా వాస్తవాన్ని యధాతధంగా గుర్తించేటట్లు బోల్షివిక్కులను బలవంతపెట్టింది. ట్రాట్స్కీనీ పార్టీలోని అతని ఇష్టులనూ లెనిన్ ఈ దిగువ విధంగా హెచ్చరించాడు:

“మిమ్మల్ని మీరు సర్దుబాటు చేసుకోలేకపోతే, బురదలో మీపొట్టపై దోర్లడానికి మీరు సిద్ధపడకపోతే మీరు విప్లవకారులుకాదు, వాగుడుకాయలు మాత్రమే; మరియు నేను దీనిని ప్రతిపాదిస్తున్నది నేను దీనిని ఇష్టపాడడం వలన కాదు కానీ ప్రతిచోటా ఏకకాలంలో విప్లవం పరిపక్వం చెందేటట్లు చరిత్ర మనపై దయ చూపనందున మనకు వేరే మార్గం లేదు.”(ibid.)

ట్రాట్స్కీ యొక్క కుళ్ళిన శాశ్వత విప్లవ సిద్ధాంతం ప్రకారం ఏ విప్లవంవలన అయినా దానిని వెన్నంటి ప్రపంచ విప్లవం వస్తే తప్ప ఎటువంటి మంచీ ఎప్పుడూ జరగదు అనేది ముఖ్యలక్షణం అయిన దుస్సాహసానికి, పరాజయవాదానికి గాను ఆవిధంగా యువ సోవియట్ రష్యా భారీ మూల్యం చెల్లించింది.

## కార్మిక సంఘాల చర్చలు

1918-1920ల అంతర్యుద్ధం విజయవంతంగాముగియడంతో, లెనిన్ నాయకత్వంలో సోవియట్ రిపబ్లిక్ యుద్ధకాల కమ్యూనిజం (war communism) నుండి నూతన ఆర్థిక విధానానికి మళ్ళింది, ఆర్థిక పునరుజ్జీవనానికి మరియు పునరుజ్జీవనానికి –వ్యవసాయంలో పెరుగుదలద్వారా, కార్మికులనూ, కార్మిక సంఘాలనూ నిజమైన సోషలిస్టు నిర్మాణంలో ప్రణాలికాబద్ధ నిర్మాణం మరియు ఒప్పించడం ద్వారా ( బలవంతపెట్టడం కాదు) భాగస్వాములను చేయడం ద్వారా పరిశ్రమలను పునరుద్ధరించదానికి శ్రీకారం చుట్టింది. ట్రాట్స్కీ మరియు అతని

మద్దతుదారులు కార్మిక సంఘాల సమస్యపై చర్చను బలవంతంగా పార్టీపై రుద్దారు.(ఆసమయంలో పార్టీ భరించలేని స్థితిలో ఉన్న ఒక విలాసం మరియు ఆర్థిక నిర్మాణం నుండి, కరువుకు, ఆర్థిక స్థానభ్రంశానికి వ్యతిరేకంగా పోరాటం నుండి మళ్లింపు). సరిగ్గా స్టాలిన్ అతనిని పిలిచినట్లు (బ్యూరోక్రాట్ల) అధికార వర్గ పితామహుడైన ట్రాట్స్కీ, 'నిబంధనలను కఠినంగా మార్చాలని', కార్మిక సంఘాలకు 'వణుకుపుట్టించాలి' అని, తరువాతివాటిని (కార్మిక సంఘాలను) రాజ్య ఎజన్సీలుగా మార్చాలని, ఒప్పించడానికి బదులు బలవంతపెట్టాలని పట్టుపట్టాడు.

కార్మికసంఘాలపై పార్టీ చర్చ ఫలితంగా ట్రాట్స్కీ మరియు అతని మద్దతుదారులు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయారు. ట్రాట్స్కీ యొక్క పర్షియన్ సార్జెంట్ల ప్రతిపాదనను పార్టీ కేంద్రకమిటీ తిరస్కరించినప్పుడు, కేంద్రకమిటీతో పోరాడే ఉద్దేశంతో ట్రాట్స్కీ బయటకు వెళ్లి తన మద్దతుదారుల సమూహాన్ని ఒక దానిని సమీకరించాడు.దీంతో ట్రాట్స్కీ యొక్క ముఠాత్వం పట్ల, ప్రాతీ క్రమసిఖనాను గాలికి వదిలివేయడం పట్ల లెనిన్ అప్రమత్తం అయ్యాడు, ముఠాలు కట్టడాన్ని నిషేదిస్తూ, ఇప్పటికే ఉన్న ముఠాలను రద్దుచేస్తూ పార్టీ 10వ మహాసభ తీర్మానం చేసేటట్లు(1921, మార్చి) ఆయన (లెనిన్) చేశాడు. ఆ తీర్మానంలో ఇంకా 'ఈ నిర్ణయాన్ని అమలుజరపకపోతే శరతులేమీ లేకుండా పార్టీ నుండి బహిష్కరించాలి' అని చెప్పారు.

## పూర్తి స్థాయి ఫ్యాక్షనిజానికి తిరిగి వెళ్ళిన ట్రాట్స్కీ

ఏ అంశంపైన అయినా తాను కోరుకొన్న విధంగా జరగకపోతే పార్టీ లోపల ట్రాట్స్కీ తన ముఠాను ఏర్పాతుచేయ్యడానికి, అది పార్టీని విభజిస్తామనే బెదిరింపే అయినా కూడా, తొందరపడే వాడు కావున ఈ తీర్మానం ట్రాట్స్కీలో తీవ్రమైన ద్వేషాన్నీ, వ్యతిరేకతనూ రేకెత్తించింది.

1921లో లెనిన్ ఆరోగ్యం క్షీణించడం ప్రారంభం అయ్యింది. మెదడులోని ధమనులు గట్టిపడే వ్యాధి ఇప్పటికే రక్తప్రసరణను అడ్డుకొంతున్నది,దాని ప్రభావాన్ని చూపుతున్నది, ఫలితంగా తరగని శక్తి, నడిపే ఉత్సాహం గల ఈ మనిషి సులభంగా అలసిపోతున్నాడు, మాస్కోకు ఎంతో దూరంలోలేని గోర్కి గ్రామంలో వేసవికాలం అంతా గడిపాడు. 1922, మార్చి ఆఖరులో జరిగిన పార్టీ 11వ మహాసభ, కొత్తగా పార్టీ ప్రధానకార్యదర్శి పదవిని సృష్టించింది. ఆ మహాసభ ముగిసిన ఒక రోజు తరువాత

(అంటే 1922, ఏప్రియల్ 3న) లెనిన్ చొరవా, ప్రతిపాదనతో స్టాలిన్ ను ప్రధాన కార్యదర్శిగా నియమించారు. గోర్కీలో విశ్రాంతి తీసుకొంటున్న లెనిన్ 1922, మే 26న తీవ్రమైన పక్షవాతపు స్ట్రోకుకు గురయ్యాడు, ఇది ఆయన శరీరంలోని కుడి భాగం పాక్షికంగా పక్షవాతానికి గురై, మాటను కోల్పోవడం జరిగింది. అయన ఈ పోటూ నుండి చాలా త్వరగా కోలుకొని 1922 అక్టోబరు ప్రారంభంలో పనిలో నిమగ్నమయ్యాడు. 1922, డిసెంబరు 13 మరియు 16 తేదీలలో మరి రెండుమార్లు స్వల్పంగా పక్షవాతపు స్ట్రోకుకు గురైన తరువాత 1923 మార్చి 10వ తేదీన తీవ్రమైన పక్షవాతపు స్ట్రోకుకు గురయ్యాడు, అప్పటినుండి ఆయన కోలుకోనేలేదు, దాని తరువాత ఆయన రాజకీయాలలో పాలుపంచుకోలేదు.

లెనిన్ కు తాజాగా గుండెపోటూ వచ్చాక నాయకత్వంపై ఒక కన్ను వేసిన ట్రాట్స్కీ తన ముఠా కార్యకలాపాలను పెంచాడు, అదేసమయంలో నాయకత్వంపైన, దాని కేంద్ర సంస్థలపైన, మరియు దాని విధానాలపైన నీచమైన మరియు దుష్ప్రచారాన్ని తీవ్రం చేశాడు. 1923, అక్టోబరు 8న ఆయన కేంద్రకమిటీకి ఒక లేఖను పంపాడు, అందులో పార్టీనాయకత్వం దేశాన్ని నిర్దాక్షిణ్యంగా ఒక విపత్తువైపు నడుపుతున్నదని నొక్కిచేప్పాడు, దానిని నివారించడానికి పార్టీలో మరింత అంతరంగిక ప్రజాస్వామ్యం కావాలని ఆయన డిమాండు చేశాడు. ట్రాట్స్కీవాద పదజాలాన్ని తీసివేస్తే దాని అర్ధం ముఠాలను ఏర్పాటుచేయడానికి హక్కును కల్పించడమే. అందుకు అనుగుణంగా ట్రాట్స్కీ అనుయాయుల 46మంది సమూహం 46 మంది ప్రకటన అని అందరికీ తెలిసిన ఒక ప్రణాలికను విడుదల చేసింది. ట్రాట్స్కీ లేఖనూ, 46 మంది యొక్క ప్రకటననూ పార్టీ యొక్క పది అతిపెద్ద సంస్థల ప్రతినిధులతో 1923 అక్టోబరులో జరిగిన కేంద్రకమిటీ మరియు CCCల ఉమ్మడి ప్లేనరీ సమావేశం చర్చించి ఖండించింది.

ట్రాట్స్కీ తనలేఖతోపాటు (లేఖను అనుసరించి) పార్టీలో మరింత ప్రజాస్వామ్యాన్ని డిమాండు చెయ్యడంతోపాటు పాత బోల్శివిక్కులను –పార్టీ నాయకత్వాన్ని – దిగజారింది అని నిందిస్తూ ఒక కరపత్రాన్ని'నూతన పంధా' (New Course) పేరున ప్రచురించాడు, యువజనులను, ప్రత్యేకించి విద్యార్థులను, పార్టీకి వారే కొలబద్ధ అని ప్రకటించి పాతతరం బోల్షివిక్కులకు వ్యతిరేకంగా తిరగబడమని పిలుపిచ్చాడుడు.

'పాతతరం' దిగాజారదాన్ని గురించి మాట్లాడుతూ 'మేము. పాతతరం బోల్షివిక్కులం' అనే పరిభాషను వాడాడు, ఇది పూర్తిగా వ్యంగ్యంతో కూడిన ఈ దిగువ పరిశీలన చేసేవిధంగా స్టాలిన్ ను ప్రేరేపించింది:

“మొదటగా,అపార్థం చేసుకోవడానికి గల అవకాశాన్ని తొలగించాలి. స్పష్టంగా ఉన్న విధంగా... ట్రాట్స్కీ బోల్షివిక్క పాతకాపులలో తనను కూడా కలుపుకున్నాడు, ఆవిధంగా వారు నిజంగా దిగజారుడు మార్గాన్ని చేపట్టి ఉంటే పాతకాపులపైన చేసే ఆరోపణల భారాన్ని తన భుజాలపైన మోయడానికి తన సంసిద్ధతను చూపాడు. ఆయన స్వీయ త్యాగానికి సిద్ధపడడం ఒక గోప్పలక్షనమని తప్పక అంగీకరించాలి. కానీ స్పష్టమైన కారణాల రీత్యా బోల్షివిక్కు పాతకాపుల సూత్రబద్ధ కార్యకర్తల భాద్యతలను ఆయన భాద్యతవహించాలేనందునా, మోయకూడనందున ట్రాట్స్కీ నుండి నేను ట్రాట్స్కీని రక్షించాలి...”

బోల్షివిక్కు పాతకాపులు దిగజారడం యొక్క సంభావ్యతను ఆమోదిస్తూనే, ట్రాట్స్కీ యొక్క సుదీర్ఘ మెన్షివిక్కు గతాన్ని రహస్యంగా ఎక్కువగా సూచించడంతో పాటు స్టాలిన్ ఇంకా ఇలా చెప్పాడు:

“ఏది ఏమైనప్పటికీ పార్టీ లోని కొన్ని శ్రేణులలో, దిగాజారుడుకు పాల్పడే విధంగా చేయగల సామర్ధ్యం గల సామర్ధ్యం గలవారు మనపార్టీలోనే చాలామంది ఉన్నారు. అయిష్టంగా మనపార్టీలో చేరిన, తమ పాత అవకాశవాద అలవాట్లను ఒడులుకొని మెన్షివిక్కులలోని ఒక భాగం గురించి నామనస్సులో ఉంది. (సంకలిత రచనలు, సంపుటి.5 పేజీ 395).

“ప్రస్తుత ప్రతిపక్షం బోల్షివిజాన్ని సవరించడానికే కాదు, లెనినిజం నుండి స్పష్టమైన నిష్క్రమణకే కాదు, ప్రత్యక్షంగా పేటీ బూర్జువా వక్రగతి కూడా, ఏది ఏమైనా, కార్మికవర్గ పార్టీ తీసుకొన్న స్థితినీ, దాని విధానాన్నీ మార్చడానికి పేటీ బూర్జువాలు తీసుకువస్తున్న వత్తిడి ఇది అనడంలో సందేహం లేదు సందేహం ఏమీ లేదు అని ప్రకటించి” 1924, జనవరి 16-18 తేదీల మధ్య జరిగిన RCP(B) 13వ మహాసభ, ట్రాట్స్కీ మరియు అతని అనుయాయులను గట్టిగా ఖండించింది.

## లెనిన్ మరణం మరియు లెనినిజానికి ప్రత్యామ్నాయంగా ట్రాట్స్కీ యిజాన్ని ఉంచే ట్రాట్స్కీ ప్రయత్నం.

1924, జనవరి 21న ఉదయమే వచ్చిన ఆతరువాతి పక్షవాతపు స్ట్రోకుతో ఆ సాయంకాలం చనిపోయాడు. పార్టీలో తానూ కొత్తగా చేరినవాడే అయినా పాత, విశ్వసనీయులైన,పరీక్షించబడిన బోల్షివిక్కులకన్నా లెనిన్ స్థానాన్ని స్వీకరించడానికి హక్కుదారుడు తానె అని ట్రాట్స్కీ తనకుతానే

నమ్మాడు. కాబట్టి 1924 అక్టోబరులో ట్రాట్స్కి అక్టోబరు విప్లవ విజయాలకు కారణాలను వివరించడానికి ఉద్దేశించిన 'అక్టోబరు గుణపాఠాలు' అన్న పెరుగల తన సంకలిత రచనలకు పరిచయాన్ని వ్రాశాడు. విప్లవ విజయానికి ఒక విప్లవ పార్టీ ఆవశ్యకతను గురించి అందులో సాధారణ ఆనవాయితీ సూచనలు చేసిన ట్రాట్స్కి, బోల్షివిక్కు పార్టీ పాత్రను కిన్చాపరచడాన్ని, లెనిన్ ఆకస్మికంగా అంతకు ముందుగల తన ఆలోచనలను మార్చుకొని ట్రాట్స్కి యొక్క ఆలోచనలకూ మళ్ళాడని, ఆ కారణంగానే అక్టోబరు విప్లవం విజయవనం అయ్యిందని సూచిస్తూ విప్లవంలో తనపాత్రను గురించి గొప్పగా చెప్పుకోవడాన్ని కొనసాగించాడు. కార్మికవర్గ అగ్రగామిదలానికీ రైతాంగ జన బాహుళ్యానికీ మధ్య సత్రుపూరిత ఘర్షణ అనివార్యం అని వాదిస్తూ, అపఖ్యాతి పాలైన తన పాత శాశ్వతవిప్లవ సిద్ధాంతాన్ని అల్మైరా నుండి బయటకు తెచ్చాడు, అతని 'అక్టోబరు విప్లవ గుణపాఠాలు' చదివిన ఎవరైనా ట్రాట్స్కినే అక్టోబరువిప్లవసారధి అనే అవగాహనకు వస్తారు.

మరోకమాటలో చెప్పాలంటే, 14 సంవత్సరాల పాటు బోల్శివిజానికి, లెనినిజానికి వ్యతిరేకంగా పోరాడిన, లెనిన్ యొక్క బోల్షివిక్కులు కార్మికవర్గానికీ, విస్తృత జనబాహుళ్యాకీ అధకారాన్ని చేజిక్కించుకోవడంలో నాయకత్వం వహించగల కార్మికవర్గ విప్లవ పార్టీని నిర్మించడాన్ని వ్యతిరేకించడానికి, మెన్షివిక్కులతోనూ, పరిసమాప్తవాదులతోనూ (లిక్విడేటర్స్ తోనూ) చేతులుకలిపిన, లెనిన్ యొక్క కార్మికవర్గ విప్లవం అన్న సిద్ధాంతాన్ని తన శాశ్వతవిప్లవం అనే సిద్ధాంతంతో వ్యతిరేకిస్తూ తన జీవితం అంతా గడిపిన, (మొదటి ప్రపంచ యుద్ధంలో) సామ్రాజ్యవాద యుద్ధంలో తమ స్వంత ప్రభుత్వాన్నే కూల్చమని బోల్షివిక్కులు ఇచ్చిన పిలుపును, విజయమూ కాదు ఓటమీ కాదు అన్న తన ఉన్మాదపూరిత నినాదంతో వ్యతిర్కించిన మనిషి, ఈ అద్భుత కట్టుకథ ప్రకారం అరేబియన్ నైట్లకు తగిన, అత్యధికులు అక్టోబరు విప్లవాన్ని వ్యతిరేకించిన బోల్షివిక్కు పార్టీ యొక్క కేంద్రకమిటీకి చెందిన భయస్తులైన పనికిరాని నాయకులనుండి, విప్లవాన్ని రక్షించడానికి ఆకస్మాత్తుగా పీటర్స్ బర్గ్ లో రంగం మీదికి వచ్చాడు.

సత్యానికి మించినది ఏమీ ఉండదు. బోల్షివిక్కు పార్టీతో పెద్దగా సంబందాలులేని, 1917 అక్టోబరు 23 కేంద్రకమిటీ రహస్య సమావేశం గురించి ఏమీ తెలవని, సుఖనోవ్ వంటి ప్రజలు వ్యాప్తిచేసిన పుకార్ల సేకరణ ఆధారంగా వ్రాసిన 'ప్రపంచాన్ని కుదిపివేసిన ఆ పది రోజులు' పుస్తక రచయిత జాన్ రీడ్ నుండి అక్టోబర్ విప్లవంలో ట్రాటస్కీ యొక్క ప్రత్యేకపాత్ర పుట్టుకువచ్చింది. ఈ అద్భుత గాధలు ఆ తరువాత ప్రచారంలోకి వచ్చాయి, అక్టోబర్ ను గురించి సిర్కిన్ వ్రాసిన కరపత్రంతో సహా ట్రాట్స్కివాదులు వ్రాసిన అనేక

కరపత్రాలలో వీటి పునశ్చరణ జరిగింది. లెనిన్ మరణం తరువాత ఈ పుకార్లను తన సాహిత్య ప్రకటనలలో ట్రాట్స్కీ గట్టిగా సమర్ధించాడు.

అక్టోబరు విప్లవ చరిత్రను తిరగరాసేటందుకు, సోవియట్ యువతను అలాంటి పురాణాల ఆధారంగా పెంచేటందుకు ట్రాట్స్కీవాదులు క్రమబద్ధ ప్రయత్నాన్ని చేస్తున్నందున AUCCTU(3) యొక్క కమ్యూనిస్టు సమూహం(గ్రూపు) యొక్క కేంద్రకమిటీ ప్లీనరరీ సమావేశంలో చేసిన ప్రసంగంలో తన సహజ విధ్వంసక శైలిలో ఈ అరేబియన్ నైట్ల పురాణగాధలను గట్టివాస్తవాల ఉదాహరణలతో స్టాలిన్ ఖండించాడు. 1917, అక్టోబరు 23 కేంద్రకమిటీ సమావేశ మినిట్లను ఉదాహరిస్తూ తిరుగుబాటుపై తీర్మానానికి పదిమంది అనుకూలత ఇద్దరువ్యత తెలపగా మెజారిటీ ఆమోదించిందని నిరూపించాడు. అదే సమావేశం ఒక రాజకీయ పోలిట్ బ్యూరో అనిపిలవబడే రాజకీయ కేంద్రాన్ని తిరుగిబాతుకు దిశానిర్దేశం చేయడానికి ఎన్నుకున్నది, ఈ కేంద్రంలో లెనిన్, జోనోవీవ్, స్టాలిన్, కామెనేవ్, ట్రాట్స్కీ, సోకోలింకోవ్ మరియు బుబనోవ్ లు సభ్యుల. ఆవిధంగా తీర్మానంపై తిరుగుబాటును వ్యతిరేకిస్తూ ఓటు వేసిన జినోవీవ్, కమినేవ్ లు ఇరువురూ కూడా కేంద్రంలో చేర్చబడ్డారు. వీరిరువురికీ (జినోవీవ్, కమినేవ్) మరియు కేంద్రకమిటీల మధ్య 'రాష్యన్ విప్లవం యొక్క లక్షణం, విప్లవం యొక్క చోదకశక్తి, రైతాంగ పాత్ర, పార్టీ నాయకత్వం యొక్క సిద్ధాంతం, మరికొన్ని అంశాలలో ఆసమయంలో ఏకీభావం ఉన్నందున రాకీయ విభేదాలు ఉన్నప్పటికీ ఇది సాధ్యం అయ్యింది. (స్టాలిన్ సంకలిత రచనలు, సంపుటి 6. పేజీ 341). ఆవిధంగా తిరుగుబాటుపై నిర్ణయాన్ని కేంద్రకమిటీ, కేంద్రకమిటీ మాత్రమే చేసింది.అందుచేత తిరుగుబాటు దిశానిర్దేశం గట్టిగా కేంద్రకమిటీ చేతుల్లోనే ఉంది.

పుక్కిట పురాణం విషయానికి వస్తే ట్రాట్స్కీ ప్రత్యేక పాత్రపోషించాడు, అందులో ఆయన స్ఫూర్తి ప్రదాత, అక్టోబరు తిరుగుబాటుకు ఏకైక నాయకుడు – ఈ పుక్కిట పురాణాన్ని లెన్స్ట్ స్నేర్ వ్యాప్తి చేశాడు. స్టాలిన్ దానిని ఈ విధంగా వివరించాడు:

"అక్టోబరు తిరుగుబాటుకు ప్రేరణ ట్రాటస్కీది అనీ ఆయనే ఏకైక నాయకుడనీ ట్రాట్స్కీ వాదులు పుకార్లను తీవ్రంగా వ్యాప్తిచేస్తున్నారు. ట్రాట్స్కీ రచనల సంపాదకుడు అని పిలవబడుతున్న లెంస్నేర్ చేత ఈ పుకార్లు అసాధారణమైన అత్యుత్సాహంతో వాప్తిచేయబడుతున్నాయి. పార్టీని గురించీ, కేంద్రకమిటీ గురించీ ప్రస్తావించకుండా తప్పించుకొంటూ, పార్టీ యొక్క పెట్రోగ్రాడ్ కమిటీ గురించీ, అక్టోబరు తిరుగుబాటులో ఈ సంస్థ ప్రముఖ పాత్ర గురించీ ఏమీచెప్పకుండా ట్రాట్స్కీ స్వయంగా తానే అక్టోబరు తిరుగుబాటు యొక్క కీలక వ్యక్తిగా ముందుకు తీసుకువచ్చి, స్వచ్ఛందంగానో లేదా అసంకల్పితంగానో అక్టోబరు తిరుగుబాటులో ఆయన ప్రత్యేక పాత్రపోషించాడని

చెప్పబడుతున్న పుకార్లను వ్యాప్తిచేయడానికి సహాయపడుతున్నాడు, తిరుగుబాటులో ట్రాట్స్కీ పోషించిన ముఖ్యమైన పాత్రను తిరస్కరించడానికి నేను వ్యతిరేకం. కానీ ఏమైనప్పటికీ అక్టోబరు తిరుగుబాటులో ట్రాట్స్కీ ప్రత్యేకమైన పాత్ర ఏదీ పోషించలేదనీ, లేదా ఆయన అలా చేయలేకపోయాడని నేను తప్పక చెప్పాలి. పెట్రోగ్రాడ్ అధ్యక్షుడుగా ఉన్నందున ట్రాట్స్కీ తీసుకొన్న ప్రతి చర్యకూ దిశానిర్దేశం చేసిన సంబంధిత పార్టీ సంస్థల సంకల్పాన్ని ఆయన నెరవేర్చాడు. సంకుచిత ఆలోచనాదోరణిగల సుఖనోవ్ వంటివారికి ఇదంతా వింతగా అనిపించవచ్చు, కానీ వాతవాలు, అసలైన నిజాలు నేను చెప్పినదానిని సంపూర్ణంగా నిర్ధారిస్తాయి." (ibid. పేజీలు 341-342).

ఆతరువాత 1917, అక్టోబరు29న జరిగిన తరువాతి కేంద్రకమిటీ సమావేశం మినిట్స్ పరిసీలనకు వెళ్ళాడు. ఈ సమావేశానికి కేంద్రకమిటీ సభ్యులతోపాటు పెట్రోగ్రాడ్ కమిటీ ప్రతినిధులూ, సైనిక సంస్థల, ఫ్యాక్టరీ కమిటీల, కార్మికసంఘాల, రైల్వేల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సమావేశంలో తిరుగుబాటుకై లెనిన్ ప్రవేశపట్టిన తీర్మానానికి అనుకూలంగా 20మంది, వ్యతిరేకంగా ఇద్దరు ఓటు చేయగా ముగ్గురు ఓటువెయ్యకుండా గైరుహాజరు కాగా తీర్మానం ఆమోదం పండింది. ఈ సమావేశంలో కూడా తిరుగుబాటుకు సంస్థాగత నాయకత్వం అందించడం కొరకు ఒక ఆచరణాత్మక కేంద్రాన్ని ఎన్నుకొన్నారు. ఈ ఆచరణీయ కేంద్రానికి ఈ దిగువ ఐదుగురినీ ఎన్నుకొన్నారు: స్వెర్డ్లోవ్, స్టాలిన్, జెర్జిన్స్కీ, బుబనోవ్ మరియు యురిట్స్కీ. స్టాలిన్ చెప్పింది ఏమిటో చూద్దాం:

ఆచరణాత్మక కేంద్రం యొక్క విధులు: కేంద్రకమిటీ ఆదేశాలకు అనుగుణంగా తిరుగుబాటు యొక్క అన్ని ఆచరణాత్మక అంగాలకూ దిశానిర్దేశం చెయ్యడం. ఆవిధంగా, నీరు చూస్తున్నట్లు, ఈ కేంద్రకమిటీ సమావేశంలో ఏదో భీభత్సం జరిగింది, అంటే స్ఫూర్తిప్రదాత, ముఖ్య వ్యక్తి , తిరుగుబాటుకు ఏకైక నాయకుడు అయిన ట్రాట్స్కీకి సంబంధించి ఆయనను తిరుగుబాటుకు దిశానిర్దేసం చెయ్యడానికి ఏర్పరచిన ఈ ఆచరణాత్మక కేంద్రానికి ఎంపిక చేయబడలేదు. ట్రాట్స్కీ యొక్క ప్రత్యేక పాత్రపై ప్రస్తుత అభిప్రాయంతో ఇది ఎలా ఇముడుతుంది? సుఖనోవ్ లేదా ట్రాట్స్కీవాదులు చెబుతున్నట్లు ఇది కొంత వింతగా లేదా?ఇంకా ఖచ్చితంగా చెప్పాలంటే పార్టీలో కానీ, అక్టోబరు తిరుగుబాటులో కానీ ట్రాట్స్కీ ఏ ప్రత్యేకపాత్రా పోషించనందున, అక్టోబరు తిరుగుబాటు సమయంలో పార్టీలో ఆయన సాపేక్షంగా కొత్త వ్యక్తి అయినందున అతనలా చేయలేదు కూడా కావున ఇందులో వింత ఏమీ లేదు. భాద్యతాయుతమైన కార్యకర్తలు అందరిలాగానీ ఆయన కేంద్రకమిటీ మరియు దాని వివిధ అంగాల సంకల్పాన్ని కేవలం నెరవేర్చాడు. బోల్షివిక్కు పార్టీ నాయకుల పనివిధానం తెలిసిన ఎవరికైనా ఇది

మరొకవిధంగా జరిగదాని అర్థంచేసుకోవడంలో కష్టం ఏమీ ఉండదు. ఆ ఘటనలు జరుగుతున్న క్రమంపై తన ప్రభావాన్ని కోల్పోవడానికి ట్రాట్స్కి పార్టీ సంకల్పానికి వ్యతిరేకంగా వెళితే చాలు. 'పార్టీ' గాలికబుర్లు కట్టబెట్టడం ద్వారా ట్రాట్స్కి యొక్క ప్రత్యేకపాత్ర అనే ఈ పౌరాణికగాధను ప్రచారం చేస్తున్నారు.(4)

అయితే, అక్టోబరు తిరుగుబాటుకు స్ఫూర్తిప్రదాత లేడని దీని అర్థం కాదు. దానికి స్ఫూర్తిప్రదాత, నాయకుడూ ఉన్నాడు ఆయనే లెనిన్, తిరుగుబాటు అంశాన్ని నిర్ణయించే సమయంలో ఎవరి తీర్మానాన్ని అయితే కేంద్రకమిటీ ఆమోదించింది ఆ లెనిన్ కాక మరెవ్వరూ కాదు. ట్రాట్స్కి ఏమి చెప్పినప్పటికీ, అసలైన స్ఫూర్తిప్రాదాతగా లెనిన్ కావడానికి రహస్య జీవితం గడపడం తిరుగుబాటుకు ఆడుపడలేదు. లెనిన్ రహస్య జీవితాన్ని గురించి ఇప్పుడు కట్టుకథలు చెప్పడం ద్వారా వ్లాదిమర్ ఇల్యవిచ్ లెనిన్ ఏ ఈ తిరుగుబాటుకు నిస్సందేహంగా స్ఫూర్తిప్రదాత అన్న వాస్తవాన్ని మరుగు పరిచే ప్రయత్నం మూర్ఖత్వం, హాస్యాస్పదం.

"ఇవీ నిజాలు" (సంకలిత రచనలు, సంపుటి 6. పేజీలు 342-344)

స్టాలిన్ ఇలా కొనసాగించాడు:

"నిజమే, అక్టోబరు సమయంలో ట్రాట్స్కి బాగా పోరాడాడన్నవాస్తవాన్ని తిరస్కరించలేమని మనకు చెప్పబడింది.అవును, నిజమే ట్రాట్స్కి నిజంగానే అక్టోబరు సమయంలో బాగాపోరాడాడు, కానీ అక్టోబరు సమయంలో బాగాపోరాడింది ట్రాట్స్కి ఒక్కడే కాదు. అప్పుడు బోల్షివిక్కుల పక్షాన నిలిచిన వామపక్ష సోషలిస్టు రివల్యూషనరీల వంటివారు కూడా చాలాబాగా పోరాడారు, శత్రువు ఒంటరివాడై పోరాటం తీవ్రమౌతున్న, జయప్రదమైన తిరుగుబాటు సందర్భంగా బాగా పోరాడడం కష్టం కాదని సహజంగా నేను చెప్పాలి. అటువంటి సమయంలో వెనుకబడిన వారుకూడా నాయకులు అవుతారు."

"ఏమైనప్పటికీ ఈ కార్మిక పోరాటం అంతరాయం లేని పురోగమనం ఏమీ కాదు, ఓటమెరుగని విజయాల గొలుసు ఏమీ కాదు. ఈ కార్మికోద్యమానికి కూడా దానో పరీక్షలు ఉన్నాయి, ఓటములు ఉన్నాయి. తిరుగిబాటు విజయవంతంగా ముందుసాగుతున్నప్పుడు ధైర్య సాహసాలు ప్రదర్శించిన ప్రతి ఒక్కడూ నిజమైన విప్లవకారుడు కాడు, విప్లవం విజయవంతంగా సాగుతున్నసమయంలో బాగా పోరాడుతూనే, విప్లవం వెనుకపట్టు పట్టినప్పుడు, కార్మికులు ఓటమిని ఎదుర్కొంటున్నప్పుడు, తన విచక్షణను కోల్పోని, విప్లవం తిరోగమనంలో ఉన్నప్పుడు ఓటమికి గురౌతున్నప్పుడు ఎవడు భయపడడో, శత్రువు విజయం సాధించినప్పుడు ఎవడు భయాన్దోలనకు గురికాడో, విప్లవం తిరోగామిస్తున్న కాలంలో ఎవడు నిరాశకు

గురికాడో వాడే నిజమైన విప్లవకారుడు. వామపక్ష రివల్యూషనరీ సోషలిస్టులు అక్టోబరు తిరుగుబాటు సమయంలో చెడ్డగా ఏమీ పోరాడలేదు, వారు బోల్షివిక్కులను సమర్ధించారు. కానీ బ్రెస్ట్ సమయంలో జర్మను సామ్రాజ్యవాదుల దురాక్రమణ వారిని నిరాశకు, మూర్ఛకు (హిస్టీరియాకు) గురిచేసినప్పుడు ఈ ధీశాలురైన యోధులు భయాందోళనకు గురయ్యారన్న విషయం ఎవరికి తెలవదు? అక్టోబరు తిరుగుబాటు సందర్భంగా చాలా బాగా పోరాడిన ట్రాట్స్కీ, విప్లవానికి తాత్కాలిక ఎదురుదెబ్బలు తగిలిన బ్రెస్ట్ యుద్ధ కాలంలో, ఆ క్లిష్ట సమయంలో తగినంత ధృఢత్వాన్ని ప్రదర్శించి ధైర్యంగా నిలబడక పోవడం, వామపక్ష రివల్యూషనరీ సోషలిస్టుల అడుగుజాడలలో నడవడం మానుకోకపోవడం చాలా విచారకరం. ఆ సమయం కష్టకాలం అన్నది, అభేద్యమైన సంయమనాన్ని పాటించి దిగులుపడకుండా సరైన సమయంలో వెనుకడుగు వెయ్యడం, సరైన సమయంలో శాంతి సంధి కుదుర్చుకోవడం, జర్మను సామ్రాజ్యవాదుల దాడుల నుండి దూరంగా ఉంచడానికి కార్మిక సైన్యాన్ని ఉపసంహరించడం, అదనపు రైతుబలగాలను కాపాడుకోవడం, ఈ విధంగా విశ్రాంతి పొంది ఊపిరి పీల్చుకున్నాక పునరుద్ధరించిన శక్తితో శత్రువుపై దాడి చెయ్యడం ఎవరైనా చెయ్యవలసిన పని అన్నది ప్రశ్నకు తావులేని విషయం. ఆ క్లిష్టసమయంలో ఈ దీరత్వం, విప్లవాత్మక ధృఢత్వం ట్రాట్స్కీలో లేకపోవడం అనుకోకుండా గుర్తించబడింది.

"ట్రాట్స్కీ అభిప్రాయంలో, అక్టోబరు (విప్లవ) కాలంలో 'నిర్భయంగా ఉండడమే' కార్మికవర్గ విప్లవం యొక్క ప్రధాన గుణపాఠం. ఇది తప్పు, ట్రాట్స్కీ వాదన విప్లవం ఇచ్చిన గుణపాఠంలో చిన్న భాగం మాత్రమే. విప్లవం పురోగమిస్తున్నప్పుడే కాదు, శత్రువు ఆధిపత్యాన్ని సాధిస్తున్నప్పుడు, విప్లవానికి ఎదురుదెబ్బలు తగులుతున్నప్పుడు అది తిరోగమిస్తున్నప్పుడు కూడా నిర్భయంగా ఉండడమే కార్మికవర్గ విప్లవం యొకా గుణపాఠం యొక్క మొత్తం వాస్తవికత. అక్టోబరుతో విప్లవం ముగియలేదు. అక్టోబరు కార్మికవర్గ విప్లవం యొక్క ఆరంభం మాత్రమే. తిరుగుబాటు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నప్పుడు భయపడడం దారుణం కానీ అధికారాన్ని చేపట్టినతరువాత విప్లవం తీవ్రమైన పరీక్షలను ఎదుర్కొంటున్నప్పుడు భయపడడం మరింత దారుణం. విప్లవానంతరం అధికారాన్ని నిలుపుకోవడం అధికారాన్ని చేజిక్కించుకోవడం కంటే ఏమాత్రం తక్కువ ప్రాముఖ్యతకలదికాదు. (ibid. పేజీలు. 344-345).

స్టాలిన్ ఈ ప్రశ్న అడిగాడు: "ట్రాట్స్కీకి ఏ ప్రయోజనం కోసం అక్టోబరు విప్లవాన్ని గురించిన, అక్టోబరు విప్లవ సన్నాహాలని గురించిన, లెనిన్ ను గురించిన, పార్టీని గురించిన ఈ పౌరాణిక గాధలు అవసరమయ్యాయి? పార్టీకి వ్యతిరేకంగా ట్రాట్స్కీ యొక్క ఈ నూతన సాహిత్య ప్రకటనల యొక్క లక్ష్యం ఏమిటి?... (ibid.పేజీ.363)

జవాబు రూపంలో స్టాలిన్ ఇలా కొనసాగించాడు:

“అక్టోబరు (విప్లవాన్ని) అధ్యయనం చెయ్యడానికి ఇదంతా అవసరమని ట్రాట్స్కీ వాదిస్తున్నాడు. కానీ పార్టీనీ, దాని నాయకుడు లెనిన్ నూ ఒక తన్ను తన్నకుండా ఇది సాధ్యం కాదు. అక్టోబరు విప్లవం యొక్క ప్రధాన నాయకుడిని, పార్టీని అప్రతిష్టపాలు చేసే ప్రయత్నాలతో ప్రంభంఅయి ముగిసే అక్రోబారు చరిత్ర ఎటువంటి చరిత్ర?... అక్టోబరు విప్లవాన్ని అధ్యయనం చేసే విధానం ఇది కాదు. అక్టోబరు విప్లవ చరిత్రను వ్రాసే పద్ధతి కూడా ఇది కాదు. ఇక్కడ వేరే కుట్ర ఉన్నదన్నది స్పష్టం, ట్రాట్స్కీ తన సాహిత్యప్రకటనల ద్వారా లెనినిజం స్థానంలో ట్రాట్స్కీయిజాన్ని ఉంచడానికి అనుకూలమైన పరిస్థితులను సృష్టించదానికి మరొక (ఇంకా మరొక!) ప్రయత్నాన్ని ట్రాట్స్కీ చేస్తున్నాడని ప్రతిదీ సూచిస్తున్నది. పార్టీని, సక్రమంగా తిరుగుబాటును నడిపిన దాని కార్యకర్తలను అప్రతిష్టపాలు చేయడం, పార్టీని అప్రతిష్టపాలు చేసిన తరువాత లెనినిజాన్ని అప్రతిష్టపాలు చేయడాన్ని ముందుకు తీసుకువెళ్ళడం ట్రాట్స్కీకి చాలా అవసరం. కార్మికవర్గ ఏకైక సిద్ధాంతంగా ట్రాట్స్కీయిజాన్ని ముందుకు తేవడానికి (నవ్వకండి), లెనినిజాన్ని అప్రతిష్టపాలు చేయడం ట్రాట్స్కీకి అవసరం. అయితే, ‘వీలైనంత నొప్పిలేకుండా’ ఈ కార్యాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి (ఓహ్, అయితే) లెనినిజం బావుటా కిందనే ఇదంతా కూడా.”

“ ట్రాట్స్కీ యొక్క తాజా సాహిత్యప్రకటనల సారం ఇదే” (ibid. పేజీలు. 363-364).

# ప్రతీఘాత విప్లవాన్ని సంఘటితపరచే అంశం ట్రాట్స్కీయిజం

“... ట్రాట్స్కీయిజం దాని అంతర్గత సారం కారణంగా కార్మికవర్గ నియంతృత్వాన్ని బలహీనపరచడానికి, విచ్ఛిన్నం చెయ్యడానికి ప్రయత్నిస్తున్న కార్మికవర్గేతర శక్తులకు కేంద్రంగా, సమీకరణ బిందువుగా అయ్యే అవకాసం చాలా ఎక్కువగా ఉండడం” ప్రమాదమని దీనిని దృష్టిలో ఉంచుకొని ఒక సైద్ధాంతిక ధోరణిగా ట్రాట్స్కీయిజాన్ని పార్టీ నిలువెత్తు లోతున పాతిపెట్టాలి” అని స్టాలిన్ తేల్చి చెప్పాడు. (ibid. పేజీ 373)

“ఈ అగ్రగామిదళ నేపద్యంలో (అంటే ట్రాట్స్కీవాద ప్రతిపక్షం) అక్కడ ఉన్న ఒక మూలకు విసరివేయబడిన అన్నిరకాల అసంతృప్తివాదులనూ, కలతచెందిన అసమర్ధులైన పదవీవ్యామోహపరులందరినీ ఒక చోట చేర్చామనీ, ఇంకా ఏమైనప్పటికీ ‘ప్రమాదవశాత్తూ మరియు ఆహ్వానించబడని సహబాటసారులను ప్రతిపక్షం వదిలించుకోగలిగింది” అని ఆ తరువాతి సంవత్సారాలలో ట్రాట్స్కీ ఆమోదించవలసివచ్చింది. అందుకు విరుద్ధంగా దీనిని అనుసరించి వచ్చిన పత్రాలు ఇవి ఖచ్చితంగా కార్మికవర్గేతర శక్తులు అనీ కార్మికవర్గ నియంతృత్వం పట్ల సమన్వయము చెయ్యడానికి సాధ్య కాని వాటి వ్యతిరేకతతో, కార్మికవర్గ నియంతృత్వాన్ని విచ్ఛిన్నం చెయ్యడానికి వారు చేసే ప్రయత్నంతో వారు (USSR) యునైటెడ్ సోవియట్ సోషలిస్ట్

రిపబ్లిక్ లో ట్రాట్స్కీ ని సమర్థించారనీ, సోవియట్ యూనియన్ నుండి అతనిని బహిష్కరించిన తరువాత విదేశాలలో అతనికి మద్దతివ్వడం కొనసాగించాయని వెల్లడించాయి. ఖచ్చితంగా మార్క్సిజం-లెనినిజం మరియు కార్మికవర్గ నియంతృత్వం పట్ల స్వాభావిక వ్యతిరేకత చోదకశక్తిగా నడపబడిన ఈ తరహా వ్యక్తులే ఆసమయం నుండి ట్రాట్స్కీయిజం వెనుక సమీక్రుతులయ్యారు.

"పార్టీ వెలుపల, రూపం లేని విప్లవ నిరాశ స్పష్టమైన ప్రతీఘాతవిప్లవ ధోరణులతో సమ్మిళితం అయ్యింది, పాలక సమూహం దాడికి లక్ష్యంగా ట్రాట్స్కీని ఎంచుకున్నందున ఇదివరకు ఆయనను అసహ్యించుకొన్నవారి నకిలీ సానుభూతిని స్వయంచాలితంగా ఆయన పొందాడు. ఆయన మాస్కో వీదులలో కనపడినప్పుడు ఆకస్మికంగా ప్రజలు ఆయనను అభినందించారు, ఇలా అభినందించినవారిలో మెంశివిల్లులతోనూ సోషల్ రివల్యూషనరీలతోనూ బుజాలు రాసుకు తిరిగిన ఆదర్శవాద కమ్యూనిస్టులూ, నూతన ఆర్థిక విధానం (NEP)యొక్క నూతన బూర్జువాలు, నిజానికి విభిన్న కారణాలవలన మార్పుకోసం ఎదురుచూస్తున్నవారు ఉన్నారు. [అంటే, బోల్షివిక్కు పార్టీని బలహీనపరచి విచ్చిన్నం చెయ్యడం ద్వారా కార్మికవర్గ నియంతృత్వాన్ని విచ్చిన్నం చెయ్యడం కోసం]" [ఐజాక్ డస్చేర్ (Isaac Deutscher), స్టాలిన్, పెలికాన్, 1966, పేజీ 279] అని ట్రాట్స్కీ వాది ఐజాక్ డస్చేర్ (Isaac Deutscher) కూడా చెప్పవలసివచ్చింది.

1925, జనవరి 17-20ల మధ్య జరిగిన రష్యన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్) [RCP(B)] కేంద్రకమిటీ ప్లీనం ట్రాట్స్కీయిజాన్ని ఒక విధమైన మెన్షివిజం అనీ, బోల్షివిజంపై ఎడతెగని ట్రాట్స్కీ దాడులు లెనినిజం స్థానంలో ట్రాట్స్కీయిజాన్ని నిలిపే ప్రయత్నం అనీ వర్గీకరించింది. యునైటెడ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ (USSR) యొక్క మిలటరీ కౌన్సిల్ అధ్యక్ష పదవి నుండి ట్రాట్స్కీని తొలగించాలి అని తెర్మానించింది, " మాటలో కాకుండా చేతలలో పార్టీ క్రమశిక్షణకు నిజంగా లోబడి ఉండడాన్ని, లెనినిజం యొక్క ఆసయాలపై దాడులను మొత్తంగానూ షరతులులేమీ లేకుండానూ విరమించుకోవడాన్ని, బోల్షివిక్కు పార్టీ సభ్యత్వం డిమాండు చేస్తుందని అత్యంత కఠినమైన పదాలలో హెచ్చరించింది."

# కొత్త ప్రతిపక్ష ఆవిర్భావం

పై సమావేశం ట్రాట్స్కీకి వ్యతిరేకంగా ప్రకటించి, అతని విభజన చర్యలూ లెనినిజానికి వ్యతిరేకంగా చేస్తున్న ప్రచారమూ పార్టీ సభ్యత్వానికి విరుద్ధంగా / తగనివిగా ఉన్నాయని హెచ్చరించిన తరువాత ట్రాట్స్కీ కొంత కాల వెనుకడుగు వేశాడు, తన అవకాశంకోసం ఎదురుచూస్తున్నాడు, రష్యాలో (USSR) సోషలిజాన్ని నిర్మించే సంభావ్యతను / అవకాశాన్ని పార్టీ 14వ మహాసభ (1925 ఏప్రియల్) ధృవీకరించిన తరువాత ఇద్దరు పాత బోల్షివిక్కులు – జినోవీవ్,

కామినేవ్ లు ఇబ్బందులకు భయపడి, ఓటమిని అధిగమించి ప్రతిపక్షం లోకి వెళ్ళిన తరువాతా ఆ అవకాశం వచ్చింది. సరిదిద్దలేని పరాజయ వాదులూ, సంశయవాదులూ అయిన జినోవీవ్, కామినేవ్ లు సోవియట్ యూనియన్ లో సోషలిజాన్ని నిర్మించే అవకాశాన్ని తిరస్కరించారు, ఈ విధంగా నిరాశావాదానికి, సంశయవాదానికి, ఓటమివాదానికి ప్రతీక అయిన, 'శాశ్వత విప్లవ సిద్ధాంతకర్త', నిస్సహాయతకు ఉదాహరణ అయిన ట్రాట్స్కీలో ఉమ్మడి ప్రయోజనాన్ని చూసారు.

జినోవీవ్, కామినేవ్ ల నాయకత్వంలోని ఈ నూతన ప్రతిపక్షం (అది పిలువబడున్న) పార్టీ యొక్క లెనినిస్టు పందాపై (సోషలిజాన్ని నిర్మించే అవకాశంపై) 1925 డిసెంబరులో ప్రారంభమైన పార్టీ యొక్క 14వ పార్టీ మహాసభలో దుర్మార్గపు దాడులు ప్రారంభించింది. ఆ మహాసభలో ఘోరపరాజయాన్ని చవిచూసినతరువాత జినోవీవ్, కామినేవ్ ల(వీరు ఇటీవలి వరకూ నాయకత్వం నుండి ట్రాట్స్కీని తొలగించాలని కోరుకుంటున్నారు, అందుకు ప్రతిగా వీరిని పార్టీ నాయకత్వంనుండి తొలగించాలని ట్రాట్స్కీ కోరుకుంటున్నాడు) నాయకత్వం లోని ఈ నూతన ప్రతిపక్షం బహిరంగంగా ట్రాట్స్కీయిజాన్ని కావలించుకొంది. ఆ విధంగా పార్టీ వ్యతిరేక ప్రతిపక్ష కూటమి ఒకటి ఆవిర్భవించింది, గతంలో పార్టీచే చితక్కొతబడ్డ ప్రతిపక్ష సమూహాల అవశేషాలు దానిలోకి తరలివచ్చాయి. కార్మికవర్గ నియంతృత్వాన్ని బలోపేతం చేసే, USSRలో సోషలిజాన్ని నిర్మించే పార్టీవిధానం పట్ల ద్వేషంతో, వ్యతిరేకతతో ప్రేరేపితులు వీరందరూ.

స్టాలిన్ చెప్పినట్లు బ్రిటిష్ సార్వత్రిక సమ్మె వైఫల్యాన్ని (బ్రిటిష్ కార్మికులకు నాయకత్వాన్నీ, మార్గదర్శకత్వాన్నీ ఇవ్వడంలో బోల్షివిక్కు పార్టీ నాయకత్వం విఫలమయ్యిందని వారు ఆరోపించారు) ఒక సందర్భంగా, సాకుగా ఉపయోగించుకొని ఈ ప్రతిపక్ష నాయకులు ట్రాట్స్కీ, జినోవీవ్, కామినేవ్ లు పరస్పరం క్షమాబిక్షను మంజూరు చేసుకొన్నారు. ట్రాట్స్కీ వ్రాసిన తమ (ని)వేదికను నిర్మించారు, 1926, ఏప్రియల్ 6-9 మధ్య జరిగిన కేంద్రకమిటీ ప్లీనంలో దేనిలో కొంత భాగాన్ని, 1926, జులై 14-23 మధ్య జరిగిన సమావేశంలో మొత్తంగానూ నివేదించారు. పార్టీ క్రమశిక్షణను తీవ్రంగా ఉల్లంఘించి,తమ (ని)వేదికను పూర్తిగా చర్చించాలని ఫ్యాక్టరీలలో ప్రదర్శనలను ప్రతిపక్షం నిర్వహించింది. ప్రతిపక్ష నాయకులను కమ్యూనిస్టు కార్మికులు తీవ్రంగా ఖండించారు, వారిని సమావేశాల నుండి వెళ్లిపోయేలా చేశారు. ఈ అవమానకరమైన ఓటమి ఎదురుకావడంతో ప్రతిపక్ష నాయకులు (తిరోగమించి) వెనుకడుగు వేసి, తమ తప్పులను ఒప్పుకొంటూ, భవిష్యత్తులో కక్షసాదింపు చర్యలకు దూరంగా ఉంటామని హామీ ఇస్తూ 1926, అక్టోబరు 16న ప్రకటన చేసారు. ఇయాన్ గ్రే మాటలలో:

"తమ స్వంత దుస్సాహసానికీ, నిర్లక్ష్యానికీ భయపడిన ఆరుగురు నాయకులు ట్రాట్స్కీ, జినోవీవ్, కామినేవ్, పియట్కోవ, సోకోలింకోవ్, మరియు ఎవదకిమోవ్ లు – తమ తప్పును బహిరంగ ప్రకటనలో ఆమోదించారు, భవిష్యత్తులో కక్షసాధింపు చర్యలకు పాల్పడంఅని ప్రమాణం చేశారు. కొమింటార్న్ లోని తమ వామపక్ష మద్దతు దారులనూ, కార్యకర్తలప్రతిపక్ష

సమూహాన్నీ కూడా వారు ఖండించారు." (ఇయాన్ గ్రే, స్టాలిన్ –మ్యాన్ ఆఫ్ హిస్టరీ , అబకస్, 198౨, పేజీలు 213-214).[ Ian Grey, Stalin – Man of History, Abacus, 1982, pp. 213-214]

# చట్ట వ్యతిరేక పార్టీ (నిర్మాణం) ఏర్పాటు

ప్రతిపక్షం యొక్క 1926అక్టోబరు ప్రకటన పూర్తిగా చిత్తశుద్ధి లేనిదీ, కపటమైనదీ అని తేలింది. వాస్తవానికి ప్రతిపక్షం సభ్యత్వంయొక్క ప్రత్యేక వ్యవస్థతో, జిల్లా కమిటీలు, కేంద్రంతో, తమ స్వంత చట్టవిరుద్ధంగా రహస్య పార్టీని ఏర్పాటు చేసింది. ఈ రహస్య పార్టీ చట్టవిరుద్ధంగా రహస్య ప్రింటింగ్ ప్రెస్ తో, ప్రతిపక్షం యొక్క వర్గ(ని)వేదిక, బోల్షివిక్కుపార్టీకి వ్యతిరేకంగా అనుసరించవలసిన ఎత్తుగడలను చర్చించిన రహస్య సమావేశాలు జరిపింది – ఇదంతా కూడా పార్టీ లోపల ప్రత్యేక ముఠాలను ఏర్పాటు చెయ్యడాన్ని, కొనసాగించడాన్ని నిషేదిస్తూ పార్టీ 10వ మహాసభ చేసిన నిర్ణయాలను ఉల్లంఘించి ఇదంతా చెయ్యడం జరిగింది.

పోలిట్ బ్యూరో నుండి ట్రాట్స్కీని, ఈ సంస్థ కేండిడేట్ సభ్యత్వాన్నుండి కామినేవ్ ను తొలగిస్తూ 1926 అక్టోబరులో కేంద్ర కంట్రోల్ కమిషన్ తో సంయుక్తంగా కేంద్రకమిటీ ప్లీనం జరిపిన సమావేశం ప్రతిపక్ష నాయకులకు గట్టి హెచ్చరిక చేసింది. జినోవీవ్ ను కొమింటర్న్ నుండి తొలగించింది.

ట్రాట్స్కీ-జినోవీవ్ ల ప్రతిపక్షం పార్టీలోపల గాడితప్పిన మెన్షివిజం అని(అక్టోబర్-నవంబర్) AUCP15వ మహాసభ వర్గీకరించింది, ఈ దిశలో మెన్షివిజం వైపు మరింతగా ముందుకు వెళితే పార్టీ నుండి ప్రతిపక్ష బహిష్కరణకు దారితీస్తుందని హెచ్చరించింది.

1927 ప్రారంభంలో చైనా విప్లవానికి సంబంధించిన విషయంలో కొమింటర్న్ విధానాలపై చైనా విప్లవానికి తగిలిన ఎదురుదెబ్బాలకు కొమింటర్న్ నూ సోవియట్ కమ్యూనిస్టు పార్టీనీ నిదిస్తూ, ప్రతిపక్షం ముఖా ముఖి తన దాడిని పునరుద్ధరించింది. అంతర్గత ఇబ్బందులను, అలాగే అంతర్జాతీయంగా దిగజారిన రష్యా (USSR) పరిస్థితిని అవకాశంగా తీసుకొని, ప్రతిపక్షం మరొకమారు 'వేదిక 83' అనిపిలవబడుతున్నదానితో ముందుకు వచ్చింది. పార్టీపై తన దుష్ప్రచారాన్ని పునరుద్ధరించి, విదేశీ వాణిజ్యంలో గుత్తాధిపత్యాన్ని రద్దు చెయ్యాలనీ, ధనిక రైతులకు (కులక్కులకు) రాజకీయ హక్కులు కల్పించాలని సోవియట ప్రభుత్వం అనుకున్తున్నదని ప్రతిపక్షం ఈ వేదికలో వాదించింది. ఇటువంటి నిందలు ధనిక రైతులను (కులక్కులను) సామ్రాజ్యవాదులనూ ఒకే విధంగా అటువంటి రాయితీలు పొందడానికి చేసే ప్రయత్నంలో సోవియట్ ప్రభుత్వంపై వత్తిడి పెంచడాన్ని ప్రోత్సహించడానికి తప్ప మరెందుకూ పనికి రావు. ఇంకా రెచ్చగొట్టేవిధంగా పార్టీలో మరింత స్వేచ్ఛను డిమాండు చేసింది ప్రతిపక్షం, స్వేచ్ఛ అంటే పార్టీలో ముఠాలు కట్టడానికి స్వేచ్ఛ అనీ, కనీ వినీ ఎరుగని నిందలు వేయడానికి, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ [CPSU (B)] కేంద్రకమిటీ మరియు ECCIలను ఉచ్చరించరానివిధంగా దూశించడానికి స్వేచ్ఛ అని ప్రతిపక్షం భావించింది. కొమింటర్న్,

[CPSU (B)] సోవియట్ పార్టీల లోపల పాలనపై వారు ఫిర్యాదుచేశారు. అతిముఖ్యంగా వారికి కావలసింది కొమింటర్న్ ని, [CPSU (B)] సోవియట్ పార్టీని అస్తవ్యస్తం చెయ్యడానికి స్వేచ్ఛ ...” (స్టాలిన్ సంకలిత రచనలు, సంపుటి. 9, పేజీ 317).

## స్టాలిజానికి వ్యతిరేకంగా ట్రాట్స్కీయిజం యొక్క పోరాటం – లెనినిజానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం యొక్క కొనసాగింపే

దేనికి వ్యతిరేకంగా ట్రాట్స్కీవాద ప్రతిపక్షం పోరాడుతున్నదంటే,లెనిన్ మార్గాదర్శకత్వంలో 10వ మహాసభ ఏర్పరచిన పాలనకు వ్యతిరేకంగా. – బోల్షివిక్కు పార్టీ లోపల ముఠాతత్వాన్ని నిషేదించడం ద్వారా ఐక్యత మరియు ఉక్కు క్రమశిక్షణతో కార్మికవర్గ నియంతృత్వాన్ని బలోపేతం చెయ్యడానికి రూపొందించబడిన పరిపాలన. 10వ మహాసభచే స్థాపించబడిన పాలనలోని అంతర్లీన సూత్రం “పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఆచరణలో ఉండగా పార్టీ లోపాలు, తప్పులపై వ్యాపారసరళిలో విమర్శలు ఆమోదించబాడగా ఎవిధమైనా ముఠాతత్వమూ అనుమతించబడదు, పార్టీనుండి బహిష్కరణ యొక్క బాధను భరించి అయినా ముఠాలన్నిటినీ వదిలించుకోవాలి.” (స్టాలిన్, రష్యన్ ప్రతిపక్షం యొక్క రాజకీయ ముగింపు, సంకలిత రచనలు, సంపుటి 10, పేజీ.66).

“లెనిన్ కాలంలోనే ట్రాట్స్కీ వాదులు లెనినిస్టు పాలనకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని ప్రారంభించారని, ఇప్పుడు [1927, నవంబరు] 1ట్రాట్స్కీయిస్టులు పాలనపై నడుపుతున్న పోరాటం లెనిన్ కాలంనుండే పాలనపై వారు జరుపుతున్న పోరాటం యొక్క కొనసాగింపే” అని నేను నొక్కిచేబుతున్నాను అని స్టాలిన్ చెప్పాడు. (ibid.)

ప్రతిపక్ష వేదిక కార్మికుల నుండి మద్దతు పొందలేకపోవడంతో అడిమరలా వెనుకడుగు వేసింది, మరొక ప్రకటనను 1927, ఆగస్టు 8న కేంద్ర కమిటీకి అందించింది. అందులో వారు తమ ముఠా కార్యకలాపాలను ఆపివేస్తామని మరొకసారి హామీ ఇచ్చారు, కానీ ఈ హామీ ఒక నెల తరువాత దానిని ఉల్లంగించడానికే.

15వ మహాసభకు సన్నాహాలు 1927 సెప్టెంబరులో జరుగుతూ ఉండగా ప్రతిపక్షం తన లక్ష్యం, విధానాలను ఉటంకిస్తూ మూడవ ప్రకటనను ముందుకు తెచ్చింది. ప్రతిపక్షం యొక్క ముఠాతత్వానికి, నిర్మాణాన్ని అస్తవ్యస్తం చేసే దాని చర్యలకు, తప్పును అంగీకరిస్తూ, ముఠా కార్యకలాపాలకు అంతం పలుకుతున్నామని కపట ప్రకటనలు ఇస్తూ పదే పదే చేస్తున్న ఉల్లంఘనలకు ఒక ముగింపు పలకవలసి యుంది.కావున, 1927, అక్టోబరు చివరన కేంద్ర కమిటీ, కేంద్ర కంట్రోల్ కమిషన్ తో సంయుక్తంగా జరిపిన సమావేశంలో ట్రాట్స్కీ, జినోవీవ్ లను కేంద్ర కమిటీ నుండి బహిష్కరించింది, ఇంకా ట్రాట్స్కయిస్టు ప్రతిపక్షం యొక్క ముఠా కార్యకలాపాలకు

సంబంధించిన పత్రాలు అన్నిటినీ తగిన చర్యలు తీసుకోవడానికి 15వ మహాసభ ముందు ఉంచాలని నిర్ణయించింది.

15వ మహాసభకు ముందు జరిగిన పార్టీ చర్చలలో 7,24,000 మంది పార్టీ సభ్యులు కేంద్రకమిటీ అనుసరిస్తున్న లెనినిస్టు విధానానికి అనుకూలంగా వోటు వేశారు. ట్రాట్స్కీవాద-జినోవీవ్ వాద ప్రతిపక్ష కూటమి యొక్క వేదికకు అనుకూలంగా హాస్యాస్పదంగా కేవలం 4,000 వోట్లు మాత్రమె వచ్చాయి, అవి చర్చలలో పాల్గొన్న సభ్యుల సంఖ్యలో ఒకశాతంలో సగం మాత్రమే.

## ప్రతిపక్షం ఎందుకు విఫలమయ్యింది?

విప్లవకర బోల్షివిజం అయిన లేనినిజం పంథాను విశ్వసనీయంగా అనుసరించడాన్ని పార్టీ ఆకాంక్షించగా ప్రతిపక్షం యొక్క పంథా ట్రాట్స్కీయిజంతో లెనినిజాన్ని భర్తీ చేసే పూర్తిగా దివాలాకోరు పంథా అయినందున అది పార్టీ సంస్థలలో మద్దతు పొందడంలో విఫలం అయ్యింది.

అతనికి వక్తృత్వ నైపుణ్యం ఉన్నప్పటికీ, నాయకత్వం వహించాలనే ఆకాంక్ష ఆయనకు ఉన్నప్పటికీ, అతనికి సామర్ధ్యం ఉన్నప్పటికీ కమ్యూనిస్టు పార్టీ సోవియట్ యూనియన్ (బోల్షివిక్కు) [CPSU(B)] అని పిలువబడుతున్న గొప్ప పార్టీ నాయకత్వం నుండి ట్రాట్స్కీ గెంటివేయబడ్డాడు అన్న వాస్తవాన్ని మనం వివరించాలా? అని స్టాలిన్ అడిగాడు.ఆయన జవాబును ఇలా కొనసాగించాడు: " లెనినిజాన్ని ట్రాట్స్కీయిజంతో భార్తీచేయ్యాలని, ట్రాట్స్కీయిజం ద్వారా లెనినిజాన్ని మెరుగుపరచాలని ప్రయత్నించమే అందుకు కారణం. కానీ, పార్టీలోని నిలువెల్లా కులీన అహంభావులు ఎన్ని వేషాలు వేసినా, పార్టీ లెనినిజానికి విశ్వాసపాత్రంగా ఉండాలనుకున్నది. మూడు విప్లవాలకు సారధ్యంవహించిన పార్టీ, ట్రాట్స్కీ మొత్తం ప్రతి పక్షం యొక్క ముఖం చూడకుండాఉండడం అవసరమని భావించడానికి మూల కారణం అది." (సంకలిత రచనలు, సంపుటి.10, పేజీ 165).

15వ పార్టీ మహాసభలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ ప్రశ్నను మరలా లేవనెత్తాడు. " మొత్తం పార్టీలో ఇదంతా ఎలాజరిగింది, ఆ తరువాత మొత్తం కార్మికవర్గం ప్రతిపక్షాన్ని పూర్తిగా ఒంటరిని చేసింది?తమకు అవసరమైనవాటిని చేసుకోవడానికి, ప్రతిపక్షానికి నాయకత్వం వహిస్తున్నవారు జగమెరిగినవారే, వారి పేర్లు అందరికీ తెలిసినవే, తమను గురించి తామే ఎలాప్రచారం చేసుకోవాలో బాగా తెలిసినవారే..., వినయంతో తల వంచని వ్యక్తులే, తమ డప్పు తామే మోగించుకొనేవారే."

ఈ ప్రతిపక్ష సమూహం, జీవితాన్నుండి విడిపోయిన, విప్లవం నుండి, పార్టీ నుండి, కార్మికవర్గం నుండి వేరుపడిన పేటీ బూర్జువా మేధావులుగా నిరూపణ అయినందున ఇది జరిగింది." (స్టాలిన్, ibid.పేజీ. 345).

# పార్టీ లోపల (ఫ్యాక్షనిజం) ముఠాలుకట్టడం నుండి – సోవియట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతీఘాత విప్లవం వరకు

పార్టీలో ఘోరపరాజయాన్ని చవిచూసి, రాజకీయంగా దివాలా తీసి, పార్టీ సభ్యులనుండి(వేరుపడి) ఒంటరివారై ట్రాట్స్కీ వాద-జినోవీవ్ వాద కూటమి పార్టీలోపల ముఠా కార్యకలాపాలనుండి బోల్షివిక్కు పాలనకు వ్యతిరేకంగా సోవియట్ వ్యతిరేక మరియు ప్రతీఘాత విప్లవ పోరాటం వైపు మళ్ళింది, ఈ క్రమంలో సోవియట్ వ్యతిరేక శక్తులన్నిటినీ తమ శిబిరం లోకి ఆకర్షించింది.

అక్టోబరు విప్లవ పదవ వార్షికోత్సవం సందర్భంగా 1927 నవంబరు 7న ట్రాట్స్కీ, జినోవీవ్ లు మాస్కో మరియు లెనిన్ గ్రాడ్ లలో పార్టీ వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహించారు, పేలవంగా ప్రజలు హాజరైన ఈ ప్రతీఘాతవిప్లవ ప్రదర్శనలు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో జరిగిన కార్మికవర్గ ప్రదర్శనలతో సులభంగా చెల్లాచెదురు అయ్యాయి.

నవంబరు 7 చర్యలతో సోవియట్ యూనియన్ (USSR) లోని కార్మికవర్గ నియంతృత్వానికి బహిరంగంగా శత్రువు అయిన ప్రతీఘాతవిప్లవ శక్తిగా మారినదానికి సాక్ష్యాన్ని ప్రతిపక్షం పూర్తిగా అందించింది. పార్టీ యొక్క అన్ని నియమాలనూ నిబంధనలనూ ఉల్లంఘించిన ట్రాట్స్కీవాదులు ఇప్పుడు రాజ్య చట్టాలను ఉల్లంఘించే వృత్తిని ప్రారంభించాడు, ఇది వారిని హత్యలు చెయ్యడం, విధ్వంసం చెయ్యడం, విచ్ఛిన్నం చెయ్యడం ఆఖరుకు ఫాసిజంతో పొత్తు నెరపడం వైపు వారిని నడిపింది.

1927 నవంబరు 14న కేంద్రకమిటీ, వారి సమూహం లోని ఇతర సభ్యులను కేంద్రకమిటీ మరియు కేంద్ర కంట్రోల్ కమిషన్ల నుండి తొలగించి, ట్రాట్స్కీ, జినోవీవ్ లను పార్టీ నుండి బహిష్కరించింది.

ప్రతిపక్షం సైద్ధాంతికంగా లెనినిజం నుండి విడగొట్టుకున్నదని, మెన్షివిజానికి దిగజారిందని, అంతర్జాతీయ సామ్రాజ్యవాదానికీ అంతర్గత పెట్టుబడిదారీ వర్గానికీ లొంగిపోయే మార్గాన్ని చేపట్టిందనీ కార్మికవర్గ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడే సాధనంగా అయ్యిందనీ , గుర్తించిన పార్టీ పదిహేనవ మహాసభ(డిసెంబరు 1927) ఈ బహిష్కరనలను ఉత్సాహపూరితంగా ఆమోదించింది. అంతే కాకుండా అదనంగా మరో 75 మంది ట్రాట్స్కీ-జినివీవ్ కూటమికి చెందిన సభ్యులనూ అలాగే 15 మంది డెమోక్రటిక సెంట్రలిస్టులనూ అది బహిష్కరించింది. ఇంకా, సరిదిద్దడానికి వీలుగాని ట్రాట్స్కీవాదులను తమ శ్రేణులనుండి ప్రక్షాళనం చెయ్యాలని ప్రతిపక్షంతో ఉన్న శ్రేణులకు, కార్యకర్తలకు లెనినిజం స్ఫూర్తిపై పునర్విద్య గరపాలని పార్టీ సంస్థలను ఆదేశించింది.

మహాసభ తరువాత చాలామంది సాధారణ ప్రతిపక్ష సభ్యులు తమ తప్పులను తెలుసుకొన్నారు, ట్రాట్స్కీ యిజంతో తెగతెంపులు చేసుకొన్నారు, పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ పొందారు. 1928 జనవరిలో మధ్య ఆసియాలోని (కజలస్తాన్) అలమా ఆటాకు ట్రాట్స్కీ బహిష్కరించబడ్డాడు. అక్కడ కూడా తన పార్టీవ్యతిరేక, సోవియట్ వ్యతిరేక కార్యకలాపాలను రహస్యంగా కొనసాగించాడు. తత్ఫలితంగా 1929 జనవరిలో ఆటను సోవియట్ యూనియన్ నుండి బహిష్కరించబడ్డాడు.

బోల్షివిక్కుపార్టీని కొంచం కొంచంగా లెనినిజం నుండి ట్రాట్స్కీయిజానికి మళ్ళించాలని అనుకొన్నందునా మరియు పార్టీ తానూ లెనినిస్టు పార్టీగా ఉండాలని అనుకొన్నందునా పార్టీ ప్రతిపక్షాన్ని దూరంగా ఉంచి లెనినిజం బావుటాను సమున్నతంగా ఎగురవేయడం సహజమే. “నిన్నటి పార్టీ నాయకులు ఇప్పుడు ద్రోహులుగా అయ్యారు” అని స్టాలిన్ ఎందుకు చెప్పాడో ఇది మాత్రమే వివరిస్తుంది. (సంకలిత రచనలు, సంపుటి. 10, పేజీ.199.)

## వ్యక్తిగత అంశాలు కాదు కానీ లెనినిజం నుండి వైదొలగడమే ట్రాట్స్కీయిజం యొక్క వైఫల్యానికి కారణం

ఈ సత్యాన్ని గ్రహించడానికి బదులుగా ట్రాట్స్కీవాద ప్రతిపక్షం దాని రోజులలోనూ, అప్పటి నుండీ ట్రాట్స్కీవాదులు ప్రతిపక్ష పరాజయానికి కారణాలను వ్యక్తిగాతమైనవిగా వివరిస్తున్నారు. బోల్షివిజానికి వ్యతిరేకంగా ట్రాట్స్కీ యొక్క పోరాటం యొక్క సుదూర చారిత్రక మూలాలను, ప్రతిపక్ష పంథా యొక్క వైఫల్యానికీ అది దివాళా తాయదానికీ గల కారణాలను స్టాలిన్ వివరించిన విధానం ఇది:

“ దాని ఓటమికి కారణం వ్యక్తిగత కారణంగానూ, స్టాలిన్ మొరటుతనం కారణంగానూ... అని వివరించవచ్చును అని ప్రతిపక్షం అనుకుంటుంది. అది వివరణ కాదు కేవలం మంత్రోచ్ఛారణ మాత్రమే. 1904 నుండి ట్రాట్స్కీ లెనినిజంతో పోరాడుతున్నాడు. 1904 నుండి 1917 ఫిబ్రవరి విప్లవం వరకు ఎల్లవేళలా లెనిన్ పార్టీతో నిరంతరం పోరాడుతున్న మెన్షివిక్కులను పట్టుకొని వేళ్ళాడాడు. ఆ కాలంలో లెనిన్ యొక్క పార్టీ చేతుల్లో అనేక పరాజయాలను ట్రాట్స్కీ చవిచూశాడు- ఎందుకు? బహుశా స్టాలిన్ మొరటుతనాన్ని నిందించవచ్చా? కానీ ఆసమయంలో స్టాలిన్ ఇంకా కేంద్రకమిటీ కార్యదర్శి కాదు; ట్రాట్స్కీ, లెనిన్ ల మధ్య పోరాటం విదేశాలలో చెలరేగగా అతను (స్టాలిన్)విదేశాలలో లేడు, జారిజంపై రహస్యంగా పోరాడుతూ రాష్యాలోనే ఉన్నాడు. అందుచేత స్టాలిన్ మొరటుతనానికీ దీనికీ సంబంధం ఏమిటి?

“అక్టోబరు విప్లవం నుండి 1922 మధ్య కాలంలో, అప్పటికే బోల్షివిక్కు పార్టీ సభ్యుడైన ట్రాట్స్కీ లెనిన్ పైనా ఆతని పార్టీ పైనా; ఒకటి 1918లో బ్రెస్ట్ శాంతి సంధి విషయంలోనూ, రెండవది 1921లో కార్మిక సంఘాల విషయంలోనూ రెండు పెద్ద దాడులు చేశాడు. ఆ రెండు దాడులూ ట్రాట్స్కీ ఓటమితో ముగిశాయి. ఎందుచేత? బహుశా ఇక్కడ కూడా స్టాలిన్ మొరటుతనం కారణమని ఆరోపించవచ్చేమో? కానీ ఆ సమయంలో స్టాలిన్ కేంద్రకమిటీ

కార్యదర్శి కాదు. అప్పుడు అపఖ్యాతిపాలైన ట్రాట్స్కీయిస్టులు కార్యదర్శులుగా ఉన్నారు. అందుచేత స్టాలిన్ మొరటుతనంతో దానికి సంబంధం ఏమిటి?

“ఆ తరువాత పార్టీకి వ్యతిరేకంగా ట్రాట్స్కీ అనేక తాజా దాడులు చేశాడు (1923, 1924, 1926, 1927) మరియు ప్రతి దాడీ ట్రాట్స్కీ తాజా పరాజయాన్ని చవిచూడడంతో ముగిసింది.

“లెనినిస్ట్ పార్టీకి వ్యతిరేకంగా ట్రాట్స్కీ చేస్తున్న పోరాటానికి లోతైన, సుదూర చారిత్రిక మూలాలు ఉన్నాయని వీటన్నిటివలన స్పష్టం కావడంలేదా? 1904 నుండి లెనిన్ నాయకత్వంలో పార్టీజరిపిన పోరాటం కొనసాగింపే ప్రస్తుతం ట్రాట్స్కీయిజానికి వ్యతిరేకంగా పార్టీ చేస్తున్నపోరాటమని స్పష్టంకావడం లేదా?

“ప్రతిపక్షం యొక్క మొత్తంపంథా విఫలమవడానికి, దివాళాతీయడానికి లెనినిజం స్థానంలో ట్రాట్స్కీయిజంను తేవడానికి ట్రాట్స్కీవాదులు చేసిన ప్రయత్నాలే కారమని వీటన్నిటివలన స్పష్టంకావడం లేదా?

“మన పార్టీ విప్లవ పోరాటాల తుఫానుల మధ్య పుట్టి పెరిగింది. శాంతియుత అభివృద్ధి సమయంలో పెరిగిన పార్టీ కాదు మనది. ఆకారనంగానే అది గొప్ప విప్లవసాంప్రదాయాల కాణాచి, తన నాయకులకు భజన చెయ్యదు. ఒక సమయంలో ప్లేకనోవ్ పార్టీలో జనాదరణ గల నాయకుడు. అంతేకాక ఆయన పార్టీ స్థాపకుడు కూడా, ఆయనకున్న జనాదరణ ట్రాట్స్కీ, జినోవీవ్ లకు ఉన్న జనాదరణకన్నా పోల్చడానికి వీలులేనంత గొప్పది. ఏమైనప్పటికీ, ఆయన మార్క్సిజం నుండి వైదొలగి అవకాశవాదం వైపు వెళ్ళిన వెంటనే ప్లేకనోవ్ నుండి దూరంగా ఉంది. ట్రాట్స్కీ, జినోవీవ్ ల మాదిరిగా, గొప్పవారు కానివారు లెనినిజం నుండి వైదొలగడం ప్రారంభించిన వెంటనే పార్టీలో వెనుకకు నెట్టబడడంలో ఆశ్చర్యం ఏమైనా ఉందా? (సంకలిత రచనలు, సంపుటి. 10, పేజీలు 199-201)

1924 నుండి ట్రాట్స్కీయిజానికి వ్యతిరేకంగా స్టాలి జరిపిన పోరాటం 1903నుండి లెనిన్ నాయకత్వంలో జరిపిన పోరాటం కొనసాగింపు ఎలాగో అలాగే స్టాలిన్ నేతృత్వం లోని బోల్షివిక్కు పార్టీకి వ్యతిరేకంగా ట్రాట్స్కీ జరిపిన పోరాటం కూడా లెనిన్ నేతృత్వం లోని బోల్షివిక్కు పార్టీకి వ్యతిరేకంగా ట్రాట్స్కీయిజం నెరపిన పోరాటం కొనసాగింపే. 1903 నుండి 1917 వరకు ట్రాట్స్కీ దుర్భాషలకు ప్రధాన లక్ష్యం లెనిన్. లెనిన్ మరణానంతరం ప్రతిపక్ష యొక్క దాడిప్రధాన లక్ష్యం అయ్యే గౌరవప్రదమైన స్థానమ్లోకి స్టాలిన్ చేరాడు. విశ్వాసపాత్రంగా లెనిన్ పంథాను రక్షిస్తూ ముందుకు తీసుకొని వెళుతున్న, బోల్షివిక్కుపార్టీ యొక్క అత్యంత ముఖ్యమైన ప్రతినిధి అయిన స్టాలిన్, లెనినిజాన్ని ట్రాట్స్కీయిజంతో భర్తీ చెయ్యడానికి విఫల ప్రయాత్నాలే అయినా మరలా మరలా చేస్తున్న ప్రతిపక్షం యొక్క ఆగ్రహానికి ఆహూదాలో గురయ్యాడు. ట్రాట్స్కీ యొక్క అద్భుతగాధలలో ఆరోపించినట్లు అదేమీ బయటి నుండి వచ్చిన దోపిడీ దారుడు స్టాలిన్ కు వ్యతిరేకంగా లెనినిస్టు ట్రాట్స్కీ పోరాడుతున్న సంగతి కాదు; అందుకు భిన్నంగా బోల్షివిక వ్యతిరేక, పేటీ బూర్జువా సిద్ధాంతమైన ట్రాట్స్కీయిజంపై స్థిరమైన అలుపెరగని లెనినిస్టు

(స్టాలిన్) విజయవంతమైన లెనినిస్టు ప్రతిఘటనను కొనసాగించిన సంగతి. ఎవరి పేరు తలిస్తే ట్రాట్స్కీయిస్టు పెద్దల నోట్లో నురగ వేల్లువేట్టుతుందో జోసెఫ్ స్టాలిన్ పై ట్రాట్స్కీయిజం యొక్క ద్వేషం ఎందుకో ఇది మాత్రమే వివరిస్తుంది" – తనపట్ల ప్రతిపక్షం యొక్క ద్వేషాన్ని స్టాలిన్ ఈ విధంగా వివరించాడు:

"అన్నిటికన్నా ముందుగా వ్యక్తిగత అంశం గురించి. స్టాలిన్ పై ఎంత పట్టుదలతో ప్రతిపక్షాలు దురభాషలాడుతాయో మీరో ఇక్కడ విన్నారు, తమ శక్తికొద్దీ వారు దుర్భాషలాడారు. ప్రతిపక్షం యొక్క కుయుక్తులు స్టాలిన్ కు బాగా తెలుసు, నేను ధైర్యంగా చెబుతున్నాను ఆయనను మోసగించడం తేలిక కాదు, బహుశా ఆకారణంగానే వారు తమ ప్రధాన దాడిని స్టాలిన్ పై ఎక్కుపెట్టారు. అందుచేతనే వారు తమ మొదటి దెబ్బలను స్టాలిన్ పై కొట్టారు. వారి ఆత్మసంతృప్తికి వారిని దుర్భాషలాడనివ్వండి.

"స్టాలిన్ ఎవరు? స్టాలిన్ ఒక చిన్న వ్యక్తి. లెనిన్ విషయమే తీసుకొందాము. ఆగస్టు కూటమి సందర్భంలో ట్రాట్స్కీ నాయకత్వంలోని ప్రతిపక్షం, లెనిన్ కు వ్యతిరేకంగా అపవాదులతో మరింత చెత్తప్రచారం చేసిన విషయం ఎవరికీ తెలవదు? ఉదాహరణకు ట్రాట్స్కీ ఏమి చెప్పాడో వినండి:

" 'ఆ ముసలి వాడు, రష్యన్ కార్మికోద్యమం లోని వెనుకబాతుతనాన్ని అంతటినీ దోచుకొనే వాడు అయిన లెనిన్ చే క్రమబద్ధంగా రెచ్చగొట్టబడిన నీచమైన గొడవలు అన్నీ అర్ధంలేని వ్యామోహం అనిపిస్తున్నాయి'. (చెకిడ్జేకి ఏప్రియల్ 1913లో ట్రాట్స్కీ వ్రాసిన లేఖను చూడదండి).

"కామ్రేడ్లు భాషను గమనించండి! భాషను గమనించండి! ఇది ట్రాట్స్కీ వ్రాత. లెనిన్ కు వ్యతిరేక వ్రాత." లెనిన్ బూటు లేసుల విలువ చెయ్యని ట్రాట్స్కీ మహానేత లెనిన్ గురించి ఇంత నీచమైన రీతిలో వ్రాసిన ట్రాట్స్కీ ఇప్పుడు లెనిన్ యొక్క అనేకమంది శిష్యులలో ఒకడైన కామ్రేడ్ స్టాలిన్ ను ఇప్పుడు దూసహించడం ఆశ్చర్యంగా ఉందా?

"అంతకంటే ఎక్కువగా, ప్రతిపక్షం స్టాలిన్ కు వ్యతిరేకంగా తన ద్వేషాన్ని వెళ్ళగక్కి నాకు గౌరవాణ్ని పెంచిందని నేను అనుకొంటున్నాను.ఇదీ అసలు విషయం. పార్టీని విచ్ఛిన్నం చెయ్యాలని చూస్తున్న ప్రతిపక్షం, లెనినిస్టు పార్టీ సూత్రాల మౌలికాంశాలను రక్షిస్తున్న స్టాలిన్ ను పొగిడితే అది వింత అనీ అభ్యంతరకరం అనీ నేను భావిస్తున్నాను." (సంకలిత రచనలు, సంపుటి.10, పేజీలు . 177-178).

## సర్వనాశనం అవుతుందని ట్రాట్స్కీ ప్రతినిత్యం వేసే అంచనా

మూడు రష్యా విప్లవాల అనుభవంద్వారానూ సోవియట్ యూనియన్ (USSR) మరియు ఇతర చోట్ల జరిగిన తదుపరి సామాజికాభివృద్ధి ద్వారానూ తిరస్కరించబడిన, లెనినిజానికి వ్యతిరేకమయిన అశాస్త్రీయ మరియు నిరాశావాద 'శాశ్వత విప్లవ' సిద్ధాంతంతో ముందుకు వెళ్ళడం ద్వారా ట్రాట్స్కీ చెయ్యగలిగింది, చేసింది వినాశం తప్ప మరేమీ కాదు. 1923 మరియు 1940ల మధ్య ఆయన ప్రకటనలలో అంతర్లీనంగా ఉన్న విషయం, వాటి ప్రయోజనం సోవియట్ యూనియన్ (USSR) లో సోషలిజాన్ని నిర్మించడానికి గల అన్ని అవకాశాలనూ తిరస్కరించడం, తద్వారా ప్రపంచ విప్లవం తమకు రక్షణగా రావాడంలో విఫలమైతే తమ స్వంత ప్రయత్నాలతో కొత్త సమాజాన్ని నిర్మించుకొనగలమనే సోవియట్ కార్మికవర్గ నమ్మకాన్ని దెబ్బకొట్టడం. దీనికి తోడు ప్రత్యేక కష్టాల మరియు ప్రత్యేక విజయాల ఈ యుగపు కాలంలో సోవియట్ యూనియన్ (USSR) విజయానికి ఉన్న ఏకైక హామీ అయిన పార్టీయొక్క లెనినిస్టు నాయకత్వం మరియు కార్మికవర్గ నియంతృత్వ ప్రభుత్వంపై దారుణమైన దాడులు జరిగాయి. అధికారస్వామ్య రాజ్య యంత్రాంగం లేదా స్టాలినిస్టు అధికారస్వామ్యం పైన పరిస్థితులను మెరుగుపరచడానికి దాడిచేస్తున్నామనే ముసుగులో వాస్తవానికి ఈ దాడులన్నీ దాచబడ్డాయి. తరచుగా ఊహించిన ఈ విపత్తు ఎప్పుడూ రానప్పుడుఅది ట్రాట్స్కీకి తన విలాపాన్ని వెళ్లగక్కే సాధనంగా ఒక కాల్పనిక వినాశాన్ని నివేదించడానికి, విరక్తి కలిగించడానికి, నిరుత్సాహపడడానికి మాత్రమే తోడ్పడింది.

## పార్టీ దిగాజారుతుందని అంచనా వేసిన ట్రాట్స్కీ యొక్క నూతన పాఠ్యాంశము

1923లో నూతన ఆర్థిక విధానం (NEP) అమలు అవుతున్న కాలంలో, "రాజ్య యంత్రాగం పెట్టుబడిదారీ దిశలో దిగజారిన కారణంగా" తక్షణమే కార్మికవర్గ నియంతృత్వం నాశనం అవుతుందని ట్రాట్స్కీ అంచనావేశాడు. "అధికారస్వామ్యం మితిమీరిన మరియు భయంకరమైన స్థాయికి చేరుకున్నాడని"ఆయన 1923లో వ్రాసిన తన 'నూతన పంథా'లో వాదించాడు. ఒక నిర్దిష్ట దశలో ఈ పరిమాణాత్మక మార్పు గుణాత్మక మార్పుగా మారుతుందని వాదిస్తూ, నూతన ఆర్థిక విధానం ద్వారా పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరణ జరుగుతుందని ఈ విధంగా ఆయన (ట్రాట్స్కీ) అంచనా వేశాడు:

"...వ్యక్తిగత పెట్టుబడి యొక్క వేగవంతమైన అభివృద్ధి... వ్యక్తిగత పెట్టుబడి అంతకంతకూ కార్మిక రాజ్యానికీ రైతాంగానికీ మధ్య జోక్యంచేసుకోవడాన్ని, ఆర్థిక ప్రాభాల్యాన్నిమరియు రాజకీయప్రాభాల్యాన్ని సాధించడాన్ని వెల్లడిస్తున్నది... సోవియట్ పరిశ్రమకూ వ్యవసాయానికీ మధ్యా, కార్మికులకూ రైతాంగానికీ మధ్యా చీలిక కార్మికవర్గ విప్లవానికి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తుంది, ఇది ప్రతీఘాత విప్లవం యొక్క విజయానికి ఒక సంకేతం.

“ఇప్పుడే నిర్దేశించబడిన ఆర్థిక పరికల్పనాను పొందడానికి, ప్రతీఘాత-విప్లవం విజయవంతం అవడానికి తోడ్పడే రాజకీయమార్గాలు ఏవి?... ప్రధానంగా రాజకీయ ప్రక్రియ రాజ్య యంత్రాంగం పెట్టుబడిదారీ దిశలో దిగజారే రూపన్ని తీసుకొంటుంది. వ్యక్తిగత పెట్టుబడి వేగంగా పెరిగితే, కలిసిపోవడంలో విజయవంతం అయితే బహుశా అప్పుడు కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడిన క్రియాశీల విప్లవ-ప్రతీఘాత ధోరణులు ప్రభాలమౌతాయి.

“భూస్వాములలో, మధ్య దళారీలలో, చిల్లరవ్యాపారులలో, రాయితీలు పొందేవారిలో, ఒక్క మాటలో చెప్పాల్కంటే పార్టీని కాక వేగంగా రాజ్యయంత్రాంగాన్ని చేతుల్లోకిగలిగిన వారిలో, విప్లవ ప్రతీఘాత ధోరణులు మద్ధతును పొందగలుగుతాయి...

... ఇప్పుడే వివరించిన సామాజిక ద్రుగ్విషయాలు, ఇప్పుడు అధికారస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్న అవి ఇలాగే పెరగడం కొనసాగితే అవి విప్లవాన్ని ప్రమాదంలోకి నేడతాయి...రాజ్య మరియు పార్టీ యంత్రాంగంలో అధికారస్వామ్యం మన పరిస్థితులలో అంతర్లీనంగా ఉన్న అత్యంత విసుగుపుట్టించే ధోరణి,మన పనిలోని లోపాలు ఉల్లంఘనలు... విప్లవం యొక్క పునాదిని నాశనం చెయ్యవచ్చు... ఒకానొక దశలో పరిమాణాత్మక పరిణామం గుణాత్మక పరిణామంగా మారుతుంది. (అధ్యాయం 4)

ఈ అంతటిలోనూ కార్మికవర్గ నియంతృత్వం యొక్క పాత్రను ట్రాట్స్కీ మరచిపోతున్నాడు. అయితే (NEP) నూతన ఆర్థికవిధానాన్ని ప్రవేశపెట్టడం ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో పెట్టుబడిదారీ శక్తులను నిలబెట్టింది; అయితే ఇది పెట్టుబడిదారీవిధానానికి పాక్షికంగా తిరిగిరావడం. ఇదంతా (NEP) నూతన ఆర్థికవిధాన సృష్టికర్త వ్లాదిమర్ లెనిన్ కు తెలుసు, కానీ, నూతన ఆర్థికవిధానం గ్రామీణ ప్రాంతాలలో పెట్టుబడిదారీ శక్తులను నిలబెట్టడం వలన పెట్టుబడిదారీ పునరుద్ధరణ ప్రమాదం ఉన్నా, యుద్ధకాల కమ్యూనిజాన్నుండి (వార్ కమ్యూనిజం నుండి) సోషలిజం వైపు వెళ్ళడానికి మరోమార్గం లేదు. ఏమైనప్పటికీ, కార్మికవర్గ నియంతృత్వం తన ఉక్కుపిడికిలితో వర్గశత్రువులైన భూస్వాములనూ మరియు వ్యాపారులనూ నియంత్రిస్తున్నంత కాలం పెట్టుబడిదారీ పునరుద్ధరణ సంభావ్యతా ప్రమాదం సాకారం కాదు.అందుకనే కార్మికవర్గ నియంతృత్వాన్ని గరిష్టంగా బలోపేతం చెయ్యడానికి లెనిన్ పిలుపును ఇచ్చాడు.పలక బోల్షివిక్కు పార్టీ లోపల సంకల్ప ఐక్యత మరియు ఉక్కు క్రమశిక్షణ ద్వారా మాత్రమె ఇది సాధ్యం. అందుకనే, పార్టీలో ఇప్పటికే ఉనికిలో ఉన్న ముఠాలను వెంటనే రాద్దుచ్యాలని, భవిష్యత్తులో కొత్త ముఠాల ఏర్పాటును నిషేదించాలని, ఈ తీర్మానాన్ని ఎవరు పాటించకపోయినా వారిని పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండు చేస్తూ స్వయంగా తన చేతివ్రాతతో వ్రాసిన తీర్మానాన్ని పార్టీ 10వ మహాసభలో ఆమోదింపజేశాడు. పార్టీ నాయకత్వంపై తన దుర్మార్గపు దాడుల ద్వారా, పార్టీనీ, సోవియట్ యూనియన్ లోని రాజ్య యంత్రాంగాన్ని కించపరచడం ద్వారా, బోల్షివిక్కు పార్టీ క్రమ శిక్షణనూ, అన్ని నియమాలనూ ఉల్లంఘించడం ద్వారా ట్రాట్స్కీ తనవంతుగా కార్మికవర్గ నియంతృత్వాన్ని స్థిరంగా బలహీనపరిచాడు.

## ట్రాట్స్కీ యొక్క అంచనాల వైఫల్యం

ట్రాట్స్కీయిస్టు విధ్వంసం ఉన్నప్పటికీ,ట్రాట్స్కీ అంచనాలు నిజం కాలేదు, ఈ కష్ట కాలంలో పార్టీ, రాజ్యం యొక్క లెనినిస్టు నాయకత్వానికి ధన్యవాదాలు. అందుకుబదులుగా నూతన ఆర్థికవిధానం రష్యాను నిజానికి బలమైన సోషలిస్టు సోవియట్ యూనియన్ గా పరివర్తనచేసింది.అత్యంత శక్తిశాలి అయిన నాజీ జర్మనీ యుఉద యంత్రాంగాన్ని ఒంటి చేత్తో ఓడించి కీర్తికిరీటాన్ని సాధించేలా అది ముందుకు సాగింది. దిగజారుడు, చౌరవను చంపే అధికారస్వామ్యం,ఎముకలగూడుగా మారడం, విడిపోవడం, అనారోగ్యకరమైన అశాంతి వంటి ట్రాట్స్కీ అంచనాలన్నీ కార్యరూపం దాల్చడంలో విఫలమయ్యాయి. పంచవర్ష ప్రణాలికల ద్వారా సమిష్టీకరణ, పారిశ్రామికీకరణతో సోవియట్ యూనియన్ పరివర్తన చెందడం ప్రారంభించింది. సోవియట్ యూనియన్ పైనా బోల్షివిక్కు పార్టీ నాయకత్వంపైనా ట్రాట్స్కీ తన దాడులను తీవ్రం చేశాడు. ఈ క్రమంలో ఆయన మార్కెట్ సోషలిస్టుగా అంటే సోషల్ డెమొక్రటిక్ తరహాకు చెందినా పెట్టుబడిదారీ సోషలిస్టుగా తన నిజమైన వికృతరూపాన్ని వెల్లడించాడు.

## ధిక్కారి,పిరికివాడు అయిన లొంగుబాటుదారుడు

1933లో సోవియట్ ఆర్థికవ్యవస్థ ప్రమాదంలో ఉంది అనే తన కరపత్రాన్ని ప్రచురించాడు. ఇందులో పెట్టుబడిదారీవిధానంపై ఈ రెండో దాడి అంటే ప్రపంచ విప్లవంలో చారిత్రిక ప్రాముఖ్యతగల రెండు చర్యలు సోషలిస్టు పారిశ్రామికీకరణా, సమష్టివ్యవసాయీకరణా ద్వారా ఎక్కుపెత్తబడిన దాడికి వ్యతిరేకంగా బయటపడ్డాడు. “ఒక నిర్దిష్ట దశలోని సరైన, ఆర్థికంగా సౌష్టవమైన సమష్టివ్యవసాయీకరణనూతన ఆర్థికవిధానాన్నితొలగించడం కాక దాని పద్ధతులను క్రమంగా పునర్వ్యవస్తీకరించాలి” అని ఆయన ప్రకటించాడు. (పేజీ 32).

మరోకమాటలో చెప్పాలంటే సాధారణంగా పెట్టుబడిదారీ విధానాన్ని, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలోని పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మూలించడానికి ఎటువంటి ప్రయత్నమూ చెయ్యకూడదు.

మార్కెట్ పై ఒక విధమైన నియంత్రణకోసం నిలబడినట్లు గోర్బచేవ్ శైలిలో నటిస్తున్నాడు. మార్కెట్ ను నియంత్రించే ట్రాట్స్కీ పద్ధతి మార్కెట్ ను స్వీయ నియంత్రణకు వదిలివేయడం.

“మార్కెట్ నియంత్రణ” “దాని మాధ్యమం ద్వారా తీసుకు రాబడిన ధోరణులపైననే దానంతటఅదే ఆధారపడాలి” అని ఆయన చెప్పాడు. (పేజీ. 30).

మార్కెట్ సోషలిజం యొక్క ఈ ఉన్నత పూజారి సోవియట్ ఆర్థిక వ్యవస్థ యొక్కఅప్పటి ప్రతి గొప్ప ముందడుగునూ మార్కెట్ వెలుపల ఉన్నందున, రుగ్మత మరియు ఆర్థిక గందరగోళం అని చిత్రించాడు. అతనీ విధంగా చెప్పాడు:

“మార్కెట్ ను నిర్మూలించి, అందుకుబడులుగా ఆసియా తరహా అంగళ్ళను ప్రవేశపెట్టి అధికారస్వామ్యం... అత్యంత అనాగరిక గిరాకీ ధరలను సృష్టించింది, తత్ఫలితంగా వాణిజ్య లెక్కల విధానం క్రింద ఒక మందుపాతరను పెట్టింది. దాని ఫలితంగా ఆర్థికగందరగోళం రెట్టింపు అయ్యింది.” (పేజీ.34).

1925 డిసెంబరులో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ యొక్క 14వ మహాసభలో తక్షణమే రైతాంగ సమష్టీకరణ విధానాన్ని , అటువంటి  సమష్టీకరణకు అవసరమైన పరిస్థితులు పూర్తిగా లోపించిన సమయంలో పార్టీపై బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించాడు ట్రాట్స్కీ, అదే ట్రాట్స్కీ 1933లో సమష్టీకరణ దాదాపు పూర్తీ అవుతున్న సమయంలో ఒక వర్గంగా ధనిక రైతులను (కులక్కులను) నిర్మూలించడానికి వ్యతిరేకంగా ముందుకు వచ్చాడు అందుకుబడులుగా “ధనిక రైతుల విపరీతమైన దోపిడీ ధోరణులను నియంత్రించే విధానాన్ని” ప్రవేసపెట్టాలని డిమాండు చేసాడు. (పేజీ.47).

# మరోకమాటలో చెప్పాలంటే గ్రామీణ ప్రాంతాలలో పెట్టుబడిదారీ విధానాన్ని రద్దుచెయ్యరాదు

అద్భుతాలకోసం ప్రార్ధిస్తూ ట్రాట్స్కీ ఇలా ప్రకటిస్తున్నాడు: “మనవ అవసారాలకొరకు  సరకులను స్వీకరించాలి...” ట్రాట్స్కీ తీసుకొన్న స్థితి దీనికి సమానం: ‘మార్కెట్ సంబంధాలు లేకుండా ఆర్థిక జమాఖర్చులనిర్వహణ అన్నది ఊహకందనిది.’ దీని దృష్ట్యా “రెండవ పంచవర్ష ప్రణాలికను నిలిపివేయడం అవసరమని, ఉత్సాహంతో చేసే అరపులకు దూరంగా ఉండాలని” నిర్ధారణకు రావడంలో ఆశ్చర్యపదవలసింది ఏమీ లేదు. (పేజీ.41)

పార్టీ 17వ మహాసభలో(1934 జనవరి 26) తన నివేదికలో ట్రాట్స్కీయిస్టు కార్యక్రమంపై స్టాలిన్  ఈ క్రింది పరిశీలన చెయ్యడంలో ఆశ్చర్యం ఏమీ లేదు:

“అతివాదులు నిజానికి తమ మితవాదాన్ని అతివాద పడజాలం మాటున దాస్తున్న మితవాడులుఅని మనం ఎప్పుడూ చెబుతున్నాము. మన ప్రకటన యొక్క ఖచ్చితత్వాన్ని అతివాదులు తమంతటతామే నిర్ధారించారు. గత సంవత్సరపు ట్రాట్స్కయిస్టు బులెటిన్ ప్రతులనే తీసుకోండి. దొరలూ, ట్రాట్స్కీయిస్టులు ఏమి డిమాండు చేస్తున్నారు, వారు  అతివాద కార్యక్రమం యొక్క వ్యక్తీకరణ వ్యక్తమయ్యే ఏ

వ్రాతలు వారు వ్రాస్తున్నారు? అవి ఏమీ చెల్లించవు అనే కారణంతో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను రద్దు చెయ్యడాన్ని, అవి కల్పితం అనే కారణంతో సమష్టి వ్యవసాయ క్షేత్రాలలో అత్యధిక భాగాన్ని రద్దు చెయ్యడాన్ని, ధనిక రైతులను నిర్మూలించే విధానాన్ని విడిచిపెట్టాలని, రాయితీల విధానాన్ని యధాతధ స్థితికి తేవాలని, అవి ఏమీ చెల్లించవు అనే కారణంతో అనేక పారిశ్రామిక సంస్థలను రాయితీదారులకు కౌలుకు ఇవ్వాలని వారు డిమాండు చేస్తున్నారు.

"ఈ నీచులైన పిరికివారు, లొంగుబాటుదారుల కార్యక్రమం, సోవియట్ యూనియన్ లో పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించే ప్రతీఘాతవిప్లవ కార్యక్రమం అక్కడ మీకు ఉంది.

"ఈ కార్యక్రమానికీ తీవ్ర మితవాదుల కార్యక్రమానికీ మధ్య ఉన్న వ్యత్యాసం ఏమిటి? స్పష్టంగా, అక్కడా వ్యత్యాసం ఏమీ లేదు. మితవాదుల ప్రతీఘాత విప్లవ కార్యక్రమంతో అతివాదులు తమంతటా తామే వారితో ఒక కూటమిలో చేరడానికి, పార్టీకి వ్యతిరేకంగా కలిసి పోరాడడానికి, బహిరంగంగా సంబంధం ఏర్పరచుకోన్నారని దీని అర్థం." (స్టాలిన్, సంకలిత రచనలు, సంపుటి. 13, పేజీలు 370-371).

## ట్రాట్స్కీ యొక్క సోవియట్ వ్యతిరేక దూషణలు – సామ్రాజ్యవాద మిల్లులో విసిరినపిండి

ఒక దశాబ్దం క్రితమే వాన్ మిస్ మరియు బ్రుజ్కాస్(Von Mises and Brutzkus) వంటి పెట్టుబడిదారీ అర్థ శాస్త్రవేత్తలుచెప్పినదానినే వికృత రూపంలో ట్రాట్స్కీ మరలా మరలా చెప్పడాన్ని చూసిన పెట్టుబదిదారీ అర్థ శాస్త్రవేత్తలు 'సోవియట్ ఆర్థికవ్యవస్థ ప్రమాదంలో ఉంది' అన్న ట్రాట్స్కీ రచననుండి ఏమీ నేర్చుకోనప్పటికీ, సోషలిజంపై తమ విమర్శ వస్తుగతం మరియు నిష్పాక్షికమైనది అనీ, మార్కెట్ నుండి స్వేచ్ఛను పొందడం అసాధ్యమనే తమ పిడివాదాన్ని పాత తరం బోల్షివిక్కు పూర్తిగా ఆమోదిన్నాడని నొక్కి చెప్పుకోవడానికి అది తోడ్పడుతున్నందున, సోషలిష్టు నిర్మాణంపై పెట్టిబదిదారీ విమర్శకులచే సామ్రాజ్యవాద పత్రికలలో అది విస్తృతంగా ఉదాహరించబడుతున్నది.[(ఈ విషయంలో పూర్తి సమాచారం కొరకు పెరిస్ట్రోయికా – రివిజనిజం యొక్క సంపూర్ణ పతనం అన్న ఈ పుస్తకరచయిత పుస్తకాన్ని చదవండి.) (For a fuller treatment of this subject, the reader is referred to chapter 11 of my book Perestroika – the Complete Collapse of Revisionism).]

సోవియట్ పాలనపై ట్రాట్స్కీ యొక్క దూషణలు జర్మను మరియు ఇటాలియన్ ఫాసిస్టులచే ఉల్లాసంతో స్వీకరించాబడ్డాయి: "సోవియట్ రాజ్యాన్ని గురించి ట్రాట్స్కీ

ఏమి చెబుతున్నాడో "మిత్రులారా చూడండి", అది ఇంకేమాత్రమూ సోషలిస్టు రాజ్యం కాదు, అది పరాన్నజీవులైన, రష్యా ప్రజల కష్టంపైన బతుకుతున్న అధికారస్వామ్యం ఆధిపత్యంలో ఉన్న రాజ్యం అని చెబుతున్నాడు" అని జర్మను సోషలిస్టులకూ కమ్యూనిస్టులకూ గోబెల్స్ చెప్పాడు.(అనుబంధం 2 చూడండి)., తమకోసం కొత్త జీవితాన్ని నిర్మించుకునే సామర్థ్యం విషయంలో సోవియట్ యూనియాన్ పైనా, తమపై తమకు ఉన్న విశ్వాసాన్ని బలహీన పరచేటందుకు రూపొందించిన ఈ విధమైన వాదనలను ఫాసిస్టు మరియు ఇతర సామ్రాజ్యవాద రాజ్యాలు కూడా ప్రచారం చేశాయి. ట్రాట్స్కీయిస్టులు చేసిన, చేస్తున్న ఈ వాదనలను కార్మికోద్యమం లోని కమ్యూనిస్టు వ్యతిరేకులు, పేటీ బూర్జువా మేధావులూ ఆబగా స్వీకరించారు. కార్మికోద్యమాన్నిరాజకీయంగానూ, సైద్ధాంతికంగానూ గందరగోళపరచే, నిరాయుధం చేసే పనిని ట్రాట్స్కీయిజం ఆ విధంగా చేసింది, చేస్తున్నది.

వాస్తవానికి దూరంగా, సోవియట్ యూనియన్లో సోషలిస్టు నిర్మాణంలో వస్తున్న పరిణామాలను విస్మరించి, విపత్తును(వినాశనాన్ని) అంచనా వెయ్యడాన్ని, 'స్టాలినిస్టు అధికారస్వామ్యాన్ని' కూలదోయమని ప్రభోదించడాన్ని ట్రాట్స్కీ కొనసాగించాడు – బోల్షివిక్కుపార్టీకీ, సోవియట్ రాజ్యానికీ లెనినిస్టు నాయకత్వంపైనా ఒక సభ్యోక్తి (చిన్న చూపు) – మరొక మాటలో కార్మికవర్గ నియంతృత్వాన్ని కూలదోయడం. 1933 అక్టోబరులో వ్రాసిన ఒక వ్యాసంలో 'స్టాలినిస్టు అధికారస్వామ్యం' యొక్క పట్టు కొనసాగితే పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణ తధ్యం అని ట్రాట్స్కీ అంచనా వేశాడు:

"అడ్డంకులు లేని అధికారస్వామ్యం యొక్క మరింత అభివృద్ధి అనివార్యంగా ఆర్థిక మరియు సాంస్కృతిక వృద్ధి అంతానికి, భయంకరమైన సామాజిక సంక్షోభానికి,మొత్తం సమాజం యొక్క అదోమిఖ పతనానికి దారితీస్తుంది. కానీ ఇది కార్మికవర్గ నియంతృత్వ పతనాన్నే కాదు, అధికారస్వామ్య ఆధిపత్య పతనాన్నికూడా సూచిస్తుంది. కార్మిక రాజ్యం స్థానంలో సామాజిక ఆదికారస్వామ్యం కాదు కాని పెట్టుబడిదారీ సంబంధాలు వస్తాయి." (సోవియట్ రాజ్య వర్గ స్వభావం).

సోవియట్ ప్రభుత్వాన్ని తొలగించడం చైతన్యయుత కార్మికవర్గ అగ్రగామిదళం యొక్క చర్యగా జరగకపోతే, స్టాలినిస్టు రాజకీయ పాలన అనివార్యపతనాన్ని, దాని స్థానంలో ఫాసిస్టు – పట్టుబడిదారీ ప్రతీఘాత విప్లవం భర్తీ కావడాన్ని 1935 ఫిబ్రవరిలో ట్రాట్స్కీ ఊహించాడు, చమత్కారం కాకపోతే, మొదటగా సోషలిజం నిర్మాణ సంభావ్యతనే ఎవరైతే తిరస్కరించారో, సోషలిస్టు నిర్మాణ మార్గంలో అడ్డంకులు కల్పించడానికి (విఫలమైనప్పటికీ) ఎవరైతే ప్రయత్నించారో, సామ్రాజ్యవాద

పెట్టుబడిదారులతో భుజం భుజం కలిపి సోవియట్ రాజ్యాన్నీ, బోల్షివిక్కు పార్టీనీ ఎవరైతే దుర్భాషలాడారో,సోషలిస్టు పరిశ్రమ, వ్యవసాయం, శాస్త్ర-సాంకేతిక అభివృద్ధి, కళల, యొక్క ప్రతివిజయాన్నీ ఎవరైతే చిన్నచూపు చూసి కించపరిచారో, జపాన్ మరియు జర్మను ఫాసిస్టుల సహచరులుగా, సాధనాలుగా ఎవరి చరిత్ర అయితే ముగిసిందో ఆ, ప్రతీఘాత విప్లవ కారులైన ట్రాట్స్కీవాదులే!! ట్రాట్స్కీయిస్టు మోసం మరియు కుట్ర యొక్క తలక్రిందుల ప్రపంచంలో, ఈ నీచమైన పిరికివాళ్ళు మరియు ప్రతీఘాత-విప్లవకారులు, పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణ కార్యక్రమం యొక్క వీర సమర్ధకులు, తామే కార్మికవర్గ అగ్రగామిదళం అని తమనితాము నమ్మించుకుంటున్నారు! అదే సమయంలో లెనిన్ మార్గాన్ని అనుసరించి సోవియట్ యూనియన్ లో సోషలిజాన్ని నిర్మించడం సాధ్యమని నమ్మడమే కాకుండా అంతర్గాట్ మరియు బాహ్య ఇబ్బందుల మరియు శత్రువుల నేడుర్కొంటూ దానిని విజయవంతంగా సాధిస్తున్న బోల్షివిక్కు పార్టీని సైనికవాద పాలన (బోనపార్తిజం యొక్క పాలన)అని, దానిని తమకు తాము కార్మికవర్గ అగ్రగామిదళంగా నామకరణం చేసుకొన్న అసలైన ప్రతీఘాత విప్లవకారులైన ట్రాట్స్కీయిస్టులచే తొలగించబడకపోతే అది ప్రతీఘాత విప్లవానికి మార్గం సుగమం చేస్తుందని మనకు ట్రాట్స్కీ చెబుతున్నాడు!

"స్టాలినిస్టు రాజకీయపాలన స్థానంలో సోవియట్ ప్రజాస్వామ్యాన్ని స్థాపించడం సైనికవాదాన్ని చైతన్యయుతమైన కార్మికవర్గ అగ్రగామిదళం యొక్క కార్యాచరణ ద్వారా వస్తేనే సాధ్యం అవుతుంది, ఇతర అన్ని సందర్భాలలోనూ స్టాలినిజం స్థానంలో ఫాసిస్టు-పెట్టుబడిదారీ ప్రతీఘాతవిప్లవం మాత్రమే వస్తుంది. [(ట్రాట్స్కీ కార్మిక రాజ్యం, తెరర్మిడోర్ మరియు బోనపార్టిజం) (Trotsky, The Workers' State, Thermidor and Bonapartism).]

## విశ్వసనీయత పొందడానికి సాధనాలు సోవియట్ విజయాలు అని ట్రాట్స్కీ అంగీకారం

ఏమైనప్పటికీ, రెండవ పంచవర్ష ప్రణాళిక ముగిసేనాటికి సోషలిస్టు నిర్మాణం యొక్క భారీ, నిజంగా వీరోచితమైన ప్రపంచ-చారిత్రక విజయాలను గుడ్డివారు కూడా చూడకుండా ఉండలేరు. పెట్టుబడిదారీ ప్రపంచం మాంద్యం యొక్క సమ్మెటపోటులకు గురి అవుతూ ఉండగా పూర్తి స్థాయి ఉపాదిని సంపాదించిన ఏకైక దేశం సోవియట్ యూనియన్ లోని జీవన రంగాలు అన్నిటిలోనూ సాధించిన విజయాలను సామ్రాజ్యవాదం యొక్క తెలివైన ప్రతినిధులు కూడా అంగీకరించడం ప్రారంభించారు. సోవియట్ వాస్తవానికీ దానిని గురించిన ట్రాట్స్కీ యొక్క వర్ణనకూ మధ్య ఉన్న తీవ్రమైన వ్యత్యాసం కారణంగా అపఖ్యాతిపాలయ్యే ప్రమాదంలో ట్రాట్స్కీ ఉన్నాడు. అందుచేత, కొంత విశ్వసనీయత పొందడానికి సోవియట్ వ్యతిరేకులందరిలోనూ అతి పెద్ద వ్యతిరేకి

అయిన ట్రాట్స్కీ, సోవియట్ యూనియన్ యొక్క విజయాలను గురించి దాదాపు చురుగ్గా వ్రాయవలసి వచ్చింది, అయితే, ఇదంతా సోవియట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అబద్ధాలూ అపవాడులతో చేసే మరింత దుష్ప్రచారానికి కేవలం నాందిగా మాత్రమే. 'విప్లవానికి ద్రోహం చెయ్యబడింది' (1933) అన్న ఆయన రచనలో ట్రాట్స్కీ ఇలా వ్రాశాడు:

"పరిశ్రమలో అద్భుతమైన విజయాలు, వ్యవసాయంలో చాలా ఆశాజనకమైన ప్రారంభం,పాత పారిశ్రామిక నగరాల అసాధారణ వృద్ధి మరియు కొత్తవాటి నిర్మాణం, కార్మికుల సంఖ్యలో వేగవంతమైన పెరుగుదల, సాంస్కృతిక స్థాయి, సాంస్కృతిక డిమాండ్ల పెరుగుదల మొదలైనవి నిస్సందేహంగా అక్టోబరు విప్లవ ఫలితాలు...

"దాస్ కేపిటల్ పుటలలో కాకుండా భూఉపరితలం యొక్క ఆరవ భాగాన్ని కలిగిఉన్న పారిశ్రామిక రంగంలో విజయానికై తన పోరాటాన్ని సోఅశాలిజం ప్రదర్శించింది – తర్క శాస్త్ర పరిభాషలో కాకుండా స్టీలు, సిమెంటు, విద్యుత్ ల భాషలో ... పది సంవత్సరాలలోపే ప్రపంచ చరిత్రలోనే ఎన్నడూ జరగని దానిని ఒక వెనుకబడిన దేశం సాధించింది.

"ఇది కార్మికఉద్యమంలోని సంస్కరణ వాదులతో తగవులను కూడా ఇది ముగిస్తుంది. చిట్టెలుకలా వారు చేసే రచ్చను విప్లవంద్వారా కొత్త జీవితాన్ని ప్రారంభించిన ప్రజలు సాధించిన బ్రహ్మాండమైన పనితో మనం ఒక్క క్షణం అయినా పోల్చగలమా?... (పేజీ.16).

"కావున చాలా భావగర్భితంగా మరియు ఒక దిద్దుబాటు లేదా క్షమాపణ సంగతి అటుంచండి ట్రాట్స్కీ నుండి ఏ వివరణా లేకుండానే వచ్చిన "ఆత్మసంతృప్తి, వ్యతిరేకభావం, అసహ్యకరమైన చర్చ,అధికారస్వామ్య యంత్రాంగం", ఒక వైపున జడత్వం ద్వారా వర్గీకరించబడగా మరొకవైపున "విమర్శకు వ్యతిరేకంగా హింస," వాస్తవం నుండి చాలాదూరంగా ఉన్న "పదవీవ్యామోహపరులతోనూ రాజకీయాలుపట్టుకొని వేళ్ళాడే మాత్రమే" సిబ్బందితో ప్రజల మద్దతును కోల్పోయే, రాజ్యాధిపత్యాన్ని "చిల్లర వ్యాపారులలో, మధ్యవర్తులలో... మరియు ధనిక రైతులలో ఉన్న ప్రతీఘాత విప్లవ ధోరణులకు" కోల్పోయే ప్రమాదం ఉన్న, ఈ అధికారస్వామ్య యంత్రాంగం", అంటే బోల్షివిక్కు పార్టీ నాయకత్వం, సోవియట్ రాజ్యం, ఎలాగోలా సందర్భానికి తగినట్టు ఎదిగి "పది సంవత్సరాల కాలావధిలో కనీ వినీ ఎరుగని విజయాన్ని సాధించింది."! అన్న విమర్శను మనం చూశాము.

స్టాలినిస్టు అధికారస్వామ్యంచే ఆదేసించబడిన, మందవేయబడిన, దైన్యంగా ముఖం మాడ్చుకొని తమ తలరాతకు తలొగ్గే సోవియట్ ప్రజల రూపాన్ని ట్రాట్స్కీయిజం సాధారణంగా చిత్రిస్తుంది – ఇంకా ఈ పుస్తకం యొక్క కొన్ని పుటలలో ఇదే పుస్తకంలోని మరికొన్ని పుటలలో సహజంగానే వ్యతిరేకించిన, సోవియట్ యువకులు ఆర్థిక, సంస్కృతిక, కళారంగాలలో కార్యాచరణలో ఉరకలు వేయడాన్ని మిరుమిట్లు కొలిపే పదాలలో ఈ దిగువ విధంగా వ్రాసాడు:

"నిశ్చయంగా, యువత ఆర్థికరంగంలో చాలా చురుకుగా ఉంది. సోవియట్ యూనియన్ లోఇప్పుడు సమష్టి వ్యవసాయ క్షేత్రాలలో 12 లక్షలమంది కమ్యూనిస్టు యువత ఉంది. నిర్మాణ, కలప మరియు గనుల రంగాలలో పనిచేయడానికి, బంగారం ఉత్పత్తికి, ఆర్కిటిక్, సఖాలిన్ లేదా కొత్త నగరం కొమోసోమోల్స్క నిర్మించే క్రమంలో ఉన్న అముర్ లో పనిచెయ్యడానికి ఇటీవలి సంవత్సరాలలో లక్షలాది మంది కమ్యూనిస్టు యువ సభ్యులను సమీకరించడం జరిగింది. షాక్ బ్రిగేడ్లను, షకనోవైట్ లను, చాంపియన్ వర్కర్లను, ఫోర్ మెన్లను, దిగువస్థాయి నిర్వాహకులను కొత్తతరం ఎర్పరుస్తోంది.యువత చదువుతోంది అందులో గణనీయమైన భాగం శ్రద్ధగా చదువుతోంది. అథ్లెటిక్స్ రంగంలోని పేరాచూట్ నుండి దుమకడం, గురిపెట్టి కాల్చడం వంటి అత్యంత సాహసోపేతమైన లేదా యుద్ధం లాంటి రూపాలలో అంత ఎక్కువగా కాక పోయినా వారు క్రియాశీలంగా ఉన్నారు. ఔత్సాహికులూ, సాహసోపేతులూ అన్నిరకాల ప్రమాదకరమైన యాత్రలూ చేస్తున్నారు.

" 'మన యువతలోని ఉన్నత భాగం' 'కష్టాలు ఎదురయ్యే చోట పనిచెయ్యడానికి ఉత్సాహం చూపుతున్నారని' ప్రఖ్యాతిగాంచిన ధృవప్రాంత పరిశోధకుడు స్మిడ్ట్ చెప్పాడు. ఇది నిస్సందేహంగా నిజం..."

... వ్యక్తిగత ప్రయోజనాల కోసం వారిని ప్రత్యేకంగా లేదా ప్రధానంగా నియంత్రిస్తున్నారని చిత్రించడం యువతకు వ్యతిరేకంగా మొరటుగా అపవాదులు వెయ్యడమే.సాధారణ ప్రజలలో వారు ఉదాత్తమైన, ప్రతిస్పందించే ఔత్సాహికులు... వారి హృదయాంతరాళలో హీరోయిజంతో కూడిన సూత్రీకరించని అనేక ధోరణులు ఉన్నాయి, వాటిని ఆచరణలో పెట్టడమే మిగిలి ఉంది. ప్రత్యేకించి ఇటువంటి సరికొత్త మనోభావాలపైననే సోవియట్ దేశభక్తి పెంచిపోషించబడుతున్నది. నిస్సందేహంగా ఇది చాలా లోతైనది, నిష్కపటమైనది, మరియు చైతన్యవంతమైనది..." (అధ్యాయం 7).

## సోషలిజంపై మరిన్ని విపరీతమైన దాడులు

ఏమైనప్పటికీ ఇదంతా కూడా సోవియట్ పాలనపై ఒక దుర్మార్గపు విమర్శకు, సోవియట్ సాధించిన విజయాలను మరియు సోషలిజానికి సంబంధించిన ప్రతిదానినీ తిరస్కరించడానికి, వక్రీకరించడానికి మాత్రమే కాదు మొత్తం సోవియట్ చరిత్రనే వక్రీకరించడానికి ఇది నాంది మాత్రమే. విజయంకోసం తనపోరాటపటిమను ప్రదర్శించిన సోషలిజానికి, చరిత్రలోనే కనీ వినీ ఎరుగని విజయాలను పది సంవత్సరాలలో సోవియట్ రాజ్యం సాధించిన విజయాలకు మాటమాత్రంగా సేవచేసేటట్లు బలవంత పెట్టబడిన ట్రాట్స్కీ తన పుస్తకం లోని మిగతా భాగాన్ని సోవియట్ యూనియన్ పైనా దాని నాయకత్వం పైనా కఠినమైన విమర్శకు వినియోగించాడు. చరిత్రలోనే కనీవినీ ఎరుగని విజయాలను గురించి ఆమోదిస్తూనే 'సోవియట్ రాజ్యం తన అన్ని సంబంధాలలోనూ కమ్యూనిజానికి కాకుండా వెనుకబడిన పెట్టుబడిదారీ విధానానికి దగ్గరగా ఉన్నదని' (పేజీ 22), దిగువ దశ కమ్యూనిజాన్ని చేరుకోవడం కాకుండా సోవియట్ యూనియన్ సాధించింది ఏమిటంటే 'పెట్టుబదిదారీ విధానామ్ నుండి సోషలిజాని పరివర్తనా సన్నాహక పాలనను (పేజీ 52); ఈ పాలన పెరుగుతున్న అసమానతలను సృష్టిస్తున్నది: 'సోవియట్ యూనియన్ లో వేతన వ్యత్యాసాలు' 'తక్కువగా లేవు, పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువగా ఉన్నాయి' (పేజీ 228) అని ఆయన నొక్కిచెప్పాడు; మరియు పరిశ్రమలు 'బానిససైన్యంతో' నిండి ఉన్నాయి అని మనకు చెప్పబడింది.(పేజీ 229). సోషలిజం దిశగా ఈ పరివర్తనా పాలన అభివృద్ధి చెందకముందు, 'అధికారస్వామ్యాన్ని విప్లవ శక్తులద్వారా మాత్రమే తొలగించడం అవుతుంది కావున మరియు దాడి ఎంత తీవ్రమైనది అయితే (పేజీ 271), ఎంత రక్తపాతంతో కూడుకొన్నది అయితే అంతతక్కువగా బాధితులు ఉంటారు కావున', 'అధికారస్వామ్య నియంతృత్వానికి వ్యతిరేకంగా అక్కడ రెండవ అనుబంధ విప్లవం' ఖచ్చితంగా అవసరం(పేజీ 272). కార్మికవరం మరియు సమష్టీకరించబడిన రైతాంగ మద్దతు సంపూర్ణంగా ఉన్నందున ట్రాట్స్కీ ఉదహరిస్తున్న విప్లవకర శక్తికి అర్థం బహుశా అయితే బోల్షివిక్కు పార్టీ నాయకులకు వ్యతిరేకంగా టెర్రరిస్టు దాడులు లేదా సైనిక కుట్ర లేదా బోల్షివిక్కు పాలనను కూలదోయడానికి విదేశీ జోక్యం –లేదా వీటన్నిటి కలయిక.

ఈ పుస్తకం యొక్క పుటలలో ట్రాట్స్కీ హృదయాంతరాళలో ఏమున్నదో ఖచ్చితంగా వివరించబడింది.

## అపఖ్యాతిపాలైన 'శాశ్వత విప్లవ సిద్ధాంత పునరుద్ఘాటన

సోషలిజం వైపు పురోగమనానికి కొంతమేరకు మిగతా యూరపులో విప్లవం ముందుగా విజయవంతం కావడంపై ఆధారపడి ఉంటుంది అన్న అనివార్యప్రకతన కూడా ఉంది(పేజీ.274) – 'శాశ్వత విప్లవం' సిద్ధాంత ముసుగులో ఇటీవల కలిపిన మరియు ట్రాట్స్కీ యొక్క శాశ్వత నిస్సహాయత యొక్క తాజా రూపం. ఇది ఇలా ఉంటె, 'యూరపులోని మిగిలిన దేశాలలో విప్లవం విజయం' సాధించాక (రష్యన్) విప్లవం కాలూ చెయ్యీ ఆడక నిస్సహాయ పరిస్థితిలోకి దిగజారిపోయే పరిస్థితి ఉన్నప్పుడు అధికారస్వామ్య నిరంకుసత్వానికి వ్యతిరేకంగా

జరిగే అనుబంధ విప్లవం ఏమి సాధిస్తుందని, మనం అడగవచ్చా? (That being the case, one may be forgiven for asking- what will the "supplementary revolution against bureaucratic absolutism" achieve if the revolution is destined to vegetate and degenerate into hopelessness in the absence of "victory of the revolution in the rest of Europe"?)

ఇంకా పెట్టుబడిదారీ విధానంలో సాధించలేని కార్మికుల ఉత్పాదకతను పెంచే ప్రయత్నాలను అన్నిటిపైనా తీవ్రమైన ఖండనలు పుస్తకంలో ఉన్నాయి. అన్నివే తన వ్యత్యాసాలనూ, పీస్ వర్క్ చెల్లింపులను, సోషలిస్టు అనుసరణ ప్రయత్నాలను ట్రాట్స్కీ విమర్శిస్తాడు. ఇవన్నీ కూడా అధిక సంఖ్యాకులను (మెజారిటీని)అన్యానికి, అణచివేతకు, బలవంతానికి గురిచేసేవనీ కొద్ది మందికి అధికారాన్ని, సంతోషకరమైన జీవితాన్ని అందించేవి (పేజీలు. 244-245) అని తేలికగా ఖండించాబదినాయి. స్వప్రయోజనాలకు ప్రజలను రెచ్చగొట్టడం ఎలా ఉన్నా నిజాయితీని గురించి చెప్పనక్కరలేదు దీనివల్ల వచ్చేది పూర్తిగా అజ్ఞానం: కమ్యూనిజం యొక్క దిగువ మరియు మధ్య దశలలోని పంపిణీ నిబంధనల గురించి చర్చించిన 'గోతా ప్రోగ్రాం పై విమర్శ యొక్క సారాంశాన్ని రచయిత పూర్తిగా అర్థం చేసుకొనదమలో విఫలమైనట్లు కనిపిస్తున్నది. "పంపిణీలోని లోపాలను మరియు 'బూర్జువా హక్కు' యొక్క అసమాన్నతను తొలగించలేని సూత్రం అయిన సూత్రం ప్రకారమే దిగువదశలో ప్రతి ఒక్కరి నుండి అతని సామర్థ్యం ప్రకారం, ప్రతి ఒక్కరికీ అతను చేసిన పనిప్రకారం అన్న పంపిణీ జరుగుతుంది." (లెనిన్ రచన రాజ్యమూ మరియు విప్లవమూ)

# సోషలిజాన్ని మరియు ఫాసిజాన్ని సమానం చెయ్యడం మరియు పరాజిత భావనతో ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయేలా ప్రచారం చెయ్యడం.

సోవియట్ రాజ్యం పట్ల తనకు గల తీవ్రమైన అసహ్యం మరియు అసహ్యకరమైన ద్వేషంతోనూ, సరిదిద్దుకోలేని కక్ష సాధింపు ముఠాకార్యకలాపాలకు గాను ఆయనను బహిష్కరించాలని నిర్ణయం తీసుకొన్న బోల్షివిక్కు పాలన పట్ల బుద్ధిలేనిఆత్మాశ్రయవాదం మరియు అపరిమితమైన ప్రతీకారవాంఛతో ప్రేరేపించబడి ద్రోహానికి గురైన సోషలిజం అన్న తన పుస్తకంలోని 11వ అధ్యాయంలో "స్తాలినిజం మరియు ఫాసిజం... రెండూ అనేక విధాల అవి ఘోరమైన సారూప్యతను చూపే సమరూప ద్రుగ్విషయాలు" అని జుగుప్సాకరమైన వ్రాతలు వ్రాసాడు.

ఈ పుస్తకం యొక్క అనుబంధంలో ట్రాట్స్కీ ఈ విధంగా చెప్పాడు:

"... కార్మికవర్గం మరియు మేదావులలోని వారిసమర్ధకులతో... మన పని నిజానికి విప్లవం పైన కాక దాని దని దోచుకోనేవారిపై సందేహాలను కలిగిస్తుంది మరియు అపనమ్మకాన్ని రేకెత్తిస్తుంది. కానీ అది మనం నిర్దేసిన్చుకొన్న లక్ష్యం."

# యుద్ధంలో USSR పరాజయాన్ని అంచనావేసి USSR ఓటమికి ట్రాట్స్కీ పిలుపునిచ్చాడు.

అహంకారపూరిత మురాతత్త్వం చేతా బూర్జువా ఆత్మాశ్రయవాదం చేతా నడుపబడిన ట్రాట్స్కీ సోవియట్ రాజ్యం మరియు బోల్షివిక్కు పార్టీ యొక్క లెనినిస్టు నాయకత్వాన్ని 'స్టాలినిస్టు అధికారస్వామ్యం', 'దోపిడీదారుల కులం',నిరంకుశ పాలనా తదితర పేర్లతో సూచించేవాడు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులందరినీ ఒప్పించే విధంగా ట్రాట్స్కీ ప్రకారం ఈ పాలన ఫాసిజం కు భిన్నమైనది కాదు అనీ వారి మద్ధతుకు అర్హులు కాదు అనీ సోవియట్ పాలనపై దుష్ప్రచారం చెయ్యడం ట్రాట్స్కీ యొక్క ఈ చిత్తవైకల్యం వెనుక ఉన్నప్రయోజనం మరియు ఉద్ధేశ్యం అనడాన్ని నిరాకరించాలేము. ఫాసిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఏ యుద్ధంలోనైనా నిరుత్సాహాన్ని వ్యాప్తి చెయ్యడం ద్వారా ఈ పాలన ఓటమిని కోరుకోవడం, ఓటమికి పిలుపునివ్వడానికి ముందు చర్యమాత్రమే ఇలాంటి వైఖరికి అర్థం. అప్పుడు ఆసన్నమైన రెండవ ప్రపంచ యుద్ధం గురించి ఆయన చేసిన అసహ్యకరమైన ఈ దిగువప్రకటనలద్వారా ట్రాట్స్కీ యిజం రహస్యంగానే కాకుండా బహిరంగంగా కూడా ఈ చర్యలకు పాల్పడింది అన్నది స్పష్టం. రాబోయే యుద్ధంలో సోవియట్ యూనియన్ యొక్క సైనిక పరాజయాన్ని పగబట్టిన/ ద్రోహపూరితమైన ఆనందంతో ట్రాట్స్కీ అంచనావేస్తాడు. నిజానికి ఆటను ఇంకా చాలా దూరం వెళ్ళాడు, సైనిక పరాజయం లేని సుదీర్ఘ యుద్ధం "బూర్జువాల బోనపార్టిస్టు విప్లవానికి దారితీయాలని నొక్కిచెప్పాడు. ఇవిగో ట్రాట్స్కీ యొక్క స్వంత మాటలు:

"రానున్న గొప్ప యుద్ధం నుండి ఓటమి లేకుండా సోవియట్ యూనియన్ బయటపడగలదని మనం ఊహించవచ్చా? ఈ నిష్కపటమైన ప్రశ్నకు అంతే నిష్కపటంగా మనం సమాధానం ఇస్తాము; యుద్ధం కేవలం యుద్ధాంగానే మిగిలిఉంటే సోవియట్ యూనియన్ ఓటమి అనివార్యం. సాంకేతిక, ఆర్థిక, మరియు సైనిక దృష్టికోణంలో సామ్రాజ్యవాదం సోవియట్ యూనియన్ కన్నా పోల్చలేనంత బలంగా ఉన్నది. పశ్చిమ దేశాలలో విప్లవం ద్వారా అది నిర్వీర్యం కాకపోతే అక్టోబరు విప్లవం నుండి ఉద్భవించిన పాలనను సామ్రాజ్యవాదం తుడిచిపెడుతుంది." (ద్రోహానికి గురైన విప్లవం, పేజీ.216).

ట్రాట్స్కీ దానికి కేటాయించిన విధిరాతను సోవియట్ యూనియన్ తప్పించుకొంటే అప్పటి సంగతి ఏమిటి? మంచిది, సోవియట్ రాజ్యం విధ్వంసంతో అదే జరుగుతుంది. మనం ఎటు తిరిగినా తిప్పినా –సైనిక ఓటమి జరిగినా జరగక పోయినా – సోవియట్ యూనియన్ యుద్ధంలో బ్రతికి బట్టకట్టలేదు:

“యుద్ధం యొక్క సుదీర్ఘ స్వభావం’, ‘దాని అధికారస్వామ్య ప్రణాళికతో సోవియట్ యూనియన్ యొక్క పరివర్తనా ఆర్థికవ్యవస్థలోని అంతర్గత వైరుధ్యాలను బయటపెడుతుంది... యుద్ధం సుదీర్ఘకాలం జరిగిన సందర్భంలో ప్రపంచ కార్మికవర్గ నిష్క్రియాపరత్వంతో సోవియట్ యూనియన్ లోని అంతర్గతవిస్రుధ్యాలు బూర్జువా బోనపార్టిస్టు తరహా విప్వానికి దారితీయడమే కాదు తప్పక దారితీతాయి.” (నాల్గవ అంతర్జాతీయ సంస్థ మరియు యుద్ధం).

1940లో,– లెనినిజం పట్ల సరిదిద్దుకోలేని శత్రుత్వంతో నిండిన జీవితం – తన జీవితం యొక్క చరమదశకు దగ్గరపడుతున్న ట్రాట్స్కీ ఒక మంచి కార్యానికి తగిన ఉత్సాహంతో సోవియట్ యూనిఐయన్ ఓటమిని మరియు హిట్లర్ విజయాన్ని మరలా ఇలా అంచనా వేశాడు:

“క్రెమ్లిన్ (సోవియట్ యూనియన్) యొక్క అంతర్జాతీయ విధానం ... యుద్ధం నిర్వహించడంలో ఆసక్తులైన, నూతన కొత్త ప్రభువులచే నిర్ణయించబడిందనే వాస్తవం నుండి మనం ఎల్లప్పుడూ ప్రారంభిస్తున్నాము.”

“... నూతన పాలక కులానికి రేపటిని గురించి ఆలోచించే సామర్థ్యం ఇంకేమాత్రమూ లేదు.’మా తర్వాత ప్రళయం’... అనే పతనమైన అన్ని పాలకవర్గాల సూత్రమే దాని సూత్రం.

“యుద్ధం చాలా విషయాలను మరియు చాలామంది వ్యక్తులను కూల్చుతుంది. దాని తీవ్రమైన తీర్పినుండి తప్పించుకోవడంలో ప్రయోజనం లేదని కృత్రిమత్వం, కుతంత్రం,తప్పుడు ఆరోపణలు మరియు దేశద్రోహాలు నిరూపిస్తాయి.”(బ్రిటిష్ పెట్టుబడిదారీ పత్రికలకు స్టాలిన్ పై ప్రకటన –హిట్లర్ యొక్క అజమాయిషీ చేసేవాడు).

“అసంతృప్తితో ఉన్న కార్మికులు మరియు రైతాంగంతో మరియు తా తీసివేసిన ఎర్ర సేనతో స్టాలిన్ యుద్ధం చెయ్యలేదు.” (జర్మను-సోవియట్ పొత్తు).

“సోవియట్ యూనియన్ యొక్క ఉత్పాదకశక్తుల స్థాయి పెద్ద యుద్ధాన్ని అడ్డగిస్తుంది... ఈ వ్యవధి ముగిసేలోపు ఒక పెద్ద యుద్ధంలో సోవియట్ యూనియన్ భాగాస్వామికావడం ఏవిధంగా చూసినా అసమాన ఆయుధాలతో పోరాటాన్ని సూచిస్తుంది.”

“ఆత్మాశ్రయ కారకం , గత సంవత్సరకాలంలో అధ్వాన్నంగా మారిన భౌతిక పరిస్థితులకంటే ఏమంత తక్కువప్రాముఖ్యాత కలది కాదు...”

“విజయంపై ఏదైనా ఆశతో ఎదురుదాడిని స్టాలిన్ చెయ్యలేదు.”

"అసంఖ్యాకమైన బాధితులూ, కష్టాలతో సోవియట్ యూనియన్ యుద్ధానికి వెళితే, అధికారిక పాలన చేస్తున్న మొత్తం మోసం, దాని ఆగ్రహం, అదిచేసే హింస ఇప్పటికే ఈ శతాబ్దంలో మూడు విప్లవాలను సాగించిన ప్రజలలో అనివార్యంగా తీవ్రమైన వ్యతిరేకతను రేకెత్తిస్తుంది..."

"కొన్ని పెట్టుబడిదారీ దేశాలలో విప్లవం రాకముందే ప్రస్తుత యుద్ధం క్రెమ్లిన్ యొక్క అధికారస్వామ్యాన్ని అణచివేయ్యగలదు."

# రెండో ప్రపంచయుద్ధంలో USSR చారిత్రాత్మక విజయం ట్రాట్స్కీ అంచనాను తిరస్కరించింది

ఎప్పటిలాగే, మానవావళికి సంతోషం కలిగిస్తూ ట్రాట్స్కీ యొక్క అంచనాలన్నీ పటాపంచలయ్యాయి. నాజీల ఆకస్మిక దాడులకు ఆపాదిన్నాచదగిన యుద్ధం ప్రారంభంలోని మొదటి కొద్ది వారాలలోని ఓటముల తరువాత, సోవియట్ రక్షణ వ్యవస్థ పటిష్టమయ్యింది. ఎంతోకాలం గడవకుండానే వారు ఎదురు దెబ్బ కొట్టారు. అజేయమైనదని చెప్పబడుతున్న నాజీ సైనిక శక్తి ముందు సోవియట్ యూనియన్ పతనం అవ్వడానికి కొద్ది వారాల సమయాన్నీ ట్రాట్స్కీ మాదిరిగానే మిగతా ప్రపంచం కూడా సోవియట్ యూనియన్ కు ఇచ్చింది. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, వారి సుప్రీం కమాండరు జోసెఫ్ స్టాలిన్ నాయకత్వంలో ఎర్రసేనా, సోవియట్ ప్రజలూ ఒక్కటిగా నిలిచి నాజీలు అజేయులు అనే మిథ్య కథను బద్ధలుకొట్టారు. మాస్కో, స్టాలిన్ గ్రాడ్, కుర్స్క్ మరియు లెనిన్ గ్రాడ్ లలో జరిగిన బృహత్తర (టైటానిక్) యుద్ధాలలో సోవియట్ విజయాలను గొప్ప మరియు అద్భుతమైన మాజీ సోవియట్ ప్రజలు మాత్రమే కాదు ప్రగతిశీల మానవావళి మొత్తం కూడా ఎప్పటికీ ఆదరిస్తుంది.

"మాస్కో యుద్ధం ఒక పౌరాణిక సంఘటన... అందులో 20లక్షలకు పైగా సైనికులు, 2,500ల ట్యాంకులు, 1,800 విమానాలు, 25,000 తుపాకులు పాలుపంచుకున్నాయి. ప్రాణనష్టం భయానక స్థాయిలో ఉంది. రష్యన్లకు అది విజయంతో ముగిసింది. జర్మన్ల బ్లిట్జ్‌క్రీజ్ ప్రమాదకర దడి పూర్తి ప్రభావాన్ని వారు చవిచూశారు, వారికి నష్టాలు ఎన్ని ఉన్నప్పటికీ... సమర్ధవంతంగా ఎదురుదాడిని వారు చేయ్యగెల్గారు.జర్మనులు అజేయులు అన్న పౌరాణిక గాధను వారు నాశనం చెయ్యడం ప్రారంభించారు..." (ఇయాన్ గ్రే, స్టాలిన్ – చారిత్రక వ్యక్తి. పేజీ. 344).

స్టాలిన్ గ్రాడ్ వద్ద 1943 ఫిబ్రవరి 1న ఫాసిస్టు జనరల్ పౌలస్ మరియు ఇరవై ముగ్గురురు ఇతర జనరళ్ళు లొంగిపోవడం ప్రపంచాన్ని మంత్రముగ్దులను చేసింది. స్టాలిన్గ్రాడ్ విజయం

వీరోచితమైనది కావున అది అపురూపమైనది. వోల్గా-డాన్-స్టాలిన్ గ్రాడ్ ప్రాంతంలో నాజీల నష్టాలు 15లక్షల మంది సైనికులు, 3,500ల ట్యాంకులు, 12,000 తుపాకులు, 3,000 విమానాలు. రోజులు. వారాలలోనే దేశాలమీద దండెత్తి ఆక్రమించడానికి అలవాటు అయిన నాజీ యుద్ధ యంత్రం "జర్మను సైన్యం యొక్క పుష్పం రాలిపోయిన, గతంలో ఎన్నడూ ఇంతటి ఘోరపరాజయాన్ని చావోచూడలేదు. ఈ యుద్ధం నేపద్యంలో... స్టాలిన్ ప్రపంచం దృష్టిలో అత్యున్నత స్థానానికి ఎదిగాడు." దెఉత్స్చెర్ [(డస్చెర్, స్టాలిన్ పేజీ.472) (Deutscher, Stalin, p. 472).]. ఇప్పటి నుండి ఎర్రసేన బెర్లిన్ లో ప్రవేశానికి, 1945 ఏప్రియల్ 30న రీచ్ స్టాగ్ ముట్టడికి- అదే రోజున ఫ్యూరర్ ఆత్మహత్యకు పాల్పడడానికి దారితీసిన ఓటములు తప్ప మరేమీ జర్మనులను తొంగిచూడలేదు. ఆరు రోజుల తరువాత ఫీల్డ్ మార్షల్ కెఇటేల్ జర్మను హాయ్ కమాండ్ తరఫున వ్యవహరిస్తూ మార్షల్ జుకోవ్ కు లొంగిపోయాడు.

# స్టాలిన్ మరియు గొప్ప దేశభక్తి పూరిత యుద్ధం

ఈ విజయానికి గౌరవాన్ని సరిగ్గా సోవియట్ సైనిక బలగాలకు, దాని ప్రజల వీరోచిత త్యాగాలకు ఇవ్వవలసి ఉన్నప్పటికీ , నిజానికి బోల్షివిక్కు పార్టీ, సోవియట్ ప్రజల తిరుగులేని నాయకుడు, సోవియట్ సైనిక బలగాల సుప్రీం కమాండర్ జోసెఫ్ స్టాలిన్ కు ఒక సూచన, సంపూర్ణ నివాళి ఇవ్వకుండా ఈ అదృష్టకర సంవత్సరాల కథనం పూర్తిగాదు. గోర్బచేవ్ వంటి ద్రోహి కూడా సోవియట్ విజయాన్ని కీర్తిస్తూ "యుద్ధం జరుగుతున్న సంవత్సరాలలో జోసెఫ్ స్టాలిన్ ప్రదర్శించిన అద్భుతమైన రాజకీయ సంకల్పం, మహత్వపూర్ణ ఉద్దేశ్యం మరియు పట్టుదల, ప్రజలను క్రమశిక్షణలో ఉంచి నిర్వహించగల సామర్ధ్యం, యుద్ధంలో విజయానికి ఒక కారణం" అని తప్పక అంగీకరించవలసివచ్చింది. (1987 నవంబరు 2న అక్టోబరు విప్లవ ౭౦వ వార్షికోత్సవం సందర్భంగా మాస్కోలో జరిపిన ఉత్సవానికి సమర్పించిన నివేదిక , పేజీ. 25).

బూర్జువా రచయితే కాని నిజాయితీపరుడైన ఇయాన్ గ్రే ఈ విషయంపై ఇలా చెప్పాడు:

భారీ ఎదురుదెబ్బలు, మాస్కోకు ఎదురైనా తక్షణ ప్రమాదం చాలా మందిని కలవరపెట్టేది కానీ స్టాలిన్ పై దాని ప్రభావం 'పోరాడాలనే తన ధృఢసంకల్పాన్ని బలపరచింది. ఈ సమయంలో దేశాన్ని విచ్చిన్నం కాకుండా నిలపడంలో ఏ అంశానికి కూడా ఇంతటి ప్రాముఖ్యటలేదు." (ibid. పేజీ.335).

ఇంకా: నిజమైన అర్ధంలో ఇది ఆయన (స్టాలిన్) విజయం. ఆయన జరిపిన పారిశ్రామికీకరణ లేకుండా, ప్రత్యేకించి వోల్గా నది ఆవల తీవ్రమైన పారిశ్రామిక అభివృద్ధి లేకుండా ఈఈ యుద్ధంలో గెలిచి ఉండేవాళ్ళు కాదు. పరిశ్రమలు మూతపడకుండా పట్టణాలలో

కరువు రాకుండా నివారించడానికి ప్రభుత్వం ముడి సరకులను, ఆహారాన్ని నిల్వచేసుకోవడాన్ని సాధ్యం చేసి సమష్టీకరణ విజయానికి దోహదపడింది. ఇంకా సమష్టీకరణ తన మేచిన్ ట్రాక్టర్ స్టేషన్లద్వారా త్రాక్టర్లనూ, ఇతర యంత్రాలనూ నడపడంలో రైతులకు ప్రాథమిక శిక్షణ ఇచ్చింది." (ibid. పేజీ.419).

స్టాలిన్ పట్ల స్నేహభావం ఏమీలేని ఐజాక్ డుస్చెర్ ను ఉదహరిస్తూ ఆమోదంతో ఇంకా ఇలా కొనసాగించాడు ఇయాన్ గ్రే:

## '' 'రైతాంగాన్ని'యాంత్రిక యుద్ధతంత్రానికి సన్నాహం చేసే పాఠశాల 'సమిష్టివ్యవసాయం'..."

"యుద్ధ కాలం అంతటా రాష్యా కార్యకలాపాల యొక్కప్రతి సాఖకూ ఆయనే దర్శకత్వం వహించి నియంత్రించాడు కనుక  అది ఆయన విజయం కూడా. అతని భాద్యతల పరిదీ మరియు భారం అసాదారనమైనవి,కానీ నాలుగు సంవత్సరాల యుద్ధకాలం అంటా ప్రతి రోజూ విరామం ఎరుగకుండా  రష్యా బలగాలపైనా, సరఫరాల నియంత్రణపైనా, యుద్ధ పరిస్రమపైనా, విదేశాంగ విధానంతో సహా ప్రభుత్వ విదానామ్పైనా  తన ప్రత్యక్ష పర్యవేక్షణ చేశాడు." (ibid. పేజీలు . 419-420)

అదే రచయితా చివరగా ఇలా చెప్పాడు:

"అన్నిటికన్నా  అతని మేధాశక్తి మరియు శ్రమతో గెలిచినది స్థాయిలో వీరోచితమైనదీ అయినందున అది ఆయన (స్టాలిన్) విజయం. రష్యా ప్రజలు నాయకత్వానికి అతని వైపు చూసారు, ఆయన వారికి ఆశాభంగం చెయ్యలేదు. 1941 జులై 3, నవంబరు 6 లలో ఆయన చేసిన ప్రసంగాలు యుద్ధ పెట్టే పరీక్షలను తట్టుకోవడానికి ఉక్కు లాగా వారికి ధృఢత్వం కలిగించాయి. నగరం కోసం చేస్తున్న గొప్ప యుద్ధం సమయంలో మాస్కోలో ఆయన ఉనికి విజయానికి అతని సంకల్పాన్ని వెల్లడించింది. ఆయన... వారికి స్పూర్తిని ఇచ్చాడు, సానుకూల దిశానిర్దేసం చేసాడు. ఆయనకు వివరాల లోతుల్లోకి వెళ్ళే, విస్తృత చిత్రాన్ని దృష్టిలో ఉంచుకొనే, గతాన్ని గుర్తుంచుకొంటూనే, వర్తమానంలో మునిగి తేలుతూనే; భవిష్యత్తు కోసం నిరంతరం ఎదురు చూసే శక్తి ఆయనకు ఉంది." (పేజీ. 424).

ఏమైనప్పటికీ, స్టాలిన్ పట్ల శతృత్వాన్ని ఆయన సహజంగానే కలిగి ఉన్నప్పటికీ  యుద్ధం సమయంలో స్టాలిన్ యొక్క వాస్తవ పాత్రను ఈ విధంగా చిత్రించవలసివచ్చింది:

"యుద్ధ సమయంలో క్రెమ్లిన్ ను సందర్శించిన చాలామంది మిత్రదేశాల సందర్శకులు సైనిక, రాజకీయ లేదా దౌత్యపరమైన చిన్నా పెద్దా అనేక విషయాలపై స్టాలిన్ వ్యక్తిగతంగా అంతిమ నిర్ణయమ తీసుకోవడాన్ని చూసి ఆశ్చర్యపోయారు. అయన తనకు తానే సర్వసైన్యాధ్యక్షుడు, విదేశాంగశాఖామంత్రి, రక్షణ శాఖ మంత్రి, స్వంత క్వార్టర్ మాస్టర్, స్వంత సరఫరా శాఖ మంత్రి మరియు స్వంత్ర ప్రోటోకాల్ చీఫ్ కూడా. స్థావ్కా, ఎర్రసేన జనరల్ హెడ్ క్వార్టర్ క్రెమ్లిన్ లోని ఆయన కార్యాలయం లోనే ఉన్నాయి. ఆయన తన కార్యాలయ డస్కు నుండే అనేక యుద్ధ రంగాలలోని నాయకత్వంతో(కమాండుతో) స్థిరమైన ప్రత్యక్ష సంబంధాలను కలిగి ఉన్నాడు, తన కార్యాలయ డస్కు నుండే యుద్ధ క్షేత్రంలో పోరాటాన్ని వీక్షించేవాడు, దిశానిర్దేశం చేసేవాడు. అయన తన కార్యాలయ డస్కు నుండే, పస్చిమా రష్యా, ఉక్రెయిన్లనుండి 1,360 కర్మాగారాలను, ఫ్యాక్టరీలను ఒల్గాకు, ఉరల్స్ కు, సైబీరియాకు తరలించే, యంత్రాలనూ నిర్మాణాలనూ మాత్రమే కాక కోట్లాది మంది కార్మికులనూ వారి కుటుంబాలనూ తరలించే మరొక అద్భుతమైన కార్యాన్ని కూడా ఆయన నిర్వర్తించాడు.ఒక కార్యానికీ మరొక కార్యానికీ మధ్య రష్యాకు పాశ్చాత్య మిత్రదేశాలు అందించవలసిన అల్యూమినం లేదా రైఫిళ్ల కేలిబర్ల మరియు విమాన నిరోధక తుపాకులను (anti-aircraft guns) గురించి బీవర్బ్రూక్ మరియు హారిమన్ వంటి వారితో బెరామాడాడు; లేదా జర్మను ఆక్రమిత ప్రాంతం లోనో గెరిల్లా సైన్య నాయకులను కలిశాడు, శత్రువుయొక్క పటాలాల వెనుకతట్టున వందలాది మైళ్ళ ప్రాంతంలో నిర్వహించవలసిన దాడులను గురించి వారితో చర్చించాడు. మాస్కో యుద్ధం తీవ్రంగా జరుగుతున్నసమయంలో, మాస్కోపై హిట్లరు తుపాకులు ఘర్జిస్తున్న డిసెంబరు 1941లో రూసో-పోలిష్ ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి వచ్చిన పోలిష్ జనరల్ సికోర్స్కితో ఒక సూక్ష్మ దౌత్య ఆటను ఆడడానికి సమయాన్నికనుగొన్నాడు. వారికి (విదేశీ దౌత్యవేత్తలకూ, సందర్శకులకూ) ఆయన అతిధిసత్కారాలను సాధారణంగా అర్ధరాత్రికానీ లేదా ఉదయాన కానీ చేసేవాడు. సైనిక నివేదికలు, యుద్ధ కార్యాచరణ నిర్ణయాలు, ఆర్థిక ఆదేశాలు మరియు దౌత్యపరమైన బేరసారాలు నిండిన దినచర్య తరువాత తెల్లవారుజామున ఆయన అంతరంగికభద్రతామంత్రిత్వశాఖ NKVD యొక్క తాజా నివేదికలపై దృష్టిని సారిస్తాడు... ఆవిధంగా నాలుగు సంవత్సరాల యుద్ధ కాలంలో రోజు తర్వాత రోజు ఇలాగే ఆయన సాగిపోయాడు – ఓర్పుకి, మొండితనానికి మరియు జాగారూకతకు ఒక సూచిక/ నిదర్శనం, దాదాపు సర్వవ్యాపితుడు, దాదాపు సర్వజ్ఞుడు." (ఐజాక్ డస్చెర్ స్టాలిన్. పేజీలు. 456-457).

ఇంకా

"... ఆయనే వారి [సోవియట్ సైనికబలగాల] నిజమైన సర్వసైన్యాధ్యక్షుడు అనడంలో సందేహం ఏమీ లేదు. ఆయన నాయకత్వం ఏవిధంగానూ పౌర రాజకీయనాయకులు ఉన్నతంగా రాణించే,స్పష్టమైన వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడానికే పరిమితం కాలేదు. ఆధునిక యుద్ధం యొక్క సాంకేతిక అంశాలను అత్యంత సూక్ష్మ వివరాల వరకు ఆయన ఆసక్తితో క్షుణ్ణంగా అధ్యయనం చేయడం ఆయన పైపైన మాత్రమె అధ్యయనం చేసేవాడు కాదని నిరూపిస్తుంది. ఆయన యుద్ధాన్ని వ్యూహరచన కోణంలోనే చూశాడు... మానవ వనరుల నిల్వలనూ , ఆయుధాల సరఫరాను భద్రపరచడం, సరైన పరిమాణంలో మరియు నిష్పత్తిలో వాటిని కేటాయించడం , సరైన సమయంలో వాటిని సరైన స్థానాలకు రవాణా చేయడం, నిర్ణయాత్మక వ్యూహాత్మక నిల్వలను కూడబెట్టడం, వాటిని నిర్ణయాత్మక సమయాలలో జోక్యానికి సిద్ధంగా ఉంచడం =ఈ నిర్వహణలు ఆయన కర్తవ్యనిర్వహణలో పదింట తొమ్మిది వంతులు (ibid. పేజీ 459).

సోవియట్ పాలన పట్ల ప్రజలలో శత్రువైఖరి ఉన్నదనే భావనను కూడా డుస్చెర్ తొలగిస్తాడు:

"దేశం లోని మెజారిటీ ప్రభుత్వం పట్ల శత్రుత్వంతో ఉన్నదని ఊహించకూడదు. అదే నిజమైతే దేశభక్తి పూరిత విజ్ఞప్తులు, ప్రోత్సాహకాలు, బలవంతాలు ఏవీ కూడా హిట్లర్ గట్టి నమ్మకంతో ఆశిస్తున్న రష్యా యొక్క రాజకీయ పతనాన్ని ఆపేవి కావు. యుద్ధానికి ముందు దేశంలో చోటుచేసుకొన్న గొప్ప పరివర్తన... దేశం యొక్క నైతిక శక్తిని బలోపేతం చేసింది. తమ ఆర్థిక, సామాజిక పురోభివృద్ధి గురించిన బలమైన భావన మెజారిటీ మనస్సులో నిండిపోయింది, బయటి నుండి వచ్చే ప్రమాదం నుండి దానిని రక్షించుకోవడానికి భీకర నిర్ణయాన్ని తీసుకొంది."(ibid. పేజీ.473)

"యుద్ధ నిర్వహణలో నూతన కులీనుల యొక్క అసమర్థత", "అసంతృప్తి చెందినా కార్మికులు మరియు రైతులు, నాయకత్వం లేని సైన్యంతో యుద్ధం చెయ్యడం అసాధ్యం", ఎర్రసేన యొక్క ఆయుధాల తక్కువ స్థాయి, స్టాలిన్ "విజయంపై ఆశతో ఎదురుదాడి చెయ్యలేడు", మరియు "క్రెమ్లిన్ యొక్క అధికారస్వామ్యాన్ని యుద్ధం అణచివేస్తుంది" అని ట్రాట్స్కీ చెప్పినవన్నీ సొల్లుకబుర్లే.

అణచివేయబడడం కాకుండా మరింత బలోపేతంగా యుద్ధం నుండి సోవియట్ పాలన ఉద్భవించింది. సోవియట్ యూనియన్ పై తన యుద్ధంతో సోవియట్ పాలనను అనచివేయ్యడం కాకుండా జర్మనీ లాగానే నాజీపాలన తానే అణచివేయబడింది. ఇంకా, యుద్ధానికి ముందు ట్రాట్స్కీయిస్టుల, సామ్రాజ్యవాదుల తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొని సోవియట్

పాలన అమలుచేసిన పారిశ్రామికీకరణ మరియు వ్యవసాయ సమష్టీకరణ విధానాలు సరైనవేనని లెక్కకు మించి సోవియట్ విజయం తెలియజెప్పింది.

"స్టాలిన్ పాత్ర గురించిన నూతన ప్రశంసలు విజయపు పొంగులో పుట్టిన ఆలోచనలనుండి మాత్రమె వికసించలేదు. రష్యా మరియు ప్రత్యేకించి దాని తూర్పు ప్రాంతం యొక్క తీవ్రమైన పారిశ్రామికీకరణ లేకుండా యుద్ధంలో విజయం సాధించలేదన్నది నిజం. పెద్దసంఖ్యలో వ్యవసాయక్షేత్రాల సమష్టీకరణ లేకుండా ఆయుద్ధాలో గెలిచేవారు కాదు. ట్రాక్టరు కానీ లేదా ఏ ఇతర యంత్రాన్ని కానీ నడపలేని 1930ల నాటి మిజిక్ లు (రైతులు) ఆధునిక యుద్ధంలో ఏవిధంగానూ ఉపయోగపడేవారు కాదు. సమష్టీకరించబడిన వ్యవసాయం తన మెషిన్ ట్రాక్టర్ స్టేషన్లతో యాంత్రిక యుద్ధంలో రైతులకు సన్నాహక పాఠశాలగా పనిచేసింది. విద్య యొక్క సగటు ప్రమాణం వేగవంతంగా పెరగడం కూడా తగినంతగా తెలివైన అధికారుల మరియు సైనికుల రేష్వర్వులను సమీకరించదానికి ఎర్రసేనకు సక్తినిచ్చింది. అభివృద్ధి చెందిన దేశాలకన్నా మనం 50 నుండి 100 సంవత్సరాలు వెనుకబడి ఉన్నాము. పదేళ్ళలో మనం ఈ దూరాన్ని చక్కదిద్ధాలి. మనం సాధిస్తాము లేదా వారు మనల్ని చితకబాదుతారు – అని హిట్లర్ రష్యాను జయించడానికి బయలుదేరడానికి పదేళ్ళ ముందుగానే స్టాలిన్ సరిగ్గానే చెప్పాడు. ఇప్పుడు ఆయన మాటలను గుర్తుచేసుకొంటే నెరవేరిన ఒక అద్భుత జోస్యంగా, కార్యాచరణకు అత్యంత సమయోచితంగా ఇచ్చిన పిలుపుగా ప్రజలను మెప్పించాకుండా ఉండలేవు. నిజానికి రష్యాను ఆధునీకరించడంలో కొన్ని సంవత్సరాల ఆలస్యం గెలుపు ఓటముల మధ్య తేడాకు కారణం అయి ఉండేది." (డస్చెర్, ibid. 535).

యుద్ధం ముగిసిన తరువాత రెడ్ స్క్వేర్ లో జరిగిన విజయోత్సవం నుండి డస్చెర్ ఈ విధంగా వివరించాడు:

"1945 జూన్ 24న లెనిన్ మాసోలియం(సమాది) అగ్రభాగాన స్టాలిన్ నిలిచి, హిట్లర్ దాడి యొక్క నాల్గవ వార్షికోత్సవాన్ని సూచిస్తున్న ఎర్రసేన యొక్క గొప్ప విజయిత్సవ కవాతును సమీక్షించాడు. స్టాలిన్ ప్రక్కన ఆతని ఉపసైనికాదికారి, మాస్కో, స్టాలిన్ గ్రాడ్ మరియు బెర్లిన్ ల విజేత అయిన ఝుకోవ్ నిలిచాడు. అతనిని దాటివెళ్ళిన దళాలకు మార్షల్ రుకోవస్కీ నాయకత్వం వహించాడు. వారు కవాతు చేస్తున్నప్పుడు, పదాతిదళ అశ్వికదళ రెజిమెంట్లు మరియు ట్యాంకులు రెడ్ స్క్వేర్ మీదుగా దూసుకు వెళ్ళినప్పుడు దాని కాలిబాట మట్టిని దుమ్ములేపాయి. అది కుండపోత వర్షం కురిసిన రోజు. లెనిన్ మాసోలియం వద్ద ఉన్న స్టాలిన్ పాదాలవద్ధ హిట్లర్ సైన్యం యొక్క అసంఖ్యాకమైన బ్యానర్లను, ప్రమాణాలను పడవేశారు. ఉపమాన దృశ్యం వింతగా ఊహాత్మకంగా ఉంది...

"ఆ తరువాతి రోజున 1941లో నగరాన్ని రక్షించినందుకు గాను స్టాలిన్ మాస్కో నగర నివాళులను అందుకొన్నాడు. ఆ తరువాతి రోజున ఆయనను 'సోవియట్ యూనియన్ యొక్క హీరో' అని ప్రశంశించి, జనరలిస్మో అనే బిరుదును ప్రధానం చేసారు." (ibid. పేజీ. 534).

"ఊహించని విజం మరియు కీర్తి యొక్క ఈ రోజుల" ను గురించి డస్చెర్ చెప్పడం ఇలా కొనసాగించాడు: "జన్నాదరణ మరియు కృతజ్ఞత యొక్క పూర్తీ వెలుగులో స్టాలిన్ నిలిచాడు. ఆకస్మికంగా వచ్చినవి, నిజమైనవి, స్టాలిన్ యుగం యొక్క విజయాలను గురించి అధికారిక నినాదాల ప్రచారం ద్వారా కల్పించినవి కావు ఈ భావనలు, అవి ఇప్పుడు యువతకే కాదు పాతతరం సంసయవాదులకూ, దేశద్రోహులకూ తాజాగా కొత్త అర్ధాలను ఇస్తున్నాయి..." (ibid. పేజీ.534).

ఆ విధంగా యుద్ధం ముగింపులో ట్రాట్స్కీయిజం పూర్తిగా పరువు పోగొట్టుకొంది – పూర్తిగా దివాలా తీసింది – సమాచార బ్యూరో మరియు ప్రత్యేకించి అమెరికా నేతృత్వంలో జరిగిన కొరియా దురాక్రమణ యుద్ధ సమయంలో కమ్యూనిస్టు వ్యతిరేక సామ్రాజ్యావాద మిత్రుడు తప్ప మరేమీ కాదని పరిగణించబడింది. ఆ సమయంలో చాలామంది ట్రాట్స్కీవాదులు సోవియట్ యూనియన్ పట్ల తమకుగల వారసత్వ ద్వేషం కారణంగా జాతీయ విముక్తికోరకు మరియు సోషలిజం కొరకు పోరాడుతున్న శక్తులకు వ్యతిరేకంగా సమర్ధవంతంగా అమెరికా సామ్రాజ్యావాదం వైపు మొగ్గారు.

## విజయవంతమైన సోషలిజం ప్రతిష్టకు సామ్రాజ్యవాద ప్రతిస్పందన - ప్రచ్ఛన్న యుద్ధం

వ్యవసాయాన్ని సమశ్తీకరించడంలో, భారీ సోషలిస్టు పారిశ్రామికీకరణలో సోవియట్ యూనియన్ విజయం, విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలలో భారీ విజయాలు, కార్మికుల, సమష్టి వ్యవసాయక్షేత్రాల రైతుల జీవనప్రమాణాలు నిరంతరాయంగా పెరగడం, ఫాసిస్టు వ్యతిరేక గొప్ప దేసభాక్తియుట యుద్ధంలో దాని మకుటాయమానమైన విజయం, దాని ఫలితంగా పోలెండు, హంగరీ, చెకోస్లవేకియా, రుమేనియా, బల్గేరియా మరియు అల్బేనియాలలో జనతా ప్రజాస్వామిక ప్రభుత్వాల విజయం,సోవియట్ ప్రతిష్టను అంతకంతకూ పెంచింది. ఆత్మవిశ్వాసంతో విజయవంతంగా ముందుకుసాగుతున్న సోషలిజం దృశ్యం సామ్రాజ్యవాద బూర్జువా వర్గ హృదయాలలో భయమనే దేవుడిని ప్రతిష్టించింది, ఇది యుద్ధం నుండి బలమైన సామ్రాజ్యవాద శక్తిగా ఆవిర్భవించిన అమెరికా సామ్రాజ్యవాదం నాయకత్వంలో సామ్రాజ్యవాద పెట్టుబడిదారులు ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రారంభించడానికి, శక్తివంతమైన యుద్ధోన్మాద కూటమి నాటో (NATO)

స్థాపనకు, ఈ కూటమిలో భాగస్వామిగా పశ్చిమ జర్మనీని పునరాయుధం చెయ్యడానికి కారణం అయ్యింది.

నాటో యుద్ధోన్మాదులు సోవియట్ యూనియన్ ను ఆర్థిక దిగ్బంధంతోనూ అణు బ్లాక్మెయిల్ తోనూ బెదిరించారు. కానీ సోవియట్ యూనియన్ ను ఆర్థిక దిగ్బంధంనూ, అణు బ్లాక్మెయిల్ నూ ఒకే విధంగా ధిక్కరించింది. తన ఆర్థికవ్యవస్థను నిర్మించే, అణ్వ స్త్రాలపై అమెరికా గుత్తాధిపత్యాన్ని నాశనం చేసే తన ప్రయత్నాలను అది ద్విగుణీకృతం చేసింది. 1949 సెప్టెంబరు ఆఖరులో, చైనా విప్లవ విజయాన్ని, జన చైనా (Peoples Republic of China) ఆవిర్భావాన్ని మావో సే టింగ్ ప్రకటించిన అదే వారంలో సోవియట్ యూనియన్ తన మొదటి అణుబాంబు ప్రయోగాన్ని విజయవంతంగా ముగించిన విషయాన్ని ప్రపంచం విన్నది. స్టాలిన్ పట్ల పూర్తిగా ద్వేషంగల, స్టాలిన్ ను (dug and dreary) డగ్ అండ్ డ్రీరీ అని నీచంగా వర్ణించడానికి వచ్చిన ఏ అవకాశాన్నీ వదలుకొని ఐజాక్ డస్చెర్ వంటి ట్రాట్స్కీవాద రచయితా కూడా బలవంతంగా ఇలా అంగీకరించవలసి వచ్చింది:

"ఆయన (స్టాలిన్) కీలకమైన తన లక్ష్యాలను కొన్నింటిని సాధించాడు.యుద్ధాన్ని విస్తరించాలనే అమెరికా లక్ష్యాన్ని అరికట్టడానికి తగినంత గట్టిగానే అయన పాశ్చాత్య వత్తిళ్ళను ప్రతిఘటించాడు, సోవియట్ అణుపరిశ్రమ దూసుకుపోయి పురోగమించింది, అమెరికన్లు ఈ ఘనతను సాధించిన కొద్ది కాలానికే 1953లో తన మొదటి హైడ్రోజెన్ బాంబును ఉత్పత్తిచేసింది. 1948-49 నాటికి యుద్ధానికి ముందునాటి ఉత్పత్తి స్థాయికి చేరుకొన్న సోవియట్ ఆర్థిక వ్యవస్థ లోని ప్రాథమిక రంగాలు స్టాలిన్ చివరి సంవత్సరాలకు 50 శాతం పైగా పెరిగాయి. సోవియట్ యూనియన్ యొక్క ఆధ్నికీకరణా మరియు నగరీకరణా వేగవంతం చెయ్యబడ్డాయి. 50ల ప్రారంభం లోనే దాని నగర జనాభా రెండున్నర కోట్లకు చేరుకొంది, సెకండరీ స్కూళ్ళూ, విస్వవిధ్యాలయాలూ 1940 ముందుకంటే రెండు రెట్లు ఎక్కువ వుధ్యార్థులకు భోదిస్తున్నాయి. ప్రపంచ యుద్ధ సిదిలాలనుంది బయటపడి రష్యా యొక్క పారిశ్రామిక మరియు సైనిక ఔన్నత్యాన్ని పునరుద్ధరించడానికి పునాదులను తిరిగివేశారు, ప్రస్తుతం ఇది ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచేలాఉంది." (స్టాలిన్, పేజీలు 585-586).

ఇంకా కొన్ని పేజీల దిగువన, డస్చెర్ ఇలా గమనించాడు:

"... 'స్టాలిన్ రష్యాను చేక్కనాగాలితో ప్రారంభించి ఆటం బాంబుల గుట్టలను సమకూర్చి వదలి వెళ్ళాడు... స్టాలిన్ పాలన యొక్క ఈ సమీక్ష అతని విజయానికి నివాళి." (ibid. పేజీ 609). డస్చెర్ ఉదాహరించిన ఈ మాటలు స్టాలిన్ ను సంస్మరిస్తూ మాంచెస్టర్ గార్డియన్ లో ఆయన స్వయంగా వ్రాసిన 1953 మార్చి 6న ప్రచురించిన వ్యాసం నుండి ఉదాహరించాబడ్డాయి.

అక్టోబరు విప్లవం యొక్క వారసత్వంగా వచ్చిన సోషలిస్టు ఆర్థిక సంబంధాల పునాదులపై వాటంతట అవే పై విజయాలు వచ్చాయనీ నాయకత్వం కారణంగా కాదని వాస్తవానికి బుద్ధిమాంధ్యం ఉన్న ట్రాట్స్కీయిస్టులు మాత్రమే వాదించగలరు.సరైన నాయకత్వం లేకుండా అటువంటి విజయాలేవీ రావు. ఎ అగాధం రెండు కాలాలనూ విభాజిస్తుందో గుర్తించడానికి ఎవరైనా 1950ల మధ్యకాలం వరకూ సోవియట్ యూనియన్ లో ఉన్న నాయకత్వాన్ని, నాయకత్వం అనుసరించిన విధానాలను, వాటి పరిణామాలను, ఈవిధానాల విజయాలను, పార్టీ 20వ మహాసభ (1956) నుండి సోవియట్ యూనియన్ విచ్ఛిన్నానికి కారణమైన 1991 ఆగస్టు తిరుగుబాటు వరకు అధికారంలో ఉన్న నాయకత్వాన్నీ ఆది అనుసరించిన విధానాలను, పరిణామాలను పోల్చి చూడాలి. "శిధిలావస్తలో సోవియట్ యూనియన్ ను స్టాలిన్ కనుగొన్నాడు, దానిని సూపర్ పవర్ గా వదలి వెళ్ళాడు, గోర్బచేవ్ సూపర్ పవర్ ను వారసత్వంగా పొందాడు దానిని శిధిలావస్తలో వదలి వెళ్ళాడు" అని స్టాలిన్ కు మిత్రుడేమీ కాని పూర్తిగా స్టాలిన్ వ్యతిరేక 'చరిత్రను తీర్పు చెప్పనివ్వండి' (Let history judge) పుస్తక రచయితా రాయ్ మెద్వెదేవ్ చెప్పాల్సివచ్చింది.

## కృశ్చెవైట్ రివిజనిజం విజయం మరియు ట్రాట్స్కీయిజం యొక్క పునరుత్తానం

ఆవిధంగా, సోషలిస్టు నిర్మాణం యొక్క లెనినిస్టు మార్గాన్ని సిరోదార్యంగా నిలకడగా అనుసరించిన ఫలితాలైన అది సాధించిన భారీ విజయాల దృష్ట్యా శ్రమజీవులు సోవియట్ యూనియన్కూ దాని నాయకత్వానికీ వ్యతిరేకంగా ట్రాట్స్కీయిస్టుల వెర్రికూతలను పూర్తిగా తిరస్కరించారు. ఏమైనప్పటికీ, సోవియట్ యూనియన్ లో స్టాలిన్ మరణానంతరం కృశ్చవైట్ రివిజనిజం విజయంతో ఇదంతా మారిపోయింది. సోషలిజాన్ని అణగదొక్కాలనే, సామ్రాజ్యవాదంతో కలిసికట్టుకట్టాలనే, తిరిగి పెట్టుబడిదారీ విధానానికి మళ్లే మార్గంలో సుదీర్ఘ ప్రక్రియను ప్రారంభించాలనే తన కోర్కెతో, లెనిన్ మరణానంతరం మరియు సోషలిస్టు నిర్మాణం మరియు వ్యవసాయ సమష్టీకరణ అంశంపై లెనినిస్టు పంధా విజయానికై జరిగిన తీవ్ర పోరాటంలో అత్యంత ప్రముఖ ప్రతినిధి అయిన, ఎవరిపేరైతే సోవియట్ యూనియన్లో సోషలిజం నిర్మాణంతో చెరగని మరియు విడదీయరానివిదంగా ముడిపడి ఉందో, ఆ జోసెఫ్ స్టాలిన్ పై వ్యక్తిగత దాడి చెయ్యకుండా ఆయన పరువు ప్రతిష్ఠలను భగ్నం చెయ్యకుండా కృశ్చవైట్ రివిజనిజం ఒక్క అడుగు కూడా ముందుకు వెయ్యలేదు. అందుకనే 1956లో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 20వ మహాసభకు రహస్య నివేదిక అని పిలువబడుతున్న ఆయన ప్రసంగంలో స్టాలిన్ పై కృశ్చెవ్ యొక్క దాడి. స్టాలిన్ యొక్క వ్యక్తిపూజ అని ఆరోపించబడుతున్న, మొత్తం యాదృచ్చికంగా లెనినిజం పేరున, నిజమైన లెనినిస్టు

నిబంధనలకు తిరిగిరావాలనే ఉద్దేశ్యంతో అని చెబుతున్న ఈ దాడితో కృశ్చెవ్ యొక్క చివరి వారసుడు గోర్బచెవ్ యొక్క ప్రేమ మరియు సున్నితమైన సంరక్షణ కింద ,పండిన పెట్టుబడిదారీ ఫలాలను తెచ్చిన సుదీర్ఘ ఆర్థిక రాజకీయ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. నేను ఈ అంశంపై ఇక్కడ మరింత ముందుకు పోలేను. ఈ అంశంపై నా రచన 'పెరిస్త్రోయికా ద కంప్లీట్ కొలాప్స్ ఆఫ్ రివిజనిజం'లో మరింత లోతుగా వివరించాను.

1920ల మధ్య నుండి ట్రాట్స్కీయిస్టులు సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా గద్దించి చెబుతున్నవాటికి స్టాలిన్ పై కృశ్చెవ్ యొక్క దాడి కొంత పునరావలోకన విశ్వసనీయతను తెచ్చింది. కృశ్చెవ్ మరియు అతని వారసుల ఆధ్వర్యంలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ, తూర్పు యూరపు లోని మరియు ఇతర దేశాలలోని రివిజనిస్టు పార్టీలు నిజంగానే దిగజారడం ప్రారంభం అయ్యింది. చాలాకాలంగా మరలా మరలా చేస్తున్న 1923 తరువాత సోవియట్ కమ్యూనిస్టు పార్టీని దిగజారడం పీడిస్తున్నదని, Thermidor గురించి ట్రాట్స్కీయిస్టులు చేస్తున్న రోదనలకు కొంత యోగ్యత వచ్చింది.

## ప్రతి ప్రతీఘాత విప్లవాన్నీ ట్రాట్స్కీయిజం సమర్థించింది

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 20వ మహాసభలో రివిజనిజం విజయవంతం అయిన అనంతర కాలంలో దాని ప్రత్యక్ష ప్రేరణలో, సామ్రాజ్యవాద సంస్థలతో, ప్రసార మాధ్యమంతో, మరియు చర్చితో సన్నిహిత సమన్వయంతో వ్యవహరిస్తూ కొన్ని జనతా ప్రజాస్వామిక దేశాలలో కార్మికవర్గ పార్టీలలోపలే బూర్జువా-జాతీయవాద ధోరణులు తెరపైకి వచ్చాయి. అనేక చోట్ల, ప్రత్యేకించి హంగరీలో ఇవి ప్రతీఘాత విప్లవ తిరుగుబాట్లకు దారితీశాయి. ఈ తిరుగుబాటులు సోషలిజానికీ కార్మికవర్గ పాలనకూ వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడిన ప్రతి చోటా ట్రాట్స్కీవాదులు ఊహించినట్లుగానే సామ్రాజ్యవాద ప్రగతినిరోధకుల, ప్రతీఘాతవిప్లవం మరియు మతతత్వ ఫాసిజం వైపు ఉన్నారు. ట్రాట్స్కీవాద 11వ ప్రపంచమహాసభ ఈ దిగువ పేర్కొన్న ప్రకాశవంతమైన పదజాలంలో సి ఐ ఎ –వేటికన్ ప్రోత్సాహిత హంగరీ ప్రతీఘాత విప్లవానికి నివాళులు అర్పించింది:

"1956 అక్టోబరు-నవంబరు హంగరీ విప్లవం అధికారస్వామ్య రాజకీయ వ్యతిరేక విప్లవ మార్గంలో పూర్తి స్థాయిలో చాలా దూరం వెళ్ళింది." (ఇంప్రెకార్, 1979 నవంబరు).

1940 వరకూ ట్రాట్స్కీ యొక్క నమ్మకమైన అనుచరుడిగా ఉన్న అమెరికన్ ట్రాట్స్కీవాది జేమ్స్ బర్న్హాం 1950 నుండి 'తూర్పు యూరపు లోని జనతా ప్రజాస్వామిక ప్రభుత్వాలను ఆస్థిరపరచే, 'బందీ దేశాల విముక్తి చేసే' అమెరికా విధానాన్ని బహిరంగంగా సమర్ధించాడు.

## ట్రాట్స్కీయిజం మరియు చెకొస్లవేకియా ప్రతీఘాత విప్లవం

పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ పుమరియు బహుళపార్టీ బూర్జువా ప్రజాస్వామ్యం లక్ష్యంగా ఎక్కుపెట్టబడిన సంస్కరణ యొక్క మందగమనానికి అసంత్రుప్తులైన చెకొస్లవేకియాలోని తీవ్రమైన రివిజనిస్టులు డూబ్చెక్ నాయకత్వంలో ప్రాగ్యూ స్ప్రింగ్ అని పిలువబడుతున్న తిరుగుబాటును ప్రారంభించినప్పుడు తమ లక్ష్యం "మార్క్సిజాన్ని స్టాలినిస్టు అధికారస్వామ్య వక్రీకరణలనుండి విముక్తి చెయ్యడం" అని మరియు కమ్యూనిస్టు ఉద్యమానికి మానవతా వాద రూపాన్ని రూపొందించడమనీ అలంకార యుక్తమైన పదజాలంలో ప్రకటించారు. పైకి ఆకర్షనీయంగా కనపడుతున్న ఈ నినాదాల అర్ధం 1989 నాటికి స్పష్టంఅయ్యింది. సామ్రాజ్యవాదం యొక్క మరియు దాని ఆధ్యాత్మిక హస్తం వేటికన్ ల మృదువైన దయతో పోలెండు, హంగరీలలోని కమ్యూనిస్టు పార్టీల పరిసమాప్తి, ఆదేశాలలో మిగిలిఉన్న ప్రణాలికాబద్ధ ఆర్థికవ్యవస్థను కూల్చి వెయ్యడం మరియు పెట్టుబడిదారీ విధానంలోకీ, బూర్జువా ప్రజాస్వామ్యం లోకీ మునగడం అప్పటికి స్పష్టంగా కనిపించింది. పార్టీ నాయకులకు వ్రాసిన ఒక లేఖలో పోలెండు, హంగరీల లోని సంస్కరణలను ఖండించవద్దని వారిని డ్యూబ్ చెక్ వేడుకున్నాడు. "పోలెండు లోని సాలిదారినోస్ తోనూ... హంగరీ లోని డెమోక్రటిక్ ఫోరం తోనూ... చెకొస్లవేకియా లోని చాప్టర్ 77 తోనూ" అంటే పెట్టుబడిదారీ పునరుద్ధరణ శక్తులతో పశ్చిమ యూరపు కూడా చర్చలు ప్రారంభించాలని పిలుపునిచ్చిన అతని సహయోగి జిరి పెలికాన్ (Jiri Pelikan) కూడా అలాగే చేశాడు, ఆ తరువాత 1968లోనూ ఆ తరువాత 80ల లోనూ మరియు ఈ దశాబ్దం ప్రారంభం లోనూ ట్రాట్స్కీ వాదులు వారి లక్షణానికి తగ్గట్లు ప్రతీఘాత విప్లవ శక్తులవైపుననే కనపడతారు.

కమ్యూనిస్టు వ్యతిరేక చాప్టర్ 77లోని అత్యంత క్రియాశీల సభ్యులలో ట్రాట్స్కీ వాది పీటర్ ఉహి ఒకడు. 1988 అక్టోబరు 15న చాప్టర్ 77 ప్రముఖులూ మరియు ఇతర ప్రతిపక్షసమూహాలు పౌర స్వేచ ఉద్యమం యూక ఒక ప్రణాళికపై సంతకం చేశారు. ఇతర విషయాలతోపాటు "ఆర్థిక మరియు రాజకీయ బహుళత్వాన్ని" – "కేంద్రీకృత అధికారస్వామ్య కాడి" కింద నుండి వ్యాపారాన్ని విముక్తి చెయ్యడాన్ని. "కళానైపుణ్య వాణిజ్య పరిశ్రమలలో, చిన్న మరియు మధ్యతరగతి వాణిజ్యంలో" ... ప్రైవేటు సంస్థల సంపూర్ణ పునఃస్థాపనను, మరియు "చెకోస్లావేకియా ఆర్థికవ్యవస్థను... సహజ మార్గంలో శ్రమ యొక్క అంతర్జాతీయ విభజన ఆధారంగా ప్రపంచ

ఆర్థికవ్యవస్థతో  ఏకీకరణను" ఆ ప్రణాళిక డిమాండు చేసింది. అంటే ఆ ప్రణాళిక పెట్టుబడిదారీవిధానం మరియు బూర్జువాప్రజాస్వామ్యాల పునరుద్ధరణకు ఉద్దేశించినది. వెల్వెట్ ప్రతీఘాత విప్లవం పట్ల తన సానుభూతిని వ్యక్తం చేస్తూనే దానికి తన సంతకాన్ని జత చెయ్యడం సముచితమైనదని ఉహి తీర్పు చెప్పలేదు, "లిబరల్ డెమొక్రటిక్ మరియు హద్దులు లేని నిరంకుశత్వం" అని విమర్శించాడు కూడా. ముక్తాయింపు ఏమిటి? దానిని ఖండించడానికీ మరియు దానినుండి తననుతాను విడగొట్టుకోవడానికి బదులుగా, సామ్రాజ్యవాద దేశాలలో మోసపూరిత వాటా యాజమాన్య ప్రజాస్వామ్యం  పుష్కలంగా ఉన్నట్లుగా "పెద్ద సంస్థలలో కార్మికుల నియంత్రణను కోరుతూ ద్మాన్డును" అందులో చేర్చినందుకు గాను ఆయన దానిని ఆహ్వానించాడు.

ప్రతీఘాత విప్లవం విజయవంతమై పై ప్రణాళిక అమలు జరిగిన తరువాత ఉహి ఈ విధంగా చెప్పాడు:

"ట్రాట్స్కీ యొక్క రాజకీయ విప్లవ సిద్ధాంతం ఎంతమేరకు సమర్థించబడిందో ఎవరైనా చర్చించవచ్చు. చేకోస్లొవేకియాలోని వాస్తవం ఈ సిద్ధాంతానికి చాలాదగ్గరగా ఉన్నదని  నేను అనుకొంటున్నాను."

ఈ రాజకీయ విప్లవాన్ని మరియూ ఈ కమ్యూనిస్టు వ్యతిరేక సంకీర్ణం యొక్క కూర్పును ఇలా వివరించాడు: "తాము కమ్యూనిజానికి, స్టాలినిజానికి, అధికారస్వామ్యానికి వ్యతిరేకమని ప్రజలు చెప్పగలిగినంత కాలం, అప్పుడు అందరూ ఏకీభవిస్తున్నారు." (ఇంప్రెకార్ సంఖ్య. 304, 1990,  పేజీ.26).

ఇంకా: "రాజకీయ విప్లవం దిశగా ఒక ముందడుగును చాప్టర్ 77లో చూసినవారు అక్కడ ఉన్నారు –వారిలో నేను ఒకడిని; క్రీస్తు వాక్కును ప్రచారం చెయ్యడంగా దానిని ఇతరులు చూశారు. ఇది ఓర్పుకు నిజమైన ప్రయోగశాల." (ఇంప్రెకార్ సంఖ్య. 300, 1990,  పేజీ.8).

బెల్జియన్ కమ్యూనిస్టు పార్టీ (PTB) అధ్యక్షుడైన కామ్రేడ్ లూడో మార్టిన్ తన పుస్తకం వెల్వెట్ ప్రతీఘాత విప్లవంలో దీనిపై సరైన వ్యాఖ్యలే చేశాడు. ఈ విషయాలను లోతుగా తెలుసుకోవాలనుకొంటున్న పాఠకులకు నేను ఆ పుస్తకం చదవమని సిఫార్సు చేస్తున్నాను.

"సోషలిజాన్ని(అది బలవంతంగానూ శక్తివంతంగానూ ఉన్న సోషలిజం అయినా లేదా క్షీణించి అనారోగ్యంతో ఉన్న సోషలిజం అయినా) కూలదోసి, దానిని ధ్వంసం చెయ్యడానికి CIA (అమెరికా గూఢచారసంస్థ) ఎజంట్లూ, సోషల్ డెమొక్రాట్లూ అందరూ కలిసికట్టుగా ఉన్నారు. అధికారస్వామ్య వ్యతిరేక, రాజకీయ విప్లవం అని పిలువబడే దానిని గురించి పెట్టుబడిదారీ

విధాన పునరుద్ధరణ కొరకు వామపక్ష పదజాలం ముసుగు తప్ప మరేమీ కాదని ఎల్లప్పుడూ భావించబడుతున్నట్లుగానే మారిన తమ రాజకీయ ఆందోళనకు మద్దతుగా పదే పదే ట్రాట్స్కి కొటేషన్లను తెచ్చుకొనే నకిలీసోషలిస్టుల పట్ల వారు గొప్ప సహనాన్ని చూపుతారని ప్రత్యేకంగా చెప్పవలసినపనిలేదు. 'స్టాలినిస్టు అధికారస్వామ్యానికి' వ్యతిరేకంగా తన 'రాజకీయ విప్లవానికి' ఆవిధంగా ట్రాట్స్కీయిజం చేరుకొంది!!

1990 ఘటనలను "రాజకీయ జీవితం లోకి (రాజకీయాలలోకి) తూర్పు దేశాలనుండి కోట్లాదిమంది ప్రజల ప్రవేశం" అని బెల్జియన్ ట్రాట్స్కీయిస్టు ఎర్నెస్ట్ మండేలా ఇలా స్వాగతించాడు. (ఇంప్రెకార్ సంఖ్య. 300, 1990, పేజీ.8). వాపెక్కిన మరియు ఆడంబర ట్రాట్స్కీయిస్టు పెద్ద మనుషిల ఈ అర్థంలేని అతిసయోక్తికి అర్థం కేవలం పది నెలల తరువాత 1990 నవంబరులోనే స్పష్టం చెయ్యబడింది: పీటర్ ఉహి ప్రకారం పౌర సమాజం (సివిక్ ఫోరం) నుండి సమీక్రుతులైన ప్రాంతీయ మరియు స్థానిక స్థాయిలలో బహుశా కొన్ని వేలమంది, లేదా కొన్నివందలమంది క్రియాశీల కార్యకర్తలు మాత్రమే అక్కడ ఉన్నారు".

ఇంకా: "1989 నవంబరు ఘటనలకు చాలావరకు స్పూర్తిని ఇచ్చిన విద్యార్థిఉద్యమం ఇంకేమాత్రమూ ఉనికిలో లేదు." (ఇంప్రెకార్ సంఖ్య. 319, 1990, పేజీ.4).

చేకోస్లొవేకియాలో మందేల్ కవితాత్మక పూట పూసిన 'రాజకీయ జీవిత ప్రవేశం' పేరుమోసిన CIA (అమెరికా గూఢచారసంస్థ) ఏజంటు హేవేల్ నాయకత్వం లోని పౌర సమాజంను (సివిక్ ఫోరంను) ప్రజాబాహుళ్యం అనుసరిస్తున్న సమయంలో జరిగింది. CIA (అమెరికా గూఢచారసంస్థ) ఆర్థిక సహకారంతో నడుస్తున్న స్వేచ్ఛా యూరపు రేడియో (ఫ్రీ యూరప్ రేడియో) చెకొస్లవేకియా విభాగపు ఉన్నతాధికారి పావెల్ పెచ్ చెక్ (Pavel Pechacek) ఇసందర్బంలో చెప్పింది ఇదీ:

"మేము ఎల్లప్పుడూ ముఖ్యపాత్ర పోషించాము. బ్రాటిస్లావా లోని విథ్యార్థి తిరుగుబాటు నాయకుడు చెప్పిన దాని ప్రకారం స్వేచ్ఛా యూరపు రేడియోనే (ఫ్రీ యూరప్ రేడియోనే) నిప్పును రాజేసింది.ఇప్పుడు ప్రభుత్వంలో భాగస్వాములైన, అనేక సంవత్సరాలుగా స్వతంత్ర పత్రికారులుగా మాకోసం పనిచేసిన హావెల్, కమోగురాస్కీ, దిఎంస్టైబైఇర్ లతో మాకు ఎల్లప్పుడూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయి."

చెకోస్లొవేకియాలోని "ప్రజా బాహుళ్యంలో రాజకీయ జీవన చైతన్యాన్ని మేల్కొలిపిన వారు వీరే – హవెల్స్, పెచాచెక్స్. పెట్టుబడిదారీవిధాన పునరుద్ధరణకోసం పౌర సమాజం (సివిక్ ఫోరం) గట్టిగా కట్టుబడి ఉన్నాడని తెలిసిన, పౌర సమాజం (సివిక్ ఫోరం) అధిపతిగా

1990 నుండి ఉన్న మరియు హావెల్ కు ప్రధాన సలహాదారుగా ఉన్న వాక్లావ్ క్లౌస్, అమెరికా మాజీ అధ్యక్షుడు రోనాల్ రీగన్ మరియు బ్రిటిష్ మాజీ ప్రధాని మార్గరెట్ థాచర్ బాగా మెచ్చుకొన్న ఇరువురు బూర్జువా అర్థశాస్త్రవేత్తలైన మిల్టన్ ఫ్రైడ్ మెన్ మరియు హాఎక్ లను వ్రాతపూర్వకంగా(రికార్డులో) మెచ్చుకోవడమే కాదు అర్హత లేకుండానే మార్కెట్ ఆర్థిక వ్యవస్థ పట్ల నిబద్ధత కలిగి ఉన్నాడు" – ఇదంతా తెలిసీ కూడా 1990 మార్చి 21న బెల్జియన్ ఫైనాన్షియల్ ఎక్స్ప్రెస్ కు మండెల్ ఇలా చెప్పాడు:

"పూర్తిగా పాశ్చాత్య నమూనాకు మారడం సాధ్యమే, కానీ సోవియట్ యూనియన్, చెకొస్లవేకియా వంటి దేశాలలో పరిస్థితి ఇది కాదు." (De Financieel Ekonomische Tijd, 21.3.90).

ఇదంతా తెలిసికూడా ట్రాట్స్కీవాదులు పౌర సమాజంతో ( సివిక్ ఫోరంతో) పాటు ఎందుకు వెళ్ళారు? సోషలిజం మరియు కమ్యూనిజంల ఎదల వారికి గల సహజ ద్వేషమే ఇంర్దుకు కారణం అన్నదే జవాబు. మసకబారినా ఉహి ఈ సత్యాన్ని బయటపెట్టాడు. పౌర సమాజానికీ (సివిక్ ఫోరంకూ) హావెల్ కూ తన మద్ధతు సోషలిస్టు వ్యవస్థ యొక్క అవశేషాలను వదిలించుకోవాలనే కోరిక ద్వారా ప్రేరేపించాబడిందని ఆయన వివరించాడు!

అనేక రాజకీయ ఒడిదుడుకులూ, మానసిక వైకల్యాల తరువాత ట్రాట్స్కీయిష్టు ఉహి ఊహించని విధంగా ఏమీ కాదు కాని చివరకు నయా బూర్జువా చెకొస్లవేకియా రాజ్యంలో, 1990లో చెక్ ప్రెస్ ఏజన్సీ అధిపతిగా అతను నియమించబడి, తనకోసం చక్కని చిన్న గూడును ఏర్పరచుకొన్నాడు. పెట్టుబడిదారీ పునరుద్ధరణ యొక్క అద్భుతాలను గురించి, ఈ పునరుద్ధరణ-మీకు అంగీకారం అయితే 'అధికారస్వామ్య వ్యతిరేక విప్లవం' పట్టాలపై ఎక్కించిన 'రాజకీయ జీవితంలోకి ప్రవేశం గురించి ప్రచారం చెయ్యాలి.

క్రితం రోజుననే కార్మికుల నియంత్రణను గురించి మాట్లాడిన ఉహికి చెక్ రాజ్యం సమాజానికి ప్రాతినిధ్యంవహిస్తుందని ప్రజలకు తెలియజేసే పనిలో కొంచెం ఇబ్బంది ఉంది:

" మనం రాజ్యంపై ఆధారపడితే మనం ప్రభుత్వం సరైనది కాకపోయినా మనం ప్రభుత్వాన్ని సమర్థిస్తామని సాధారణ అవగాహన, కానీ ఖచ్చితంగా అలాగే జరగదు. వాస్తవానికి మనం ప్రభుత్వాన్ని గౌరవించాలి కానీ రాజ్యానికి, ప్రభుత్వం కన్నా ఎక్కువగా పార్లమెంటు ఎక్కువగా ప్రాతినిధ్యం వహిస్తున్నందున, సంఘర్షణ / వివాదం ఉంటే పార్లమెంటరీ కమిటీనే నిర్ణయం తీసుకోవాలి. చెక్ సమాజాన్ని గురించిన సమాచారాన్ని విదేశాలలో ప్రచారం

చెయ్యడమే మన కర్తవ్యం. ప్రస్తుతానికి రాజ్యం చెక్ సమాజానికి ప్రాతినిధ్యంవహిస్తున్నందున, ఇది దానికి సంబంధించిన విషయం. (ఇంప్రికార్, సంఖ్య. 304, 1990, పేజీ 27).

ఇందులో మూర్ఖంగా మాట్లాడడం ఏమన్నా ఉంటే అదంతా పార్లమెంటరీ విధానంలోని లోపానికే చెందుతుంది, దీని ప్రకారం చెక్ పార్లమెంటు, పెట్టుబడిదారీ చెక్ రాజ్యం పర్యాయపదాలు, ట్రాట్స్కీయిస్టు చాదస్తం ప్రకారం రాజ్యం సమాజానికి ప్రాతినిధ్యంవహిస్తుంది, 'చెక్ సమాజాన్ని గురించిన వార్తలను విదేశాలలో ప్రచారం చెయ్యడం మన కర్తవ్యం'.!! ఇది, బాగా దప్పుకొట్టిన ట్రాట్స్కీవాద "అధికారస్వామ్య వ్యతిరేక, రాజకీయ విప్లవం" యొక్క ప్రారంభం మరియు ముగింపు కూడా. ఇంతకన్నా స్పష్టంగా మరేదీ ఉండదు.

# బెల్జియన్ ట్రాట్స్కీవాది మండెల్ ఫ్రెంచి ట్రాట్స్కీవాది బ్రూయేలు ప్రతీఘాత విప్లవాన్ని మొరటుగా సమర్థించారు(రక్షించారు).

హింసాత్మక ప్రతీఘాత విప్లవం లేకుండా సోషలిస్టు దేశాలలో పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణ జరగదనే అభిప్రాయాన్ని తన మార్క్సిజం వ్యతిరేకతకూ, అసభ్య ఆర్థికవాదానికీ అపఖ్యాతిపాలైన మండెల్ రెండుదశాబ్దాలకు పైగా కలిగి ఉన్నాడు. ఈ తప్పుడు ఆధారంపై కొనసాగుతూ ఇంతకాలం అతను బహుళపార్టీల ప్రజాస్వామ్యాన్ని సమర్థించాడు (అందరికీ ప్రజాస్వామ్యం). అతని ఈ తర్కం ప్రకారం సోషలిజానికి ప్రమాదం ఏమీ లేదు, అసలు శత్రువు అధికారస్వామ్యంలో ఉంది. బహుళపార్టీల ప్రజాస్వామ్యం ద్వారా సోషలిజం ప్రజాస్వామ్య స్వభావాన్ని పొందుతుంది. ప్రభుత్వాన్ని కూలదోసి అధ్యక్షుడు సియాసేస్క్యూనూ అతని భార్య హెలీనా హత్యకు దారితీసిన 1989చివరినాటికి తిమిసోరాలో జరిగిన ప్రతీఘాత విప్లవం సందర్భంలో తిమిసోరాలో జరిగిన 'భయంకరమైన స్టాలినిస్టు నేరాలను –నేరాలే జరుగలేదని ఆతరువాత తేలిన నేరాలను ఖండించడంలో అబద్ధాలు చెప్పే సామ్రాజ్యవాద ప్రసార సాధనాలను కూడా అధిగమించాడు మండేలా. తిమిసోరాలో 70,000 నుండి 100,000 వరకు చనిపోయారనే బూర్జువా ప్రచారసాధనాల రెచ్చగొట్టే సంఖ్యలూ, సామూహిక సమాధులను గురించిన భయానక కథలూ పూర్తిగాకల్పితాలని తేలింది. కేవలం 700 మంది మాత్రమే వారుకూడా రక్షకబలగాల చేతుల్లో కాకుండా సైన్యం చేతుల్లో చనిపోయారనే దిద్దుబాటు వార్తలను లోపలి పేజీలలో అరా అంగుళం కాలంలో ప్రచురించారు.

జర్మను ప్రజాతంత్ర రిపబ్లిక్కులో జరిగిన ప్రతీఘాత విప్లవాన్ని గురించి మండేలా ఇలా ప్రకటించాడు:

“బెర్లిన్ లో జరుగుతున్నా దానివిషయంలో నాకు చాలా ఆనందంగా ఉంది. సోషలిస్టువ్యతిరేక ఉద్యమం నిజంగా బలహీనంగా ఉంది.” ఈ ‘విప్లవాన్ని’ ఆహ్వానిస్తూ “ట్రాట్స్కీ ఎప్పుడూ ఆశించినది ఇప్పుడు వాస్తవం అవుతున్నది” అని ఆయన ఆశ్చర్యానికి గురయ్యాడు.(Dans Humo, 21.12.89).

సామ్రాజ్యవాద సమూహాలలోవలే ట్రాట్స్కీయిస్టుల దృష్టిలో, గోర్బచేవ్, ఎలెత్సిన్, ట్రాట్స్కీలు విప్లవకారులు కాగా స్టాలిన్ మరియు అతని నేతృత్వంలోని బోల్షివిక్కు పార్టీ విప్లవప్రతీఘాతకులు!!

గోర్బచేవ్ యొక్క పెరిస్త్రోఇకాలో అంతర్లీనంగా ఉన్న పెట్టుబడిదారీ పునరుద్ధరణ ప్రతీఘాత విప్లవ కార్యక్రమంపై, ట్రాట్స్కీయిస్టు నాల్గవ అంతర్జాతీయ సంస్థ (నాల్గవ ఇంటర్నేషనల్)యొక్క సిద్ధాంతకర్తగా పరిగణించబడుతున్న మండెల్ అభిప్రాయాలను ఇక్కడ తిరిగి ఇవ్వడం సమంజసంగా ఉంటుంది. న్యూ టైమ్స్ పత్రిక పత్రకారునికి ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయనను ఇలా అడిగారు:

“పెరిస్త్రోయికా నిజమైన నూతన విప్లవం అని మిఖాయిల్ గోర్బచేవ్ ప్రకటించ్చినది నిజం కాదా?”

దానికి మండెల్ ఇలా బదులిచ్చాడు: “అవును,అతను నిజంగా ఆదేచేసాడు, మరియు ఇది చాలా సానుకూలమైనది. మా ఉద్యమం 55 సంవత్సరాలుగా ఈ సిద్ధాంతాన్ని సమర్తిస్తున్నది, అందుకని దానిని ప్రతీఘాత విప్లవం అని ముద్రవేశారు. సోవియట్ యూనియన్ లోని, అంతర్జాతీయ ఉద్యమంలోని ప్రజలు ఇప్పుడు నిజమైన ప్రతీఘాతవిప్లవకారులు ఎక్కడ ఉన్నారో బాగా అర్థం చేసుకొంటున్నారు.” (సంఖ్య 38, 1990, ఫ్రెంచి ప్రతి).

మరలా ఇప్పటికే ఉదాహరించ్న అదే బెల్జియన్ ఫైనాన్సియల్ పత్రికలో ఈ దిగువ విధంగా మండెల్ ఈ విధంగా తాన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.

“భారీ రాజ్య యంత్రాంగాన్ని తగ్గించాలనుకొంటున్న ధోరణికి ప్రాతినిధ్యం వహిస్తాడు సంస్కరణవాది ఎలెత్సిన్. తత్ఫలితంగా ఆయన ట్రాట్స్కీ అడుగుజాడలను అనుసరిస్తున్నాడు.” (1990, మార్చి 21).

ట్రాట్స్కీయిస్టు మండెల్ యొక్క ఈ అద్భుతమైన ఆమోదాలకు, ట్రాట్స్కీయిజం యొక్క కమ్యూనిస్టు వ్యైరేకతను, బోల్షివిజం వ్యతిరేకతన బహిరంగం చెయ్యడం సులనః చేసినందుకు ఆయనకు మనం హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాము. గోర్బచేవ్, ఎలస్టిన్, ట్రాట్స్కీ లు ఒకే సైద్ధాంతిక, రాజకీయ ముఖ కవలికలను కలిగి ఉన్నారనడం, వారందరూ పెట్టుబడిదారీవిధాన పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నారని మండెల్ చెప్పడం పూర్తిగా సరైనదే.

కరడుగట్టిన మితవాద మోనార్కిస్టు సఖరోవ్ ను "విప్లవకర ప్రగతిశీల వామపక్ష"వాదులలో ఒకడు అనీ, లితూనియాకు చెందిన బూర్జువాజాతీయవాది సజుదిస్ ను విప్లవకార ప్రజాస్వామిక మరియు జాతీయవాద ప్రజా ఉద్యమానికి ("రాడికల్ డెమోక్రటిక్ మరియు నేషనలిస్ట్ పాప్యులర్ మూవ్మెంట్") చెందినవాదు అనీ ఇంతకుముందు నీచుడైన ఇదే మండెల్ వర్ణించాడు. (ఇంప్రెకార్, సంఖ్యా.285, 1989 ఏప్రియల్ 3).

అమెరికా గూఢచార సంస్థ (CIA) మరియు వేటికన్ల మానస పుత్రిక అయిన పోలెండు లోని సాలిడారిటీ ఉద్యమాన్ని, దాని పెరుగుదలను, అది అధికారంలోకి రావడాన్ని ట్రాట్స్కీయొక్క "అధికారస్వామ్య వ్యతిరేక విప్లవం" పేరున మినహాయింపు ఏమీ లేకుండా ప్రతిచోటా ఉన్న ట్రాట్స్కీయిస్టులు అందరూ సమర్ధించారు.

"పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణ పాలనలకు నాయకత్వంవహించదానికి ట్రాట్స్కీ వచ్చాడు" అన్న తన పుస్తకం ప్రచురించబడిన తరువాత రెండు సంవత్సరాలకు ఇప్పటికే ఉదహరించబడిన ఫ్రెంచి ట్రాట్స్కీయిరస్టు బ్రూయే తూర్పు యూరపులోని ప్రతీఘాత విప్లవ ఉద్యమాలకు చప్పట్లు కొట్టాడు. 'రాజకీయ విప్లవం' యొక్క ఈ దిగువ కథనాన్ని ట్రాట్స్కీకి సరిగ్గానే ఆపాదిస్తున్నాడు.

ట్రాట్స్కీ చిత్రించినట్లు: ప్రజాస్వామ్యం, రాజకీయ పార్టీలకు స్వేచ్ఛ, అధికారస్వామ్య యంత్రాంగ నిర్మూలన, స్వతంత్ర కార్మిక సంఘాలు,విమర్శించే హక్కు,మానవ హక్కుల ఉల్లంఘనలకు ముగింపు, ఈ నేరాలకు పాల్పడినవారిని శిక్షించడం, వాక్స్వాతంత్రం, సభాస్వాతంత్రం, పత్రికా స్వేచ్ఛ అందుకోసం ఉత్తేజపరిచే పత్రికలు వంటి ప్రజాస్వామిక హక్కులను సాధించుకోవడం వంటి డిమాండ్లు కార్మికుల మరియు యువజనుల యొక్క ఈ ఉద్యమాలలో కనిపిస్తున్నాయి". (op. cit. p. 943).

# అమెరికన్ ట్రాట్స్కీవాద అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగ్ (ICL) యొక్క అధునాతన ప్రతీఘాత విప్లవ రక్షణ

వాస్తవానికి స్టాలినిస్టు అధికారస్వామ్యానికి వ్యతిరేకంగా ట్రాట్స్కీ యొక్క 'రాజకీయ విప్లవానికి' శ్రీయుత మెండెల్ మరియు బ్రూయే ల సరైన మరియు దాపరికం లేని ప్రాతినిధ్యం, ప్రతీఘాతవిప్లవ ట్రాట్స్కీయిజానికీ మరియు శాశ్వతనిస్పృహయ సిద్ధాంతానికీ ప్రచారాన్ని మరింత విజయవంతంగా నిర్వహించ గలగడానికి గాను ప్రగతిశీల కార్మికుల దృష్టిలో ట్రాట్స్కీయిజానికి కొంత విశ్వసనీయత కల్పించడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ఎప్పుడూ అప్రియమైన అంశాలను తొలగించి నివేదిస్తున్న అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు (ICL)యొక్క స్పార్టశిస్టులకు చాలా ఇబ్బందికరంగా ఉంది. అన్దుచేత సాధారణ సత్యాన్ని సూటిగా అంగీకరించినందుకుగాను మండెల్ మరియు బ్రూయేలపై వారు ఆగ్రహంతో ఎగురుతున్నారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు (ICL)యొక్క స్వంత స్థితి (విధానం) ఏమిటి? అజాగ్రత్తగా ఉన్న లేదా పైపైన పరిశీలన చేసేవారికి వారు సోషలిజం విజయాలను, సోషలిస్టు నిర్మాణాన్ని, కార్మిక రాజ్యాన్ని వారు సమర్ధిస్తున్నట్లు కనిపించవచ్చు కానీ వాస్తవం ఇది కాదు. పూర్వపు సోషలిస్టు పాలనను, ప్రత్యేకించి 'రాజకీయ విప్లవం' ద్వారా కూలదోయవలసిన 'అధికారస్వామ్యం' అని ఖండిస్తున్న 1923 నుండి 1953 వరకు సోవియట్ పాలనను దూశించడంలో వారు ఎవరికీ తీసిపోలేదు.అజాగ్రత్తగా ఉన్న క్షణాలలో తమ సహజ ముసుగును తొలగించి తమ ట్రాట్స్కీయిస్టు రాజకీయ విధానం యొక్క ప్రతీఘాతవిప్లవ సారాన్ని వెల్లడిస్తారు. ట్రాట్స్కీయిజం యొక్క అప్రియమైన అంశాలను తొలగించి నివేదించే ఏకైక ప్రయోజనం కోసం 1922 నవంబరులో వ్రాసిన ఒక వ్యాసంలో నిజం దానంతటఅదే ఈ దిగువ పదాలలో అక్షరాలా బయటకు వచ్చింది:

"సామ్రాజ్యవాద శతృవులచే చుట్టుముట్టబడిన (అదీ వెనుకబడిన) ఒక దేశంలో 'సోషలిజాన్ని' నిర్మించవచ్చు అన్న ఆలోచన మార్క్సిజం యొక్క 'జాతీయవాద వక్రబుద్ధి'."

"లెనినిష్టుఅంతర్జాతీయవాదాన్ని ఓడించి జాతీయవాద అధికారస్వామ్యాన్ని అధికారంలోకి తెచ్చిన ప్రతీఘాత విప్లవం తరువాత పుట్టుకువచ్చినదే'ఒక దేశంలో సోషలిజం' అన్న స్టాలిన్ యొక్క పిడివాదం."

ఒకదేశంలో సోషలిజం అన్నఆలోచన నిజంగా మార్కిస్జం యొక్క 'జాతీయవాద వక్రబుద్ధి' ఏనా? "లెనినిష్టు అంతర్జాతీయవాదాన్ని ఓడించి జాతీయవాద అధికారస్వామ్యాన్ని అధికారంలోకి తెచ్చిన ప్రతీఘాత విప్లవం తరువాత పుట్టుకువచ్చినదే'ఒక దేశంలో సోషలిజం' అన్న స్టాలిన్ యొక్క పిడివాదం" ఏనా? స్పార్టశిస్టులు చెప్పింది నిజమే అయితే ఈ 'జాతీయవాద వక్రబుద్ధి' యొక్క విజయాలను వారు గానీ మరి ఇతరులుగానీ సమర్ధించదానికి ఏమైనా విలువ ఉందా? మాటలలో సోషలిజంను సమర్ధిస్తున్నట్లు కనపడుతూ ఆచరణలో దానిని కించపరుస్తున్న వారు, తమ ఆట మొత్తానీ వదులుకొంటున్నారని తెలుసుకోవడానికే అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగు (ICL) యొక్క స్పార్టశిస్టులు ఈ ప్రశ్నను మాత్రమే అడగవలసివచ్చింది. ఒక దేశంలో సోషలిజం అన్న ఈ జాతీయవాద వక్రబుద్ధి స్టాలిన్ యొక్క పిడివాదం కాదనీ లెనిన్ యొక్క ఆలోచనే అనీ తెలుసుకోలేనంతగా స్పార్టశిస్టులు లెనిన్ రచనలను గురించి తెలియని అజ్ఞానులా? ఈ పిడివాదానికి ఆద్యుడైన ఆయన (లెనిన్) మాత్రమే గౌరవానికి గానీ అగౌరవానికి గానీ అర్హుడు. తాము లెనినిస్టులమని హక్కును ప్రతిపాదిస్తున్న తమ గురువు ట్రాట్స్కీకి అదే హక్కును ప్రతిపాదిస్తున్న స్పార్టశిస్టులు ఇంట అజ్ఞానులుగా ఉండకూడదు.

'కార్మికవర్గ విప్లవం యొక్క సైనిక ప్రణాళిక' అన్న 1916నాటి లెనిన్ వ్యాసాన్నీ,ట్రాట్స్కీ తన లెనినిస్టువ్యతిరేక ప్రతీఘాతవిప్లవ కరపత్రం 'నూతన పంధా' (New Course) వ్రాసున్న 1923 ప్రారంభం నాటి 'సహకారంపై' లెనిన్ వ్రాసిన వ్యాసాన్నీ వారు చదవాలి. 1922 నవంబరు 22న మాస్కో సోవియట్లో లెనిన్ చేసిన ప్రసంగంలోని ఇఇదిగువ వాక్యాలను వారు చదవాలి:

మనం రిజువారీ సమస్యల ప్రధాన భాగాన్ని చేరుకొన్నాము, డి ఒక అద్భుత విజయం. సోషలిజం అనేది సుదూర భవిష్యత్తుకు సంబంధించిన అంశం లేదా సంగ్రహ చిత్రం లేదా చిహ్నం కాదు. చిహ్నాల గురించి మన అభిప్రాయం అదే – చాలా చెడ్డది. మనం నిత్యజీవితం లోకి సోషలిజాన్ని తీసుకువచ్చాము, మరి ఇక్కడ విషయాలు/సంగతులు ఎలా ఉంటాయో చూడాలి. అదే నేటి మనకర్తవ్యం, మన యుగపు కర్తవ్యం. ఈ కర్తవ్యం ఎంత కష్టమైనది అయినా, మన గత కర్తవ్యాలతో పోల్చినప్పుడు కొత్తదే అయినా,మరియు అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ మనం అందరం ఒక్కరోజులోకాదు **అనేక సంవత్సరాలలో** నూతన ఆర్థిక విధానాల (NEP) **రష్యా సోషలిస్టు రష్యా అయ్యేలాగా** ఎంత మూల్యం అయినా చెల్లించి మనమందరం కలిసి పూర్తిచేస్తామని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఈఈ ప్రసంగాన్నిముగించడానికి నన్ను

అనుమతించండి.” (V.I.లెనిన్ సంకలిత రచనలు, సంపుటి. 33, పేజీ. 443 – వక్కాణింపు చేర్చబడింది.

దీని తరువాత స్పార్టసిస్టులకు ధైర్యం ఉంటే స్టాలిన్ చొక్కా కాలరుపై వారు కుట్టడానికి ప్రయత్నిస్తున్న ‘పిడివాదానికి’ వారు లెనిన్ ను నిందించాలి, ఈ ‘జాతీయవాద వక్రబుద్ధికి’ స్టాలిన్ ను నిందించడం కాక లెనిన్ ను ఇదించాలి.

## కమ్యూనిజం యొక్క అంతాన్ని (మరణాన్ని) సోషలిస్టు వర్కర్స్ పార్టీ (SWP) ట్రాట్స్కీవాదులు ఆహ్వానించారు.

అమెరికా గూఢచారసంస్థ CIA మరియు వేటికన్ ప్రేరేపిత హంగరీ తిరుగుబాటు నుండి చెకొస్లవేకియా లోని పెట్టుబడిదారీవిధాన పునరుద్ధరణవాద సాలిడార్నోస్క్ మరియు పౌర సంస్థ సివిక్ ఫోరంల వరకూ తూర్పు యూరపులోని ప్రతి ప్రతీఘాతవిప్లవాన్నీఉత్సాహపరచిన అతిపెద్ద బ్రిటిష్ ట్రాట్స్కీయిస్టు సంస్థ సోషలిస్టు వర్కర్స్ పార్టీ (SWP) సోవియట్ యూనియన్ (USSR) లో సోషలిజం మరణాన్ని ఉన్మాదపూరిత ఆనందంతో ఆహ్వానించింది. దాని పత్రిక సోషలిస్టు వర్కర్ ‘కమ్యూనిజం పతనం అయ్యింది. ఇప్పుడు నిజమైన సోషలిజం కోసం పోరాడండి)’ అని సంతోషంతో ప్రకటించింది. (1991, ఆగస్టు 31). స్వెర్డ్లొవ్, జేర్జిన్స్కీ మరి ఇతర ‘పూర్వపు కమ్యూనిస్టు పార్టీ చిహ్నాలను, కూల్చడాన్ని అది ప్రోత్సహించింది; మహా నేత లెనిన్ విగ్రహాన్ని కూల్చిన చిత్రాన్ని ముద్రించడం సముచితంఅని కూడా అది పరిగణించింది... ప్రతి సోషలిస్టూ సంతోషించడన్నది వాస్తవం.”

“దానినుండి మరింత ముందుకు కాదుకాని 1917 సోషలిస్టు విప్లవ స్ఫూర్తి వద్దకు సోవియట్ యూనియన్ కార్మికులను” యెల్ట్సిన్ విజయం చేర్చింది అని వాదించేవరకూ సోషలిస్టు వర్కర్స్ పార్టీ (SWP) వెళ్ళింది.

మంచిది, 1989 నవంబరు 9న బెర్లిన్ గోడ కూలిపోయినప్పటినుండి ‘కమ్యూనిజం మరణం’ ‘నిజమైన సోషలిజం’ కొరకు పోరాటం దాని బాటలో తెచ్చింది ఏమిటి? దశాబ్దాలుగా సామ్రాజ్యవాదం ఏమి కోరుకొంతున్నదో, దేనికోసం పనిచేస్తున్నదో సరిగ్గా అదే వచ్చింది. కమ్యూనిస్టు వ్యతిరేక ద్వేషం తలకెక్కిన వారుతప్ప ప్రతి తెలివైన పరిశీలకుడు సరిగ్గా ఊహించిందే జరిగింది. తూర్పు యూరపు మరియు పూర్వపు సోవియట్ యూనియన్ లోని అసంతుష్టులైన ప్రజలపైకి మార్కెట్ శక్తులను విచ్చలవిడిగా వదలడం జరిగింది. నిరుద్యోగం,

ఉత్పత్తి కుంచించుకుపోవడం, అనర్థదాయకమైన ద్రవ్యోల్బణం, జాతీయ కలహాలు, పెరుగుతున్న జాత్యహంకారం,  పెరిగింది, యూదు వ్యతిరేకత మరియు ఫాసిజం, పెరుగుతున్న నేరాలు, మాదక ద్రవ్యాల వ్యాపారం, వ్యభిచార, నల్లబజారు, ఆకలి ప్రతి చోటా విజ్రుంభించాయి. ఆహారం, గృహవసతి, విద్యుత్, బట్టలు తదితర నిత్యావసర సరకుల ధరలు ఆకాశాన్ని అంటాయి. మరొక మాటలో చెప్పాలంటే స్వేచ్చా మార్కెట్ ఆర్థికవ్యవస్థతోనూ  మరియు 'స్టాలినిస్టు అధికారస్వామ్యానికి' వ్యతిరేకంగా ట్రాట్స్కీయిస్టు 'రాజకీయ విప్లవం' తోనూ అనుబందించబడిన అన్నిరకాల స్వేచ్చలూ విచ్చలవిడిగా వదలివేయబడ్డాయి.

ఉదాహరణకు, పూర్వపు జర్మను డెమోక్రటిక్ రిపబ్లిక్కులో 1990 ప్రారంభం మరియు 1991 ఆఖరికి మధ్య మొత్తం పరిశ్రమలు అన్నీ మూతబడడంతో ఆర్థికవ్యవస్థ 20% కుంచించుకుపోయింది. 1990 మొదటి అర్ధభాగంలో పారిశ్రామిక ఉత్పత్తి భారీగా 40% పతనం అయ్యింది; అదే సంవత్సరం రెండవ అర్థ భాగంలో మరో 40% పతనం అయ్యింది! 1991 వసంతకాలం నాటికి తూర్పు జర్మనులలో మూడవవంతు ఉద్యోగాలను కోల్పోవడమో లేదా స్వల్పకాల ఉద్యోగం పొందడమో జరిగింది. 1990 జులైలో 2లక్షల 70వేలుగా ఉన్న నిరుద్యోగం 1991 చివరినాటికి 10 లక్షలకు మరియు 1992లో 15లక్షలకు చేరుకొంది.

పోలెండులో కార్మికశక్తిలో 15%నికి ప్రాతినిధ్యంవహిస్తున్న 20లక్షల మంది నిరుద్యోగులయ్యారు, నిజ వేతనాలు 30% పడిపోగా జీవన వ్యయం 40% పెరిగింది.

పారిశ్రామిక ఉత్పత్తి ఐదోవంతుకు పడిపోయిన హంగరీ మరియు చ్చేకోస్లావేకియాలలో కూడా ఇదే చిత్రం.

1985కి ముందు దిగ్గజ ఆర్థికవ్యవస్థ ఉన్న సోవియట్ యూనియన్ లో అప్పటి నుండి పారిశ్రామిక ఉత్పత్తి 40% పడిపోయింది; ద్రవ్యోల్బణం రేటు దిగ్భ్రాంతికర స్థాయిలో 2,500% వద్ద ఉంది; అమెరికా డాలరు కన్నా ఎక్కువ విలువ కలిగిఉన్న రూబుల్  ఇప్పుడు ఒక అమెరికా డాలరుకు 800 రూబుళ్ళ మారకం విలువతో కరెన్సీ నాశనం అయ్యింది.(1993, మార్చి).

కమ్యూనిజం మరణాన్ని 'నిజమైన సోషలిజం' కొరకు పోరాటంగా అమితానందంతో స్వాగతించిన అదే సోషలిస్టు వర్కర్స్ పార్టీకి చెందిన  గుండాలు అమాయక కన్యల మాదిరిగా రెండు సంవత్సరాల తరువాత మార్పులు కార్మికులను బాదిస్తున్నది వాస్తవం అని విచారం వ్యక్తంచేశారు. 1991 నవంబరులో సోషలిస్టు వర్కర్ లో వ్రాస్తూ, వారిలా చెప్పారు:

"1989 నవంబరు 9న బెర్లిన్ గోడ కూలిపోయినప్పుడు తూర్పు జర్మను ప్రజల భవిష్యత్తు సౌభాగ్యం, స్వేచ్చ, ప్రజాస్వామ్యాలతో వర్ధిల్లుతుందని ప్రసార సాధనాలు ఘోషించాయి."

చేకోస్లావాక్కులూ, బల్గేరియన్లూ, రుమేనియన్లూ తమ స్టాలినిస్టు పాలకులను త్రోసివేసినతరువాత కొద్దివారాలలో పోలులూ, హంగేరియన్లూ సంస్కరణలకోసం వత్తిడి పెంచారు."

"రెండు సంవత్సరాల తరువాత అదే రాజకీయవేత్తలు, వ్యాఖ్యాతలు మరియు పండితులు మౌనంగా ఉన్నారు. వారి అంచనాలలో ఒకాటి కూడా నిజం కాలేదు, ఎవరూ కూడా నిజమయ్యే అవకాశాన్ని సూచించడంలేదు.

"...మార్కెట్ ఆర్థికవ్యవస్థ సౌభాగ్యానికి దారితీయలేదు, కేవలం దుఃఖాన్ని మరింత పెంచింది."

అందుకు భిన్నంగా బూర్జువా రాజకీయవేత్తల మరియు ప్రచారసాధనాల ప్రతి అంచనా నిజం అయ్యింది. పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరించబడుతోంది, మరియు అందరికీ తెలిసినవిదంగానే ఈ ప్రక్రియ (స్టాలినిజానికీ మరియు నియంత్రిత ఆర్థికవ్యవస్థకు వ్యతిరేక, అధికరస్వామ్య వ్యతిరేక రాజకీయ విప్లవం ఎవరిదో వారి వామపక్ష పదజాలం మొత్తం కట్టిరించబడి ఈ పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణకు కారణమైన ఆ ట్రాట్స్కియిస్టు మందబుద్దులతో సహా) కార్మికుల కష్టం మరియు వినాశం మరియు కొద్దిమంది యొక్క అసాధారణ సుసంపంనత్స మధ్య మాత్రమే జరగగలదు. అన్ని కేంద్ర ప్రణాలికల కూల్చివేత మరియు ప్రైవేటు ఆస్థిని ప్రవేశపెట్టడంతో కూడిన ఉద్యమం పూర్వపు సోషలిస్టు దేశాలలోని కార్మికవర్గానికి షాకులు, జోల్టులు, తొలగింపులను తప్ప మరేమీ ఇవ్వలేదు.

ఎందుకంటే పోలెండ్ లోని వారి ప్రియమైన లెచ్ వాలేస్సా మరయు అతని సాలిడారిటీ ఉద్యమం, చెక్ రిపబ్లిక్కులోని హేవేల్ మరియు అతని పౌరసంస్థ సివిక్ ఫోరం, రష్యాలోని బోరిస్ ఎలేస్టిన్ తదితరులు అందరూ 'ప్రజాస్వామ్యాన్ని మరియు స్వేచ్చా మార్కెట్'ను ప్రసుసపెడుతున్న, ట్రాట్స్కియిస్టు "అధికారస్వామ్య వ్యతిరేక విప్లవం' యొక్క నాయకులే అయినందున సోషలిస్టు వర్కర్స్ పార్టీ SWP యొక్క గురువులు వారికి ఇసుమంత్రైనా సిగ్గూ, లజ్జా, సోషలిజం ఉంటే నోరుమూసుకోవాలి. తెలివిగా నోరు మూసుకొని ఉండడానికి బదులు సోషలిస్టు వర్కర్ తూర్పు యూరపు దేశాలలో మార్కెట్ ఆధారిత ఆర్థికవ్యవస్తను ప్రవేశపట్టిన ఫలితాలను సమీక్షిస్తూ స్వల్పంగా ఫిర్యాడుచేస్తున్నది ఈ విధంగా:

" ఇప్పటివరకూ ఇదీ మరియు తూర్పు జర్మనీ, పోలెండులలో అనుభవిస్తున్న దుస్థితి, వేగంగా మరియు విస్తృతంగా ప్రైవేటీకరణమరియు , ఆహారం, గృహవసతి అద్దెలపై రాయితీలను తొలగించే ప్రణాలికను ప్రతిపాదించడం నుండి రష్యా అద్యక్షుడు బోరిస్ ఎలేస్టిన్ ను ఆపలేదు."

కానీ వారు కొత్తగా స్థాపించబడిన బూర్జువా పాలనలు పూర్వపు సోషలిస్టు దేశాలలోని ఇదివరకటి పాలనతో సంబంధం ఉన్న అన్ని జాడలను, సాధనాలను, వ్యవస్థలను ధ్వంసం చెయ్యడంలో తగినంత క్షుణ్ణంగా లేవని వారు నమ్ముతున్నందున ఫలితాలపై ఇంకా సంతృప్తిగా లేనట్లు కనిపిస్తున్నది:

"ఒకప్పటి స్టాలినిస్టు పాలనలను అమలుచేసిన, సెక్యూరిటేట్, హంగేరియన్ AVO మరియు ఇతర అల్లరిమూకలు ఇంకా చట్టుపక్కల ఉన్నాయని నిరూపిస్తున్న అసహ్యించుకొన్న స్తాసి గురించిన వెల్లడింపులు లేకుండా ఒక్క వారం కూడా గడవడం లేదు"!

పైవాక్యం, సోషలిస్టు పాలనలకొరకు వారి ద్వేషం చాలా ఎక్కువగా రిజర్వు చెయ్యబడిందని వెల్లడించడమే కాక, ట్రాట్స్కీయిస్టు సంస్థలలో కార్యకర్తలనూ శ్రేణులనూ ప్రతిచోటా నింపే, పడికట్టుపదాల వ్యామోహం గల సాధారణ సైమన్లను మోసగించడానికి, పూర్వపు తూర్పు యూరపు పాలనలు స్టాలినిస్టువని అంటే లెనినిస్టువని వారిని నమ్మించడానికి చేసిన తెలివైన ప్రయత్నం కూడా. 'పెరిస్త్రోఇకా, రివిజనిజం యొక్క సంపూర్ణ పతనం' అన్న నా పుస్తకానికి వ్రాసిన ముందు మాటలో ఈ సందర్భాన్ని ట్రాట్స్కీయిస్టులకు, రివిజనిస్టులకు, మరియూ సోషల్ డెమోక్రాట్ లకు అన్వయిస్తూ నేను ఇలా చెప్పాను:

"తిరుగుబాటుచేస్తున్న ఈ పెద్దమనుషులు – ప్రత్యేకించి ప్రతీఘ్నత విప్లవకారులైన ట్రాట్స్కీయిస్టులు – తూర్పు యూరపు, సోవియట్ రాష్ట్రాలలో స్టాలినిజం పతనంగా చెప్పబడుతున్న దానికి పిచ్చి పిచ్చి వాగుడుతో సంతృప్తిలో మునిగితేలుతున్నారు. పతనమైనది రివిజనిజం మరియు పెట్టుబడిదారీ విధానానికి దాని అనివార్య దిగజారుడు. ఈ తుచ్ఛజీవులు స్టాలినిజం అని ఆరోస్తున్నది నిజానికి ఆచరణలోని లెనినిజం. సోవియట్ యూనియన్ లో లేనినిజాన్ని ఆచరించిన, నిస్సందేహంగా సోవియట్ కమ్యూనిస్టు పార్టీకి స్టాలిన్ నాయకత్వంవహించిన కాలంలోఅది 'ఆర్థిక,సామాజిక, సాంస్కృతిక,రాయబార, సైనిక అని ఏమిటి,అన్ని రంగాలలోనూ ప్రపంచ-చారిత్రిక అద్భుతాలను సాధించింది. ప్రత్యేకించి ఆ కారణంగానే పెట్టుబదిదారులందరి మరియు వారి కిరాయి యోధుల దుర్భాషలకు స్టాలిన్ పేరు నిశాని అయ్యింది. అందుచేత పతనమయ్యింది రివిజనిజం. తెలివిమాలిన, ఆలోచించలేని, అసభ్య ట్రాట్స్కీవాదులు కార్మికులను గందరగోళపరచడానికి స్తాలినిజం అన్న పదాన్ని ఒక రాజకీయ లక్షణంగా కాక ఒక తిట్టుగా వాడుతున్నప్పటికీ, దానిని who entertain mortal haired of Stalin రివిజనిస్టులకు వర్తింపజేస్తూవచ్చారు."(పేజీలు .iiiv-ix)

అన్నీ చెప్పడం , చెయ్యడం అయిపోయిన తరువాత చివరకు తూర్పు యూరపులో ప్రతీఘాతవిప్లవం సాధించినవాతితో సోషలిస్టు వర్కర్ బాగా సంతృప్తిచెందింది,

అల్పసంతోషంతో మరియు మురికి నిర్ధారణతో ఇలా ముగిస్తుంది: "1989 నవంబరులో సోషలిస్టు వర్కర్ చెప్పినది నేటికీ నిజం: తూర్పు యూరపిలోని ఉద్యమాలలో నిజంగా అద్భుతమైనది ఏమిటంటే ప్రస్తుతం తూర్పు లేదా పశ్చిమ దేశాలలో కంటే మరింత మెరుగైన స్వేచ్ఛా మరియు ప్రజాస్వామికాలు వచ్చే అవకాశాన్ని అవి పెంచుతాయి."

మరొక మాటలో చెప్పాలంటే పూర్వపు సోషలిస్టు పాలనల స్థానంలో బూర్జువా పాలనలను, స్వేచ్ఛా మార్కెట్ ను భర్తీ చెయ్యడాన్ని, దాని పరిణామాలపై సోషలిస్టు వర్కర్ లో ఈ వ్యాసాన్ని వ్రాసిన శ్రీయుత అలన్ గిబ్సన్ చాలా తెలివితక్కువగా మరియు అటువంటి స్వీయ వినాసన పద్ధతిలో విలపిమ్చడమే చాలా ఆద్భుతమైన విషయం!!

ఎలెస్టిన్ విజయం "సోవియట్ యూనియన్ కార్మికులను 1917 సోషలిస్టు విప్లవస్ఫూర్తికి దగ్గరగా తెచ్చిందని" గొప్ప ప్రతీఘాతవిప్లవ ఉత్సాహంతో 1991లో ప్రకటించిన అదే సోషలిస్టు వర్కర్స్ పార్టీ, తుచ్ఛమైన జాన్ మొలినిక్స్ కథనాల (column) ద్వారా "ఖచ్చితంగా ఎలెస్టిన్ యొక్క స్వేచ్ఛామార్కెట్ సంస్కరణల యొక్క దుర్మార్గమైన కార్మికవర్గ వ్యతిరేక స్వభావం కారణంగా అతని ప్రణాళికను బలవంతంగా అమలుచెయ్యడానికి గాను నియంతృత్వ అధికారాలకొరకు ఆసపదేలా చేస్తున్నదని తత్ఫలితంగా ఏ సోషలిస్టు కూడా ఎలెస్టిన్ ను సమర్థించకూడదని ఇప్పుడు ప్రకటిస్తున్నది." [( సోషలిస్టు వర్కర 1993 ఏప్రియల్ 10, "రష్యాలో ఇప్పుడు మనం ఏ పక్షం వహించాలి?") (Socialist Worker, 10 April 1993, "Russia: should we take sides?")

ఎలెస్టిన్ విజయం "సోవియట్ యూనియన్ కార్మికులను 1917 సోషలిస్టు విప్లవస్ఫూర్తికి దగ్గరగా తెచ్చిందనే"సాకుతో 1991లో ఎలెస్టిన్ కు మద్ధతు తెలపడం, మరియు సోషలిస్టు వర్కర్స్ పార్టీ వాక్చాతుర్యంతో తేపి పూతపూసిన అదే ప్రతీఘాత విప్లవం ప్రకటించిన ప్రణాలికను కార్యాచరణలో పెట్టడాన్ని1993 ఏప్రియల్ లో వ్యతిరేకించడం – ఇదీ సోషలిస్టు వర్కర్స్ పార్టీ యొక్క విప్లవ ప్రతీఘాత పెద్ధమనుషుల తర్కం!!

కమ్యూనిజం మరణం పట్ల హర్షం వ్యక్తంచేసిన అదే సోషలిస్టు వర్కర్ లేబర్ పార్టీ వరుసగా నాల్గావమారు ఓటమికి గురైన నేపధ్యంలో తీవ్రమైన నిరాశకు గురికావడం మరియు ఎన్నికల అనంతరం నైతికంగా దిగజారడంకన్నా మరేదీ వికారమైన సోషల్ డెమొక్రటిక్ ముఖాన్ని వెల్లడించలేదు. "మెరుగైన సమాజాన్ని కోరుకొనేవారందరికీ ఎన్నికల ఫలితాలు పెను ప్రమాదం" అని సోషలిస్టు వర్కర్ ఆక్రోశించింది.

పెట్టుబడిదారీవిధానాన్నీ దాని ప్రతినిధులనూ సోషలిస్టు వర్కర్స్ పార్టీ సమర్ధించడంలోని మొరటుతనం మరొక ట్రాట్స్కీయిస్టు ప్రతీఘాత-విప్లవ సంస్థ అయిన

అంతర్జాతీయ కమ్యునిస్టు లీగు (ICL) యొక్క స్పార్టసిస్టులు కూడా ఈ క్రింది విధంగా సరైన పరిశీలన చేసేటట్లు బలవంతపెట్టింది:

"పూర్వ సోవియట్ యూనియన్ ప్రజలకు పేదరికాన్ని, సామూహిక నిరుద్యోగాన్ని, కష్టాలను కొని తెచ్చిపెట్టిన ఎలెస్టిన్ యొక్క ప్రతీఘాత-విప్లవశక్తుల విజయంలో ప్రతి సోషలిస్టూ ఆనందించవలసిన కారణాన్నీ, నెయిల్ కిన్నోక్ గజ్జిపట్టిన పసువులను మండవేసే కార్మిక ద్రోహుల ఓటమిలో ఏడవవలసిన కారణాన్ని చూసిన ఒక సంస్థ [అంటే సోషలిస్టు వర్కర్స్ పార్టీ –హార్మాల్ బ్రార్] స్పష్టంగా గాలి దిశను చూపే వంకరపోయిన సాధనాన్ని కలిగి ఉంది..." (వర్కర్స్ హీమర్ జులై/ఆగస్టు 1993)

అదే వ్యాసంలో మరింత క్రింద అంతర్జాతీయ కమ్యూనిస్టు ఈగు (ICL) ఇలా కొనసాగించింది: తూర్పు యూరపులోనూ సోవియట్ యూనియన్ లోనూ వచ్చిన ప్రతీఘాత-విప్లవానికి అర్థం ఆదేశాల ప్రజలకు కనీవినీ ఎరుగని కష్టాలు – పేదరికం, నిరాశ్రయం, ఆకలి – మరియు రక్తశిక్త జాతీయవాద సోదరాహత్యల దాడి. భారీ నిరుద్యోగాన్ని, యూడువ్యతిరేకత యొక్క భావిసూచిక, జాతిదురహంకార మరియు ఫాసిస్టు దాడులు, మహిళా పోరాటాలపై దాడులు తూర్పు మరియు పశ్చిమ యూరపులు ఎదుర్కొంటున్నాయి... వారిని ఐక్యంగా ఉంచుతున్న సోవియట్ వ్యతిరేకతా సూత్రం ఇంకాఏమాత్రమూ వారి వైరాన్ని మౌనంగా ఉంచదు. సామ్రాజ్యవాద పాలకవర్గం స్వదేశంలో కార్మికవర్గ దోపిడీని తీవ్రతరంచేయడానికి ప్రయత్నిస్తున్నది. అదేస మయంలో 'కమ్యూనిజం చనిపోయింది', ఈ దోపిడీ మరియు అణచివేత వ్యవస్థను కూల్చే ఏ ప్రయత్నాన్ని అయినా పనికిరానిది, నేరం కూడా అని ముందుగానే ఖండించి ఈ అబద్ధాన్నికార్మికవర్గం చేతా అణగారిన ప్రజలచేతా నమ్మించడానికి ప్రయత్నిస్తున్నది.

"సోషలిస్టు వర్కర్స్ పార్టీ తనను తాను పోరాడే ప్రత్యామ్నాయంగా చెప్పుకొంటుంది. ఈ ప్రపంచంలో న్యాయం అనేది ఏమైనా ఉంటే ఈ మూడవ శిబిర (తిరుగుబాటుదారులు) ద్రోహులు ప్రజలకు తమ ముఖం చూపించడానికి సిగ్గుపడాలి! పోలెండు, తూర్పుజర్మనీల నుండి రష్యా వరకూ ఇప్పుడు తూర్పు యూరపు మరియు మాజీ సోవియట్ యూనియన్ లో విధ్వంసం సృష్టిస్తున్న ప్రతీఘాత విప్లవశక్తులను ఉత్సాహపరుస్తున్న నాయకులలో వీరు అగ్రభాగాన ఉన్నారు. మిగిలిన వామపక్షాలలో చాలామంది సోవియట్ వ్యతిరేక, ఏ ఉద్యమానికి అయినా సామ్రాజ్యవాద తోడేళ్ళతోపాటు కేరింతలుకొట్టగా సోషలిస్టు వర్కర్స్ పార్టీ అత్యంత ముదురు ప్రతీఘాత విప్లవ శక్తులకు మద్దతును ఇవ్వడమేకాదు స్టాలినిస్టు నిరంకుసత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటానికి నమూనాగా వారిని చూపింది."

“అందుచేత, ఉదాహరణకు ఆఫ్ఘనిస్తాన్ నుండి సోవియట్ విరమణన తరువాత ఇప్పుడు ఆదేశంలోని సామాజిక ప్రగతికి సంబంధించిన ఏ చిన్న ముక్కనైనా రక్తపుటేర్లలో ముంచెత్తుతున్న అమెరికా గూఢచార సంస్థ CIA నిధులు ఇస్తున్న ఇస్లామిక్ ప్రగాతినిరోధకులను ఈ క్లిఫ్ఫైట్లు (Cliffites) గొప్పగా చాటారు. మోజాహిదిన్ విజయం సోవియట్ యూనియన్ (USSR) మరియు తూర్పు యూరపులో ప్రతిచోటా రష్యా పాలనను వ్యతిరేకిస్తున్న ప్రత్యర్థులందరినీ ప్రోత్సహిస్తుందని సోషలిస్టు వర్కర (1989 ఫిబ్రవరి 4) ఉత్సాహపడింది! మితవాదులు అంటే రష్యా పాలనను వ్యతిరేకించే పెట్టుబడిదారీ ప్రతీఘాత విప్లవం ద్వారా ఆవిష్కరించబడిన దుర్మార్గపు జాతీయవాద ప్రగతి నిరోధకులూ, ఫాసిస్టు టెర్రరిస్టులూ, మహిళా ద్వేషులైన మతాదికారులూ అని ఇప్పుడు సోషలిస్టు వర్కర్స్ పార్టీ సంతోషించాలి.” (ibid.)

కమ్యూనిస్టు వ్యతిరేక సోషల్ డెమొక్రసీ యొక్క క్రియాశీల విభాగంగా ప్రతిచోటా పనిచేస్తూ ఉన్న ట్రాట్స్కీయిస్టుల మాదిరిగానే, సోషలిస్టు వరర్స్ పార్టీ స్వతంత్రంగా నిర్వహించబడుతూ ఉండవచ్చు, కానీ దాని కార్యక్రమం మరియు రాజకీయ, సైద్ధాంతిక ముఖలక్షణంలో సోషల్ డెమొక్రటిక్ లేబర్ పార్టీ నుండి విడిగా గుర్తించలేము.

సోషలిస్టు వర్కర్స్ పార్టీ యొక్క నకిలీ కార్మికవ్యతిరేక వైఖరిని మరొక ట్రాట్స్కీయిస్టు సీన్ మాట్గమన బయటపెట్టాడు. లేబర్ పార్టీ లోపలనే వామపక్షాన్ని నిర్మించడానికి సహాయపడటానికి గాను సోషలిస్టు వర్కర్స్ పార్టీ లేబర్ పార్టీ లోపల ఉండే దృక్కోణంలో 1992 నవంబరు 19న సోషలిస్టు ఆర్గనైజర్ లో వ్రాస్తూ సోషలిస్టు వర్కర్స్ పార్టీ యొక్క రహస్యముఖం యొక్క కార్మిక వ్యతిరేక ముసుగును తొలగించాడు:

“లేబర్ పార్టీకి తానే ‘సోషలిస్టు ప్రత్యామ్నాయాన్ని అని ప్రకటిస్తూనే సోషలిస్టు వర్కర్స్ పార్టీ 1979 ఎన్నికలలో పోటీ చెయ్యడాన్ని నిరాకరించి లేబర్ పార్టీ సమర్ధిస్తున్న కేండిడేట్లకు మద్ధతు ఇచ్చింది!... తన మూఢత్వంతో మొత్తం కార్మికోద్యమం యొక్క వామ పక్షాన్ని మితవాదంవైపు నెట్టిన ఈ విధానాన్ని లండన్ ఈవెనింగ్ స్టాండర్డ్ పత్రికకు ఇచ్చిన బహుళ ప్రచారం పొందిన ఇంటర్వ్యూలో సోషలిస్టు వర్కర్స్ పార్టీ యొక్క ద్వంద్వవిధానాన్ని వివరించడానికి అది కాళ్ళూ వెళ్ళూ పడింది. ఆ తరువాతి మూడు వారాలపాటు నేను బలమైన లేబర్ మద్ధతుదారుడిని అని ఆయన చెప్పాడు. టోరీలు తిరిగి ప్రభుత్వం లోకి రాకూడదని నేను చాలా ఆత్రుతపడుతున్నాను. లేబర్ కు ఓటు వెయ్యమని మేము చెబుతున్న ప్రతిసమావేశానికీ నేను వెళ్లాను. (1979 ఏప్రియల్ 9).”

శ్రీ మట్గంన ఇలా ముగించాడు: “బూర్జువా వర్గానికీ మరియూ ప్రచార మాధ్యమానికీ సోషలిస్టు వర్కర్స్ పార్టీ రాయబారి పాత్రలో సోషలిస్టు అస్పష్టతా మరియూ పదజాలం

వాడకుండా సోషలిస్టు వర్కర్స్ పార్టీ రాజకీయాల లోని నిజాలను ఫుట్ తరచూ బయటపెడతాడు, ఆ విదంగా అతన్ని వెన్నంటిఉండే మైకేల్ ఫుట్ మేనల్లుడు పాల్ ఉపయోగకరమైన వ్యక్తి."

## హలైట్ ట్రాట్స్కీవాదులు ట్రాట్స్కీ పంధాను గుర్తించి గోర్బచేవ్ పెరిస్ట్రోయికాను ఆహ్వానించారు.

తన జీవిత కాలం అంతా కమ్యూనిస్టు వ్యతిరేకతకూ, సోవియట్ వ్యతిరేకతకూ అంకితం చేసినందుకు గాను ఆరబ్ పాలకుల నుండి సి ఐ ఎ (అమెరికా గూఢచార సంస్థ) వరకూ అనేక రకాల సంస్థల నుండి విరాళాలు అందుకున్న, అపఖ్యాతిపాలైన పాత సోషలిస్టు లేబర్ లీగ్ కు చెందిన, బాలబాలికలను లైంగిక వేదింపులకు గురిచేసి, ఎటువంటి విచారం వ్యక్తం చెయ్యని ట్రాట్స్కీ వాది గెర్రీ హీలి, గోర్బచేవ్ యొక్క పెరిస్ట్రోయికా, గ్లాస్ నోస్త్ లను "బోల్షివిక్ ప్రపంచ విప్లవ దృక్కోణ పునరుద్ధరణకు జరుగుతున్న" విప్లవంగా ఆహ్వానించాడు. సోవియట్ యూనియన్ పతనమై విచ్చిన్నమైనప్పటి నుండీ హీలి అనుయాయులైన, తమది మార్క్సిస్ట్ పార్టీ అని చెప్పుకుంటున్న ఎర్రసమాధి ట్రాట్స్కీ వాదులు " లెనిన్ చేసినదంతా తప్పు, లెనిన్ "పనికిమాలిన పర్యవేక్షకుడు", దయా దాక్షిణ్యం లేని కేంద్రీకరణ ద్వారా "గుడ్డిగా అణగిమణగి ఉండడాన్ని ఆశించిన" , "అధికార దాహం కల కులీన మేధావి" అని లెనిన్ ను రోజా లగ్జెంబర్గ్ ఖండించడం సరైనదే అని నొక్కి చెప్పడం ద్వారా సోవియట్ పరిణామాలకు, చరిత్రకు మసిబూసి మారేడుకాయను చేశారు.

పాత సోషలిష్టు రాజ్యాలు కనుమరుగవడంతో, బూర్జువా శక్తులు అధికారం లోకి రావడంతో "అధికారస్వామ్య వ్యతిరేక విప్లవం" అన్న సూత్రీకరణను ఎలా సమర్ధించుకోవాలో తెలియక గందరగోళంలో కొట్టుమిట్లాడారు. దానిఫలితంగా ఒకరిపీకను మరొకరు నొక్కివేసుకున్నారు. ఈ హీలి యొక్క మతిమాలిన మరికొన్ని బృందాలు నార్తైట్లు, టోరాన్సైట్లు దీనితో మూర్చపోయారు. విప్లవం తీసుకురావడానికి అక్కడేమీ మిగిలి లేనందున తమను ట్రాట్స్కీ తప్పు త్రోవ పట్టించాడని ఆ భారాన్ని నార్తైట్లు ట్రాట్స్కీపై తోసివేశారు:

1936 మరియు 1940ల మధ్య నాశనం చెయ్యబడినది మార్క్సిజం (పుష్పం) మాత్రమే కాదు దాని మూలాలు కూడా.

మాస్కో విచారణలను ఖండిస్తూ ఆయన రచనలు చేస్తున్నప్పుడు కూడా, యు.యస్.యస్.ఆర్ (సోవియట్ యూనియన్) లో ఏ స్థాయిలో హింసాకాండ జరుగుతున్నదో

ట్రాట్స్కీకి తెలిసే అవకాసం లేదంటే ట్రాట్స్కీకి రచనలను గురించి తక్కువచేసి మాట్లాడడం కాదు.

ఈ రెండు విషయాలలో ఏదో ఒకటి అన్నది దీని అర్థం: 1930ల చివరకు సోషలిజం తన ఉనికిని కోల్పోయిందనీ, పెట్టుబడిదారీవిధాన పునరుద్ధరణ జరిగిందని, ఆ స్థితిలో సోవియట్ పాలనను తను వాస్తవంగా విమర్శిస్తున్న దానికన్నా మరింత ఘాటుగా ట్రాట్స్కీ విమర్శించి ఉండాల్సిందని 'నార్తైట్లు' వాదిస్తున్నట్లు కనపడుతున్నది; ప్రత్యామ్నాయంగా కార్మిక రాజ్యమే, కాని వక్రీకరించబడిన రూపంలో యు.యస్.యస్.ఆర్ (సోవియట్ యూనియన్) లో కొనసాగుతూనే ఉన్నది అని, కానీ మాస్కో విచారణల తర్వాత ట్రాట్స్కీయిస్టు 'రాజకీయ విప్లవాన్ని' అమలుజరపగల శక్తిగల అగ్రగామి విప్లవదళం ఏదీ మిగాలలేదనీ, అందుచేత అటువంటి స్థితిలో 'అధికారస్వామ్యాన్ని కూలదోయడం' అంటే పెట్టుబడిదారీ విధాన స్థాపనే అనీ, ట్రాట్స్కీయిస్టులు ఇంతకాలంగా తమ 'రాజకీయ విప్లవ' సిద్ధాంతంతో ఈ దిశగానే పనిచేశారనీ దీని అర్థం.ఈ స్థితిలో తన 'రాజకీయ విప్లవ' సిద్ధాంతాన్ని ట్రాట్స్కీ ప్రభోదించడం, అతని అన్యాయులు గుడ్డిగా ఆదిశలో పని చెయ్యడం కూడా తప్పే. నార్తైట్ల ఉదాహరణను పై రెండు విధాలలో ఏవిధంగా చూసిన ఎవరైనా, ట్రాట్స్కీయిస్ట్ గజిబిజి పదజాలంలో ఎంతలోతుగా నార్తైట్లు కూరుకు పోయారో అంతే లోతుగా యు.యస్.యస్.ఆర్ లోజరుగుతున్న ముఖ్యపరిణామాలను వివరించడంలో కూరుకుపోయారని నిర్ధారణకు వస్తారు.

సోవియట్ వ్యతిరేక ఓటమి వాదం నుండి నిజమైన మాటల గారడీ మరియు అద్భుతమైన అధికారస్వామ్య వ్యతిరేక విప్లవంలో నమ్మకమున్నట్లు నటిస్తున్న నార్తైట్ ట్రాట్స్కీ వాదులు, 1917 అక్టోబరు విప్లవం తర్వాత కాలమంతా సరిదిద్దలేని విపత్తు కాలం అని వర్గీకరించి, ఏ ఇబ్బందీ లేకుండా ఈ దిగువన పేర్కొన్న సంపూర్ణ ఓటమివాద దిశగా ముందుకు సాగిపోతారు.

" అతిగా వాడడం వలన అరిగిపోయిన రికార్డులా మారే టట్లు పదజాలాన్ని మనం వాడరాదు. కాని నిజానికి ఈ విషయంలో 1917లో ప్రారంభమైన చారిత్రక కాలమంతా మనం ఇదేచేశామని చెప్పాలి."

ఎవరి సంపూర్ణ పరాజయవాదం తమను పూర్తిగా ఇబ్బంది పెడుతున్నదో ఆ నార్తైట్ల వివరణను,వారి ప్రత్యర్థులైన, ఏ ప్రాముఖ్యతా లేని న్యూస్ లైన్ వర్కర్స్ రివల్యూషనరీ పార్టీ (WRP) కి చెందిన ట్రాట్స్ యొక్క టోరెన్స్ ముఠా ఇష్టపడలేదు.తమ గురువు ట్రాట్స్కీ ఇంతకాలం ప్రవచిస్తున్న 'రాజకీయ విప్లవం మరియు ఆయన తనజీవితకాలమంతా వెచ్చించిన సోవియట్ వ్యతిరేక కార్యకలాపాలలో విప్లవం సంగతి అటుంచండి, అణుమాత్రంగానైనా 'ప్రగతిసీలత' ఉన్నదా అని ట్రాట్స్కీ వాద కార్యకర్తలలో కూడా తలెత్తిన అనుమానంను

అధిగమించడానికి, ట్రాట్స్కీయిజానికి కొంత విశ్వసనీయత పొందడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగంగా 'టోరన్టైట్లు' దిగివచ్చారు, మండెల్ ఫ్యాషన్, మాజీ సోవియట్ యూనియన్ లోనూ తూర్పు యూరోపు దేశాలలోనూ చోటుచేసుకుంటున్న విప్లవ-ప్రతీఘాత పరిణామాలను విప్లవ కర లక్షణాలు కలిగిఉన్నవాటిగా వర్గీకరించారు. 'నార్తైట్లను' హేళన చేస్తూ 'టోరన్టైట్లు' ఇలా వ్రాస్తున్నారు:

"ఈ మొత్తం లోని హాశ్యాస్పద కోణం ఏమిటంటే అధికారస్వామ్యం 'నిర్ణయాత్మక శక్తి' అయినందున, 'సైనిక పారిశ్రామిక సముదాయం' అని పిలువబడుతున్నది కనుక తిరుగుబాటు చేసి ఎలెత్సిన్ ను పదవీచ్యుతుని చేసిఉంటే నార్త్ USSR ను కార్మికరాజ్యంగా మరొకమారు ప్రకటించి ఉండేది. అతను 'స్టాలినిస్టు అధికారస్వామ్యానికి ధన్యవాదాలు' తెలిపిఉండాలి."

సోషలిజం అప్పటికే నాశనం అయ్యిందనీ, 'రాజకీయ విప్లవం' తేవడానికి అక్కడేమీ మిగిలిలేదనీ 'నార్తైట్లు' చెప్పినప్పుడు, ట్రాట్స్కీ యొక్క సోవియట్ వ్యతిరేక గాంఢ్రింపులలో తగిననత ధృడత్వం లేదని, తద్వారా కార్మిక రాజ్యానికి 'రాజకీయ విప్లవం అవసరం ఉన్నది అనే ఆయనన సూత్రీకరణను తన అనుయాయులు గుడ్డిగా అనుసరించేటట్లు తప్పుత్రోవ పట్టిస్తున్నాడని ట్రాట్స్కీ వాదులలోని ఒక విభాగం (నార్తైట్లు) ట్రాట్స్కీ ని నిందిస్తున్నారు. మరొక ట్రాట్స్కీ వాదుల విభాగం (టోరన్టైట్స్), ప్రతీఘాత విప్లవం ఏదీ జరగలేదనీ, ఎలెత్సిన్ 'రాజకీయ విప్లవానికి' ప్రాతినిధ్యం వహిస్తున్నాదనీ, కాలగమనంలో 'బోల్షివిజం పునరుద్ధరణ, జరుగుతుందనీ మాయమాటలు చెప్పి, జీవితకాలంతా తాము జరిపిన కమ్యూనిస్టు వ్యతిరేక కార్యకలాపాల దోషం నుండి తమను తాము విముక్తం చేసుకుంటున్నారు.

## మరికొందరు ట్రాట్స్కీవాదులు

తనవంతుగా ట్రాట్స్కీ వాద రేగ్ సోషలిస్ట్ ఆర్గనైజర్ ఇంతకుముందే పైన సూచించిన విధంగా ఎలెత్సిన్ శక్తుల విజయంపై ఈ విధంగా హర్షం వ్యక్తం చేసింది: "స్టాలినిస్టు వ్యవస్థపై అతని ధైర్యవంతమైన ధిక్కరణ సమస్యలు – చట్టబద్ధ పాలన, ఒక మోస్తరు ప్రజాస్వామ్యయుత స్వీయ నియంత్రణలతో స్వేచ్ఛాసమాజం ఆవిర్భావం ఒక వైపునా, మరొక వైపున ఉక్కిరిబిక్కిరి చేసే మంచు యుగం నాటి స్టాలినిస్టు నియత్రుత్వం – ఏమిటో తెలుసుకోవడానికి కార్మికులకు సహాయపడుతుంది." (SO సప్లిమెంట్, 1992, ఆగస్టు 20).

ఎలెత్సిన్ యొక్క ప్రతీఘాత విప్లవాన్ని ఆహ్వానించడంలో ఏమంత తక్కువ సిగ్గులేని జుగుప్సాకరమైన ప్రవర్తన కలవారు కాదు తీవ్రవాద ట్రాట్స్కీయిస్టులు: "ప్రపంచమంతటా కార్మికులు, పేలవంగా చిత్రించబడిన నియంతృత్వం యొక్క ప్రమాదాన్ని తగ్గించే ప్రజా శక్తిగా

దీనిని చూస్తారు. తన ఆధీనం లోని వారు ఇటువంటి చర్య తీసుకుకునే అవకాశాన్ని చూసి ప్రతి నియంతా వనికిపోతాడు."

'ఎలెస్టిన్ కార్యక్రమం యొక్క ప్రతీఘాత సామాజిక విప్లవ స్వభావంపైనా, అతన్ని సమర్ధిస్తున్న సోమరిపోతులు, నల్లబజారు వర్తకుల స్వభావంపైనా పూర్తి అవగాహన కలిగిన మరొక ట్రాట్స్కీయిస్టు సమూహం 'కార్మిక శక్తి'  ఏది ఏమైనప్పటికీ ఎలెస్టిన్ ను సమర్ధించవలసిన భాద్యత ఉందని భావించింది: "ఎలెస్టిన్ కార్యక్రమం యొక్క సామాజికంగా ప్రతీఘాత విప్లవ లక్షం ఏమైనప్పటికీ, రష్యన్ పాలమెంటు రక్షణకు బారికేడ్ల ఏర్పాటులో ఎంతమంది మోసగాళ్ళు, సట్టా వ్యాపారులు పాల్గొన్నప్పటికీ, తిరుగుబాటు ధరలకు మద్ధతు ఇవ్వడం, ప్రజాస్వామిక హక్కుల అణచివేతను సమర్ధించడం... విప్లవాత్మక ఆత్మహత్య అవుతుంది."

"జైలు గదిలో ఊపిరి పీల్చుకోవడం కంటే అధికారస్వామ్య పునరుద్ధరణ ప్రవాహానికి ఎదురీదడం నేర్చుకోవడం అనుభవం లేని యు. యస్.యస్. ఆర్ కార్మిక సంఘాలకు చాలామంచిది."

తరువాతి దశ – జాతీయ ప్రణాళిక యంత్రాంగాన్ని విచ్చిన్నం చేసే కర్తవ్యం కోసం ఎంతో ఉత్సాహంతో ఎదురు చూస్తూ, (వర్కర్స్ పవర్, సెప్టెంబరు 1991), వర్కర్స్ పవర్ తన ప్రతీఘాత విప్లవ తర్కాన్ని అసంబద్ధతకు దిగాజారుస్తూ, ప్రతీఘాత విప్లవంపై కార్మికుల నియంత్రణ కొరకు – మధ్యలో ఆగిపోని కార్మికుల ఎలెస్టిన్ కొరకు పిలుపునిస్తున్నది!

"అణచివేత యొక్క నిజమైన మరియు ప్రతీకాత్మకమైన వాటి ప్రతినిదులందరి పట్ల కార్మికులకు గల ద్వేషాన్ని విప్లవకారులు పంచుకుంటారు. సి పి యస్ యు యొక్క రాజభవనాల వంటి కార్యాలయాలను, ప్రైవేటు దుకాణాలను, శానిటోరియం లను మూసివేయడాన్ని, కె జి బి అధికారుల తొలగింపును మనం సమర్ధిస్తాము. కానీ స్టాలినిస్టు నియంతృత్వాన్ని నాశనం చెయ్యడంలో ఎలెస్టిన్ లేదా పట్టణాలు మరియు నగరాలలోని ప్రధాన సోవియట్ల నాయకులపైన గానీ మనం నమ్మకం పెట్టుకోలేము.

"సి పి యస్ యు నియంతృత్వాన్ని నాశనం చేసే ప్రక్రియలో ప్రతి సందర్భంలోనూ స్వేచ్ఛగా ప్రజలు పాల్గొనటాన్ని మనం కోరుకుంటాం...

"స్టాలినిస్టుల నిర్మూలన ప్రక్రియను చివరకంటా కార్మికులు నియంత్రించాలి, ఎలెస్టిన్ ను తనకు అవసరమైన వాటిని  సంరక్షించనివ్వ కూడదు."

సోషలిస్టు ఆర్గనైజర్ మాదిరిగానే వర్కర్స్ పవర్ కి కూడా ఎలెస్టిన్ కు మద్దతిచ్చే శక్తులను గురించి బాగా తెలుసు. అది అక్కడికక్కడ ఇచ్చిన నివేదికలో ఎలెస్టిన్ బారికేడ్లను నిర్వహిస్తున్నవారిలో ఉన్న వారు "చాలావరకు మాస్కోలో ఉన్న అత్యంత సాహసోపేతులైన కార్మికులూ, విద్యార్థులూ కారని నివేదించింది, ఇంకా ఇలా నివేదించింది:

"అందుకు బదులుగా వారిలో చాలామంది చిన్న వ్యాపారులు, సట్టా వ్యాపారులు, కోఆపరేటివ్ల [స్వతంత్ర సంస్థల] యజమానులు, [రష్యన్ జాతీయవాద] 'డెమోక్రటిక్ రష్యా' యొక్క సాంప్రదాయ మద్దతుదారులైన ప్రదర్శకులు ఇంకా కొన్నివందల మంది యుబ ఔత్సాహికులు. యు యస్ యస్ ఆర్ లోని ఇతర భాగాలలో సమ్మెలూ, సమీకరణలూ జరుగుతున్నట్లు వార్తలు వసుండగా కనీసం మాస్కోలో కుట్రకు వ్యతిరేకంగా ప్రతిఘటనలో కార్మికవర్గం చాలా తక్కువ పాత్ర పోషించింది."

అయితే ఇక్కడ వారిని గురించి ఏమీ చెప్పబడని ఇతర అసంఖ్యాక ట్రాట్స్కీయిస్టు సమూహాలు ఉన్నాయి. ఏమైనప్పటికీ, ప్రధాన ట్రాట్స్కీయిస్టు ధోరణులను పైన ఇస్తున్నప్పుడు ఎదురైన ఇతివృత్తాలలోని వైవిధ్యాలకంటే ఎక్కువ ప్రాతినిధ్యం ఏమీ వహించావు కావున వాటన్నిటి గురించి ఇక్కడ ప్రస్తావించడం సాధ్యంకాదు, లేదా అవసరంలేదు లేదా కనీసం కోరనవసరం లేదు. అందుచేత వారందరూ కాలినుండి వేలు వరకూ విప్లవ ప్రతీఘాతకులు – అలా ఉండాలనే కోరికతో కాదుకాని, ట్రాట్స్కీ యొక్క పెట్టీ బూర్జువా నిరాశావాద, ప్రతీఘాత విప్లవ సిద్ధాంతం 'శాశ్వత విప్లవాన్ని' అనుసరించినంతవరకూ విప్లవ ప్రతెఘతకులు అవడం మినహా మరేమీ కాలేరు.

## ట్రాట్స్కీయిజం యొక్క దివాళాకోరుతనం మరియు సోషలిజం విజయం

యు యస్ యస్ ఆర్ నూ తూర్పు యూరోపునూ ముంచెత్తిన జరిగిన ఘటనలు గత కొన్ని సంవత్సరాలుగా కృశ్చేవ్ రివిజనిజం యొక్క దివాళాకోరుతనాన్ని బహిరంగపరచడమే కాదు, అటువంటి బహిరంగపరచడం ఎప్పుడైనా అవసరమైతే, ట్రాట్స్కీయిజం యొక్క సంపూర్ణ ప్రతీఘాత విప్లవ లక్షణాన్ని కూడా బహిరంగాపరిచాయి. రూపంలోవామపక్షం, సారంలో మితవాదం అయిన ట్రాట్స్కీయిజం 20ల నుండి 'అధికారస్వామ్యానికి వ్యతిరేకంగా విప్లవం' అని పిలువబడేదాని ద్వారా ఏ పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణను ప్రయత్నిస్తున్నదో, అదే పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణను సారం లోనూ రూపం లోనూ మితవాదమైన కృశ్చేవ్ రివిజనిజం కమ్యూనిస్టు పార్టీ ద్వారా యు యస్ యస్ ఆర్ లోనూ తూర్పు యూరోపులోనూ తీసుకురావడం లక్ష్యంగా

పెట్టుకున్నది. రివిజనిజం మరియు ట్రాట్స్కీయిజం యొక్క ప్రతీఘాత విప్లవ సారానికి, మరింత స్పష్టమైన రూపంలో ఆచరణలోని ఈ అనుబంధం, రుజువులు, ఈ రెండు ప్రతీఘాత విప్లవ ధోరణులను ఎదుర్కొనే కర్తవ్యాలను సులభతరం చెయ్యాలి.

అయితే, సైద్ధాంతిక క్షీణత, గందరగోళం, విచ్ఛిన్నం మరియు తడబాటు కాలం – తిరుగుబాటు మరియు సిద్ధాంత భ్రష్టత్వం ఆనాటి పద్ధతి అయిన కాలంలో మనం ప్రయాణిస్తున్నాం. కృశ్చేవ్ రివిజనిజం యొక్క సంపూర్ణ పతనంతో, యు యస్ యస్ ఆర్ మరియు తూర్పు యూరోపుల లోని సోషలిస్టు పాలనలు విచ్ఛిన్నమవడంతో, అలాగే ఇతర ప్రాంతాలలో రివిజనిస్టు పార్టీలు (దివాళా తీయడంతో) పరిసమాప్తమవడంతో, ట్రాట్స్కీయిస్టులు మరలా ముందుకువస్తారని, ఇలా చెబుతారనీ ఊహించవచ్చు: మేము మీకు ఇదే చెప్పాము, ఒక దేశంలో సోషలిజం నిర్మాణం సాధ్యం కాదని, తదితరాలు ట్రాట్స్కీ నొక్కిచెప్పడం సరైనదే. యు యస్ యస్ ఆర్ పతనం ట్రాట్స్కీయిజం సరైనదని చూపడం కాక నిజానికి దానిని తునాతునకలు చేస్తుంది. అది నిరూపిస్తున్నదేమిటంటే ట్రాట్స్కీయిజాన్ని (లేదా ఆ విషయంలో బుఖారినిజాన్ని) 20ల మధ్యలో యు యస్ యస్ ఆర్ లో ఆచరణలో పెట్టి ఉంటే ఇంకా చాలా ముందుగానే, ఆరు దశాబ్దాల క్రితమే అది (యు యస్ యస్ ఆర్) పతనమై ఉండేదని. అయితే, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ (సి పి యస్ యు) ట్రాట్స్కీయిజాన్ని మరియు బుఖారినిజాన్ని తిరస్కరించి, యుద్ధ కాలంలోనూ శాంతికాలం లోనూ దేని ఘన విజయాలు, సామాజికాభివృద్ధి, ఆర్థిక, విద్య, కళలు, సైనిక మరియు శాస్త్ర సాంకేతిక రంగం వంటి అన్ని రంగాలలోనూ దేని వీరోచిత విన్యాసాలు; నిరంతరం పెరుగుతున్న ప్రజల అవసరాలను తీర్చడానికి ఒక మనిషి మరోకమనిషిని దోచుకోవడం ద్వారా కాక సమతుల్య అభివృద్ధి నియమం ఆధారంగా జాతీయ ఆర్థికవ్యవస్థ అభివృద్ధికి, జాతుల కలహాలు, జాత్యహంకారం పైన కాక సహోదర సహకారం మీద ఆధారపడిన సమాజాన్ని, లింగ వివక్షత లేని లింగ సమానత్వం గల సమాజాన్ని నిర్మించడానికి ఏది మానవాతీత ప్రయత్నాలు చేసిందో; హిట్లర్ జర్మనీపై బ్రహ్మాండమైన పోరాటాలు చేసి, మకుటాయమానమైన విజయాలు -ఏ విజయాలు ఫాసిజం పాశము నుండి మానవావళిని విముక్తి చేశాయో, ఊర్పు యూరోపులో సోషలిజాన్ని తెచ్చి జాతీయ విముక్తి పోరాటాలకు కనీవినీ ఎరుగని ప్రేరణను ఇచ్చి, తద్వారా సామ్రాజ్యవాదాన్ని బలహీనపరచిన విజయాలు, మరియు విప్లవకర కార్మికవర్గానికి, ఇతర చోట్ల జాతీయ విముక్తి పోరాటాలకు ఏది నిరంతరం మద్దతు ఇచ్చిందో తెచ్చాయో, సాధించిందో, దేని కార్మికవర్గ అంతర్జాతీయ వాదం సమస్త దోపిడీలను వదిలించుకోవడానికి, కార్మికవర్గ నియంతృత్వంద్వారా వర్గ రహిత కమ్యూనిస్టు సమాజ స్థాపనకు

మానవావళి చేస్తున్న ప్రయత్నంలో, దేని కార్మికవర్గ అంతర్జాతీయ వాదం స్పూర్తినిస్తుందో ఆ సోషలిజాన్ని, శక్తివంతమైన సోవియట్ రాజ్యాన్ని నిర్మించడానికి ముందుకు సాగింది.

## ట్రాట్స్కీయిజమా లేదా లెనినిజమా?

సైద్ధాంతిక గందర గోళం ఉన్న ఈ కాలంలో, ఆడంబర గొడవలతో,పెద్ద గొంతుకలతో, మేధావులనూ, వర్గేతర కార్మికులనూ గందరగోళం లోకి నెట్టే ప్రగాల్భాలతో కూడిన ఊతపదాలతో సైద్ధాంతిక సూన్యతను భర్తీ చేసే, ట్రాట్స్కీయిజాన్ని లెనినిజంగా నిరూపించే ప్రయత్నంతో ట్రాట్స్కీ వాదులు తప్పకుండా మిందుకు వస్తారు. లెనినిజం స్థానంలో ట్రాట్స్కీయిజాన్ని భర్తీ చెయ్యడానికి వారు తప్పకుండా మరొక ప్రయత్నం చేస్తారు. వారిని ఆవిధంగా చెయ్యనివ్వకూడదు. వారి ప్రయత్నాన్ని విఫలం చెయ్యడంలో గతంలో ఇదే మాదిరి ప్రయత్నం వారు చేసినప్పుడు ఘోరంగా విఫలమైనట్లుగానే ఇప్పుడూ జరిగేటట్లు నిర్ధారించుకోవడంలో ప్రతి మార్క్సిస్టు-లెనినిస్టు, ప్రతి చైతన్యయుత కార్మికుడూ అతని లేదా ఆమె పాత్రను పోషించాలి.

లెనినిజం స్థానంలో ట్రాట్స్కీయిజాన్ని భర్తీచెయ్యడాన్ని విఫలం చెయ్యడానికి తోడ్పాటులో భాగంగానే ఈ పుస్తకాన్ని రచించడం జరిగింది. ఈ ఆశయ సాధనను తప్ప మరే బహుమతినీ రచయిత ఆశించడం లేదు. ఎంపిక సూటిగానే ఉంది. ప్రతీఘాత విప్లవ ట్రాట్స్కీయిజమా లేక విప్లవకర లెనినిజమా? వీటిలో ఏది? ట్రాట్స్కీయిజమా లేదా లెనినిజమా?

## ఈ పుస్తకం గురించి కొన్ని ముచ్చట్లు

చివరగా, ఈ పుస్తకం లోని ముఖ్య సమాచారం గురించి కొన్ని మాటలు. రాశిలో చిన్నదే అయినా, ట్రాట్స్కీయిస్టులూ, రివిజనిస్టులూ ఒకే తీరులో చేస్తున్న దాడులనుండి మార్క్సిజం-లెనినిజం యొక్క మౌలికాంశాలను పరిరక్షించడంలో ప్రముఖపాత్ర పోషిస్తున్న, ఒక రివిజనిస్టు వ్యతిరేక సమూహం (గ్రూపు)అయిన అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిస్టు వర్కర్స్ (ACW) ఆహ్వానంపై లండన్ లో ఇచ్చిన ప్రసంగాల శ్రేణి ఆధారంగా వ్రాసినవి I నుండి IV వరకు భాగాలు. వాస్తవానికి ఈ పేజీలు విప్లవకార లెనినిజానికి వ్యతిరేకంగా ప్రతీ ఘాత విప్లవ ట్రాట్స్కీయిజం చేస్తున్న పోరాటానికి సంబంధించిన కొన్ని ప్రశ్నలు అనే పేరున నాలు వేరు వేరు కరపత్రాలుగా

పంపిణీ చెయ్యబడ్డాయి. స్పానిష్ అంతర్యుద్ధానికి (Vవ భాగం) ఆ సమయానికి వ్రాయలేదు. అప్పటి నుండి నావద్ధ ఉన్న కొన్ని నోట్స్ ఆధారంగానూ నాస్నేహితురాలూ కామ్రేడ్ అయిన 'ఎల్లా రూల్' పరిశోధన ఆధారంగానూ ఒక పత్రంగా వ్రాసి 1991 మార్చి 24న స్టాలిన్ సొసైటీ చర్చల సందర్భంగా సమర్పించాను. కార్మికవర్గ నియంతృత్వం అమలులో ఉన్న పరిస్థితులలో సమష్టీకరణ మరియు వర్గ పోరాటంకు సంబంధించిన భాగాలను, ఈ రెండుముఖ్య సమస్యలపై స్టాలిన్ రచనల సంకలనానికి వ్రాసిన ముందుమాటలో భాగంగా వ్రాశాను. ఈ రెండూ కరపత్రాలుగా, సమష్టీకరణపై వ్రాసింది 1975లోనూ, వర్గపోరాటంపై వ్రాసింది 1973 లోనూ విడి విడిగా ప్రచురించబడినాయి. చివరి కరపత్రం లోని జర్మన్-రష్యన్ నిరాక్రమణ ఒప్పందానికి సంబంధించిన విభాగంలో అసలు కరపత్రంలో లేని నిరూపితమైన సాక్ష్యాలను చేర్చడానికి విస్తరించడం జరిగింది. ఇప్పుడు ఆ ఒప్పందం మరలా విమర్శలపాలయ్యింది, అందుచేత నేను ఈ విషయాన్ని చేర్చాలని నిర్ణయించుకున్నాను. ఇంకా అసలు విషయం వ్రాసినప్పటి నుండి వచ్చిన రచనలను లేదా అప్పటి నుండి నా దృష్టికి వచ్చిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి విషయాన్ని నేను నవీనీకరించాను. సందర్భాన్ని, తేదీలనూ బట్టి కొత్త విషయాన్ని పసిగట్టడంలో పాఠకునికి పెద్దగా ఇబ్బంది ఉండదు.

తమని తాము రివిజనిజానికీ ట్రాట్స్కీయిజానికీ కూడా వ్యతిరేకులుగా పిలుచుకుంటున్న, నిర్వచనం ప్రకారం రివిజనిజాన్నీ, ట్రాట్స్కీయిజాన్నీ రెంటినీ వ్యతిరేకించి ఉండవలసిన, వ్యక్తులనుండీ సంస్థల నుండీ స్టాలిన్ కాలం లోని సి పి యస్ యు (బి)[సోవియట్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్కు) యొక్క మార్క్సిస్టు-లెనినిస్టు విధానాలపై వస్తున్న దాడుల ప్రవాహం వలన చివరి రెండు ప్రచురణలు అవసరమయ్యాయి. ఏమైనప్పటికీ ఈ వ్యక్తులు ఆచరణలో చూపుతున్నది ఎదో నమ్మశక్యం కాని గందరగోళం , నమ్మశక్యం కాని ప్రగతినిరోధకం – చాలా సందర్భాలలో కేవలం ట్రాట్స్కీ ప్రతిపాదనల పునఃశ్చరణ. వారి రచనలను తప్పుడు వివరణ మరియు అజ్ఞానపు అహంకారాల మిశ్రమంగా వర్ణించవచ్చు. ఆ రోజులలోని బ్రిటిష్ రివిజనిజం వ్యతిరేక ఉద్యమం ఎంగెల్స్ భావనలను (వ్యక్తీకరణలను) అరువు తెచ్చుకోవడానికి మార్క్సిజం-లెనినిజంల గురించి ఏమీ తెలుకోనప్పటికీ మార్క్సిజం-లెనినిజం శాస్త్రాన్ని గురించి నిష్ణాతులుగా తమకు తాము ప్రచారం చేసుకున్న అనేక మంది వ్యక్తులను ముందుకు తెచ్చింది, గణనీయమైన స్థాయిలో పిచ్చికూతలు కూసింది.

1870లో తన డ్యూరింగ్-కు (యాంటీ-డ్యూరింగ్) వ్యతిరేకంగా పుస్తకానికి వ్రాసిన ముందుమాటలో సోషలిస్టు మేధావులలో ఒక భాగంతో సహా జర్మను మేధావులను అప్పుడు బాధపెడుతున్న 'బాలారిష్టాలను' గురించి ఘాటుగా ఫిర్యాదు చేశాడు ఎంగెల్స్. శాస్త్రీయతకు స్వేచ్ఛ అంటే తాము అధ్యయనం చెయ్యని ప్రతి అమ్సంపైనా ఎవరైనా వ్రాయవచ్చు అనే అర్ధంలో తీసుకోవడం జరుగుతున్నా ఆ కాలంలో ఈ ముందుమాటను పూర్తిగా శాస్త్రీయ పద్ధతిలో వ్రాశాడు.

1970లలో, రివిజనిస్టు వ్యతిరేక ఉద్యమం, దాని సహచరులలోని పెద్ద భాగంలో తెవ్రమైన గందరగోళంను కలిగిస్తూ, ఈ 'బాలారిష్టం' ప్రబలంగా ఉంది. అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిస్టు వర్కర్స్ ఆహ్వానంపై మరలా నేను పైన ఉదాహరించిన రెండు అంశాలపై స్టాలిన్ సంకలిత రచనలకు సంపాదకత్వం వహించాను, శాస్త్రీయ మార్క్సిజం-లెనినిజం పై అత్యల్ప అవగాహన కలిగిన, అజ్ఞానం అహంకారం మిన్నగా ఉన్న, మార్క్సిజం పేరున పెద్ద ఎత్తున గందరగోళాన్నీ, అర్ధం పర్ధం లేని పిచ్చి కూతలనూ తవ్వితీస్తున్న, మన ప్రత్యర్ధుల పిచ్చి కూతలనూ, డాంబికాలనూ తిరస్కరించే ఉద్దేశంతో ప్రతి రచనకూ సుదీర్ఘమైన ముందు మాటను వ్రాశాను.

ఆరు, వేరు వేరు కరపత్రాలుగా ఈ పుస్తకం లోని విషయాలను ప్రచురించిన తర్వాత చాలాకాలం గడిచిపోయింది. వాటికి వ్యతిరేకంగా వాగ్వాదానికి దిగిన వారిలో కొందరు చనిపోయారు లేదా విశ్రాంతి తీసుకుంటున్నారు లేదా సరళంగానూ తెలివిగానూ తమకోసం నిర్మించుకున్న బూర్జువా గూళ్ళ(సౌధాల)లోకి వెనుదిరిగారు. అలాగే కొన్ని సంస్థలు స్వచ్ఛందంగా పరిసమాప్తి అయ్యాయి లేదా రాజకీయంగా కనుమరుగయ్యాయి. అయితే, ఇతరులు ఒకమారో తరచుగానో పేరు మార్చుకోవడం వలన వారిని ఇంకేమాత్రమూ గుర్తించలేము (ప్రత్యేకించి ఇది ట్రాట్స్కి వాద సంస్థల విషయంలో వాస్తవం). దీనికేమీ ప్రాముఖ్యత లేదు. నిజంగా ముఖ్యమైనది ఏమిటంటే అప్పటి సమస్యలకు మరియు ప్రశ్నలకు ఇప్పుడు కానీ భవిష్యత్తులో కానీ ఏమౌతుంది అన్నదానికి సూచన ఉన్నదా అన్నదే ఘాటైన వాదనలు మరియు వివాదాలకు మూల అంశం. అలాంటప్పుడు మనం చెయ్యవలసిందల్లా రెండు దశాబ్దాల పూర్వం నేను వారితో వాదన చేసినప్పుడు వారు చేసిన ఆర్ధం పర్ధం లేని వాదనలకు పట్టుబట్టే వారికి వ్యతిరేకంగా ఉన్న వాదన యొక్క విషయాన్ని ఉపయోగించేటప్పుడు, ఆ వ్యక్తీ లేదా సంస్థ పేరును తొలగించాలి. పైగా, నేను ఎవరితో వాదించానో వారికి ఇప్పుడు ప్రాముఖ్యతలేదు, లేదా బహుశా అప్పుడు కూడా వారికి ప్రాముఖ్యతలేదు. కాని అటువంటి ఆర్ధం పర్ధం లేని వాదనలు, వారి మాటలకు విలువ, ప్రాభావం మరియు అధికారం కలదో ఆ చాలా ముఖ్యమైన వర్గాల నుండి వచ్చాఇ. ఈ ఉన్నత వర్గాలనుండి ముందుకు వచ్చిన అంతే హానికరమైన ఆర్ధం పర్ధం లేని వాదనలను ఎదుర్కోవడంలో నాప్రత్యర్ధులతో నేను చేసిన వాదనలు తోడ్పడతాయన్నది నా ఆశ.

నిజానికి, ఈ పుస్తకం లోని విషయాలు వేరు వేరు కరపత్రాలుగా పంపిణీ చెయ్యబడినప్పుడు,కావాలంటే ప్రతి దానినీ విడిగా చదువుకోవడానికి వీలుగా ప్రతి కరపత్రానికీ ఒక ముందు మాట వ్రాయడం జరిగింది. ఇప్పుడు ఈ పుస్తకంలో అదే పద్ధతి కొనసాగించబడింది. పాఠకుడు ఇష్టపడిన క్రమంలో పుస్తకం లోని వివిధ భాగాలను చదవడాన్ని సులభతరం చేస్తుంది. నేను ఉద్దేశపూర్వకంగానే సుదీర్ఘమైన ముందు మాటను ఒక క్రమంలో అందించాను, మొదటగా, 1956లో పార్టీ 20వ కాంగ్రెస్ లో కృశ్చెవైట్ ఆధునిక రివిజనిజం విజయం ద్వారా అన్నీ ఒక క్రమంలో ఉంచబడిన రాజకీయ, రాజకీయ అర్థశాస్త్రం, సైద్ధాంతిక రంగాలలో రివిజనిస్టు సిద్ధాంతం మరియు ఆచరణ యొక్క సుదీర్ఘ ప్రక్రియ ముగింపుగా యు యస్ యస్ ఆర్ లోనూ తూర్పు యొక్క యూరోపులోనూ సోషలిజం పతనమైన విషయాన్ని చేర్చడం ద్వారా; రెండవది, తూర్పు యూరోపులో పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరనపై నేటి ప్రముఖ ట్రాట్స్కీయిస్టు సంస్థల, వ్యక్తుల ప్రతిస్పందనను ఉదహరించడం ద్వారా ట్రాట్స్కీయిజం యొక్క సంపూర్ణ ప్రతీఘాత-విప్లవ లక్షణానికి మరింత సాక్ష్యాన్ని అందించడానికి; చివరగా ఈ కరపత్రాలు విడి విడిగా ప్రచురించినందున బహుశా లోపించిన పొందికను ఈ పుస్తకంలో వ్రాసిన అనీ విషయాలకూ పొదికకూ ఒక ప్రామాణికత కల్పించడానికి, పుస్తకం లోని విషయాన్ని తాజా పరిచాను.

మూడు అబుబబ్ధాలను చేర్చాలనికూడా నిర్ణయించడమయ్యింది. ఒకటి లెనిన్ వీలునామా అని పిలువబడుతున్నది, మరొకటి సామ్రాజ్యవాద ప్రసార మాధ్యమానికీ (ప్రెస్) ట్రాట్స్కీకీ మధ్యగల సంబంధం, మరియు మరొకటి తన సొంత అనుయాయులలో ఒకరి చేతుల్లో ట్రాట్స్కీ హత్య. అవి స్వయంగా వివరణాత్మకమైనవి అయినందున వాటిని గురించి ఇక్కడ చెప్పవలసినది ఏమీ లేదు.

ట్రాట్స్కీయిజం మరియు రివిజనిజాలపై పోరాటంలో, మరియు మార్క్సిజం-లెనినిజం యొక్క శాశ్వతమైన నిజమైన ప్రతిపాదనల రక్షణలో,ఇది ఉపయోగకరమైన సహకారం అందిస్తుందని ఆశిస్తూ, ఇది ఎంత చిన్నదైనప్పటికీ ఇంతటితో ఈ ముందుమాటను నేను ముగిస్తున్నాను. ఈ పుస్తకం వ్రాయటంలో ఉన్న వాస్తవికతకు నేను సకులేమీ చూపను. నేను చెప్పవలసినదల్లా పాత తరం మార్క్సిస్టు-లెనినిస్టులందరికీ అది తెలిసిన విషయమే. కానీ మనం సిగ్గుపడే విధంగా సాధారణంగా తెలిసి ఉండవలసిన నిజాల గురించిన జ్ఞానం నేటితరంలో తగ్గుతూ వస్తోంది. ఉద్యమంలో చేరాలనుకుంటున్న యువ కంరేడ్లను మనం కలవాలి, మన రచనలతో సహాయపడాలి. ఈ కామ్రేడ్లతో మనం ఏమి చెయ్యబోతున్నాం? ఈ దిగువన ఇస్తున్న స్టాల్ మాటలతో నేను దీనికి జవాబిస్తున్నాను: “సాధారణంగా అందరికీ తెలిసిన నిజాలను, క్రమబద్ధమైన పునరుద్ఘాటనాలు, ఒపికతో వివరణలు చెయ్యడమే ఈ కామ్రేడ్స్ కు

మార్క్సిజంలో అవగాహన కల్పించడానికి మనకున్న ఉత్తమ మార్గం." [యు యస్ యస్ ఆర్ లో సోషలిజం యొక్క ఆర్థిక సమస్యలు –స్టాలిన్, విదేశీ భాషా ముద్రణలు(FLPH) పెకింగ్, పేజీ. 9]

సాధారణంగా అందరికీ తెలిసిన నిజాలను, ఈ పుస్తకంలో క్రమబద్ధంగా పునరుద్ఘాటించడంలో కొంతమేరకైనా నేను విజయవంతమైతే నేను పనిచేస్తున్న సంస్థ పూర్తిగా సంతృప్తి చెందినట్లు భావిస్తాను.

# వివరణలు

1. ఒట్జోవిస్ట్స్ : 1908లో రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ పార్టీ (RSDLP)లో ఏర్పడిన ఒఇక అవకాశవాడ గ్రూపు. బొగ్డనోవ్ దీనికి నాయకుడు. విప్లవకర పదజాలాన్ని అడ్డుపెట్టుకుని ఒట్జోవిస్ట్స్, ప్రగతినిరోధకులు విపరీతంగా ఉన్నందున మూడవ డూమా (జారు ప్రభువుల అనుకూలుర పార్లమెంటు)లోని సోషల్ డెమోక్రటిక్ ప్రతినిధులను వెనుకకు పిలిపించమని మరియు చట్టబద్ధ మరియు పాక్షికంగా చట్టబద్ధ సంస్థలలో పార్టీ యొక్క కార్యకలాపాలను విరమించుకోవాలని, పార్టీ రహస్య కార్యకలాపాలకే పరిమితం కావాలని డిమాండు చేశారు.

ఇది పార్టీని, ప్రజలనుండి దూరం చేసి,మరొక విప్లవాత్మక తిరుగుబాటు కోసం ప్రజలను సమీకరించలేని ఒక సెక్టేరియన్ సంస్థగా మార్చివేసేది.

ఒట్జోవిస్ట్స్ అభిప్రాయాలు అస్థిరమైనవనీ, సిద్ధాన్తరహితమైనవనీ, మార్క్సిస్టు వైఖరికి వ్యతిరేకమైనవనీ లెనిన్ నిరూపించాడు. బోల్షివిక్ వార్తాపత్రిక ప్రోలెటేరి యొక్క సంపాదకవర్గ విస్తృత సమావేశంలో 1909 జూన్ లో ఈ మేరకు ఈ విధంగా తీర్మానం ఆమోదించారు: "రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ పార్టీలో ఒక స్పష్టమైన ధోరణిగా బోల్శివిజానికి, ఒట్జోవిజానికీ లేదా అల్తిమేటమిజానికీ (ఒక రకమైన ఒట్జోవిజం) ఉమ్మడి అంశం ఏదీ లేదు. ఒట్జోవిస్ట్స్ ల నాయకుడు A. బోగ్ద నోవ్ ను పార్టీ నుండి బహిష్కరించారు.

2. పరిసమాప్తవాదులు (Liquidators): 1907 – 1912 మధ్య కాలంలో రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ పార్టీలోని ఒక అవకాశవాద ధోరణికి ప్రతినిధులు. 1905 – 7 విప్లవం ఓటమిని ఎదుర్కోవడంతో మెన్షివిక్కులు పూర్తిగా నిరుత్సాహపడ్డారు.రహస్య పార్టీ సంస్థలను రద్దుచెయ్యాలనీ, రహస్య విప్లవ కార్యకలాపాలను విరమించాలనీ వారు కోరుకున్నారు. వారి

లక్ష్యం కార్మికవర్గ విప్లవకర పార్టీని పరిసమాప్తం చెయ్యడం, మరియు బహిరంగంగా సంస్కరణవాద పార్టీని ఏర్పాటు చెయ్యడం.

కార్మికవర్గాన్ని బూర్జువా కార్గంతో అవగాహనకు రమ్మని, రష్యా లోని ప్రగతినిరోధక పాలనతో సఖ్యతపడమని పరిసమాప్తవాదులు కోరారు. మార్టోవ్, అక్సెలోర్డ్, డాన్, మార్టినోవ్ మరియు ఇతర మెన్షివిక్కు నాయకులు పరిసమాప్తవాదులకు నాయకత్వం వహించారు. వాస్తవానికి ట్రాట్స్కీ ఈ పరిసమాప్తవాదుల పక్షం వహించాడు,

రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ పార్టీ యొక్క 6వ (ప్రాగ్) (1912 జనవరి) అఖిల రష్యా మహాసభలో పరిసమాప్తవాదులను పార్టీ నుండి బహిష్కరించారు.

3. AUCCTU: కార్మిక సంఘాల యొక్క అఖిల యూనియన్ల కేంద్ర కౌన్సిల్

4. “ఈ పురాణ గాథలలో (లెజండ్లలో) చాలా విస్తృతంగా ప్రచారమైన కథనాలలో అంతర్యుద్ధంలో పోరాట రంగంలో విజయాలకు ట్రాట్స్కీ ఏకైక లేదా ప్రధాన నిర్వాహకుడు అన్నది కూడా చేర్చబడింది. కామ్రేడ్స్, సత్యం యొక్క ప్రయోజనం కొరకు ఈ కధనం సత్యానికి చాలా దూరంగా ఉందని నేను తప్పక ప్రకటించాలి. అంతర్యుద్ధంలో ట్రాట్స్కీ పోషించిన ప్రముఖ పాత్రను నిరాకరించడానికి నేను వ్యతిరేకం. కానీ మన విజయాల నిర్వాహకుడిగా గొప్ప గౌరవం దక్కవలసింది వ్యక్తులకు కాదు కాని అది మన దేశం లోని అధునాతన కార్మికవర్గ గొప్ప సామూహిక సంస్థ రష్యన్ కమ్యూనిస్టు పార్టీకి అది దక్కాలి అని నేను గట్టిగా ప్రకటించాలి. బహుశా కొన్ని ఉదాహరణలను ఉదహరించడం తప్పేమీ కాదు. కోల్చాక్ మరియు డెనికిన్ లు సోవియట్ రిపబ్లిక్ కు ప్రధాన శత్రువులుగా పరిగణించబడతారని మీకు తెలుసు. ఈ శత్రువుల ఓటమి తర్వాతనే మన దేశం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్నదని మీకు తెలుసు. ట్రాట్స్కీ ప్రణాళికలు ఉన్నప్పటికీ ఈ శత్రువులను అంటే కోల్చాక్ మరియు డెనికిన్ లను మన సైనికబలగాలు తరిమి కొట్టాయని చరిత్ర నిరూపిస్తున్నది.

## “ మీరే నిర్ణయించుకోండి” :

“కొల్చక్: ఇది 1919 వేసవికాలం. మా బలగాలు కొల్చక్ వైపు పురోగమిస్తున్నాయి, ఉఫా సమీపంలో పని చేస్తున్నాయి. కేంద్ర కమిటీ సమావేశం జరిగింది. ఉరల్స్ ను కోల్చక్ ఆధీనంలో వదిలిపెట్టి, మా బలగాల పురోగమనాన్ని (ఉఫా సమీపంలో) బెలయ నదీ తీరం వెంట ఆపాలని, బలగాలలోని ఆ విభాగాన్ని తూర్పు రంగం నుండి విరమించి దక్షిణ రంగానికి బదిలీ చెయ్యాలని ట్రాట్స్కీ ప్రతిపాదించాడు. వేడి వేడిగా చర్చలు జరిగాయి. ఉరల్స్ దాని ఫ్యాక్టరీలు, రైల్వే నెట్

వర్క్ తో కోల్చక్ ఆధీనంలో వదిలిపెట్టగూడదనీ, ఎందుకంటే కోల్చక్ అక్కడ సులభంగా కోలుకొని, బలమైన శక్తిని కూడదీసుకుని మరల ఓల్గా వైపు రావచ్చుననీ, అందుచేత కోల్చక్ ను ఉరల్స్ ఆవలకు సైబీరియన్ స్టేప్పీలలోకి తరిమికొట్టాలనీ, అది చేసిన తర్వాతే బలగాలను దక్షిణ రంగానికి తరలించాలని అభిప్రాయం కలిగి, కేంద్ర కమిటీ ట్రాట్స్కీతో ఏకీభవించలేదు. కేంద్ర కమిటీ ట్రాట్స్కీ పథకాన్ని తిరస్కరించింది. ట్రాట్స్కీ రాజీనామా పత్రాన్ని సమర్పించాడు. కేంద్ర కమిటీ దానిని అంగీకరించలేదు. ట్రాట్స్కీ పథకాన్ని సమర్థించిన కమాండర్ ఇన్-చీఫ్ వట్సేటిస్ రాజీనామా చేశాడు. అతని స్థానం లోకి నూతన కమాండర్ ఇన్-చీఫ్ కామినేవ్ వచ్చాడు. ఆక్షణం నుండి తూర్పురంగం వ్యవహారాలలో ప్రత్యక్షంగా పాల్గొనడం మానుకున్నాడు ట్రాట్స్కీ.

"డెనికీన్: ఇది 1919 లో శరత్కాలం. డెనికీన్ పై దాడి విజయవంతంగా ముందుకు సాగడం లేదు. మామొంటోవ్ చుట్టూ ఉన్న ('స్టీల్ రింగ్') ఉక్కు కవచం (మామొంటోవ్ పై దాడి) స్పష్టంగా కొలిపోతున్నది. డెనికీన్ కుర్స్క్ ను స్వాధీనం చేసుకున్నాడు. డెనికీన్ ఒరెల్ ను చేరుకుంటున్నాడు. కేంద్రకమిటీ సమావాసంలో హాజరు కావడానికి ట్రాట్స్కీ ని దక్షినరంగం నుండి పిలిపించారు. అక్కడ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని కేంద్ర కమిటీ భావించింది, కొత్త సైనిక నాయకత్వాన్ని దక్షిణ రంగానికి పంపాలనీ, ట్రాట్స్కీని అక్కడి నుండి ఉపసంహరించాలనీ కేంద్ర కమిటీ నిర్ణయించింది. కొత్త సైనిక న్యాకత్వం దక్షిణ రంగంలో ట్రాట్స్కీ జోక్యం చేసుకోరాదని డిమాండు చేసింది. దక్షిణ రంగంలో డాన్ పైన గల రోస్తోవ్ నూ, ఒడెస్సాను స్వాధీనం చేసుకునే వరకూ కార్యకలాపాలు ట్రాట్స్కీ లేకుండానే ముందుకు సాగాయి.

"ఈ వాస్తవాలను ఖండించడానికి ఎవరినైనా ప్రయత్నించ నివ్వండి." (స్టాలిన్ సంకలిత రచనలు సంపుటి 6, పేజీలు 350 – 352).

*****

# Trotskyism or Leninism

By Harpal Brar

## Preface

One of the myths perpetrated by Trotskyites, with not inconsiderable help from the imperialist bourgeoisie, is that Leninism and Trotskyism are synonymous; that Trotsky was, after Lenin, the most brilliant and greatest Bolshevik (some even implying that Lenin was a great Trotskyist); that Trotsky was the true inheritor of Leninism, and a worthy successor to Lenin, but was, alas, deprived of his rightful place by the cunning manoeuvres of a third-class mediocrity and oriental despot to boot, i.e., Joseph Stalin. This anti-communist myth, repeated ad nauseam decade after decade in truly Goebbels fashion, not only in Trotskyite publications but also in classrooms by petty-bourgeois professors and teachers of history and sociology, not to mention the imperialist press and electronic media, this myth has acquired the force of a public prejudice. This prejudice is the product of deliberate distortion and falsification by Trotskyism and its bourgeois allies, of Marxism-Leninism, of deliberate inventions, deceptions, innuendoes, omissions and their tendentious interpretations of the history of the Great October Revolution and the revolutionary practice and role of the USSR, on the one hand, and the ignorance of those on whom these deceptions, distortions and downright falsifications are practised, on the other hand. Anyone who has made some study, let alone a deep study, of the subject cannot but be aware of the total falsity of this myth. It is the aim of this book to expose this myth and lay bare the truly reactionary, counter-revolutionary, essence of the petty-bourgeois ideology of Trotskyism, which is as irreconcilably hostile to Marxism-Leninism as is the bourgeoisie to the proletariat – notwithstanding its pseudo-Marxist, ultra-'left' and ultra-'revolutionary' terminology.

The task I set myself in this book is to show that Leninism and Trotskyism are mutually exclusive; that Trotskyism is irreconcilably opposed to Leninism; that those claiming to be Marxist-Leninists are duty bound, in the interests of the proletariat, to wage a ruthless and uncompromising struggle against Trotskyism; that they have to bury Trotskyism, as an ideological trend in the working-class movement. Further, I seek to demonstrate that after the death of Lenin in January 1924, as Leninism was upheld by the Bolshevik Party, now under the leadership of Stalin, Trotskyism continued its ceaseless onslaught on Leninism, with some tactical adjustments to the form of its attack. It now attacked Leninism and the Party's Leninist policy under the guise of attacking 'Stalinism' in the name of Leninism. For all that, Trotskyism continued its counter-revolutionary struggle against revolutionary Leninism, albeit without overtly and specifically naming Lenin as its target. Be it-said to the honour of the Bolshevik Party and to its leader, Stalin, Trotskyism was dealt blows equally as shattering as those delivered against it during Lenin's lifetime, causing it to suffer

ignominious defeat. In particular I seek to emphasise three specific features of Trotskyism – features which bring it into irreconcilable contradiction with Leninism.

# Three specific features of Trotskyism

## 1. 'Permanent revolution'

Trotskyism stands for the theory of 'permanent' revolution, failing to take into account the vast mass of the poor peasantry as a revolutionary force and reliable ally of the proletariat. As Lenin rightly pointed out, Trotsky's 'Permanent' revolution is tantamount to 'skipping' the peasant movement and "playing at the seizure of power." Any attempt at such a revolution as was advocated by Trotsky would have ended in certain failure, for it would have denied the Russian proletariat the support of its most dependable ally, the poor peasantry. Only this explains Leninism's unrelenting struggle against Trotskyism from 1905 onwards.

For its part Trotskyism regarded Leninism as a theory possessing "antirevolutionary features" for no better reason that at the proper time Leninism correctly advocated and upheld the idea of the dictatorship of the proletariat and peasantry. Going far beyond this indignant opinion, Trotskyism asserts:

"The entire edifice of Leninism at the present time is built on lies and falsification and bears within itself the poisonous elements of its own decay." (Trotsky's letter to Chkeidze, 1913).

Leninism, on the other hand, asserts:

"Trotsky has never yet held a firm opinion on any important question of Marxism. He always contrives to worm his way into the cracks of any given difference of opinion, and desert one side for the other. At the present moment he is in the company of the Bundists and the liquidators. And these gentlemen do not stand on ceremony where the Party is concerned" (Lenin, Collected Works, Vol. 20 p. 448, 1914).

## 2. Distrust of Leninism in matters of organisation

Trotskyism stands for the distrust of Leninism, of Bolshevism, in matters of organisation. Whereas Bolshevism stands for the principle of a revolutionary proletarian party of a new type, a disciplined and monolithic Party, hostile to opportunist elements, Trotskyism stands for the co-existence of revolutionaries and opportunists and for the formation of groups, factions and coteries within a single Party. Anyone who is at all aware of the history of Trotsky's notorious August Bloc, in which the Martovites and Otzovists,(1) the Liquidators(2) and Trotskyites happily co-operated in their struggle against Bolshevism, cannot have failed to notice this

liquidationist feature of Trotskyism. Thus, during this crucial historical period, whereas Leninism regarded the destruction of the August Bloc as a precondition for the development of the proletarian party, Trotskyism regarded the liquidationist August Bloc as the basis for building a 'real' party.

Throughout this entire period – from 1903 to 1917 – Lenin again and again denounced Trotsky for his "careerism", "Menshevism", "conciliationism" and "liquidationism." Here are a few samples chosen at random from scores of Lenin's writings in the same vein:

In a letter to Zinoviev dated 24 August 1909, Lenin writes: Trotsky behaves like a despicable careerist and factionalist of the Ryazanov-and-co type. Either equality on the editorial board, subordination to the central committee and no one's transfer to Paris except Trotsky's (the scoundrel, he wants to 'fix up' the whole rascally crew of 'Pravda' at our expense!) – or a break with this swindler and an exposure of him in the CO. He pays lip-service to the Party and behaves worse than any other of the factionalists." (Collected Works, Vol. 34, p. 400).

When Lenin was waging a life and death struggle to purge the Party of liquidators and otzovists, Trotsky, assuming the role of a conciliator, tried his worst to reconcile the Party with these two bourgeois trends. This caused Lenin to denounce Trotsky in these terms:

"In the very first words of his resolution Trotsky expressed the full spirit of the worst kind of conciliation, 'conciliation' in inverted commas, of a sectarian and philistine conciliation, which deals with 'given persons' and not the given line of policy, the given spirit the given ideological and political content of Party work.

"It is in this that the enormous difference lies between real partyism; which consists in purging the Party of liquidationism and otzovism, and the 'conciliation' of Trotsky and Co., which actually RENDERS THE MOST FAITHFUL SERVICE TO THE LIQUIDATORS AND OTZOVISTS, AND IS THEREFORE AN EVIL THAT IS ALL THE MORE DANGEROUS TO THE PARTY THE MORE CUNNINGLY, ARTFULLY AND RHETORICALLY IT CLOAKS ITSELF WITH PROFESSEDLY PRO-PARTY, PROFESSEDLY ANTI-FACTIONAL DECLAMATIONS." (Notes of a Publicist, Collected Works, Vol. 16, June 1910, p 211 – emphasis added).

